సాక్షి 24|7

వరంగల్ అర్బన్

గురువారం 4-1-2018


పసుపు, కుంకుమలే అమ్మల ప్రతిరూపాలు

- భక్తుల కొంగుబంగారంగా సమ్మక్క-సారలమ్మ
- సంపెంగ వాగే.. జంపన్నవాగు

- వివరాలు 9లో▸







హన్మకొండలో డ్రైనేజీ నిర్మాణంతో తొలగిపోనున్న బస్ షెల్టర్

హన్మకొండ: స్మార్ట్ సిటీలో అదనపు సౌకర్యాలు పెరుగుతాయని ఆశిస్తే.. ఉన్నవీ లేకుండా పోతున్నాయి. జిల్లా అధికార యంత్రాంగం ముందుచూపు లేని కారణంగా ఈ పరిస్థితులు నెలకొన్నాయి. చారిత్రక, వారసత్వ, పర్యాటక ప్రాంతంగా ప్రసిద్ధి గాంచిన వరంగల్ నగరాన్ని కేంద్ర ప్రభుత్వం స్మార్ట్ సిటీగా ఎంపిక చేసింది. ఈ పథకంలో వరంగల్‌ను ఆకర్షణీయ నగరంగా తీర్చిదిద్దేందుకు అధికారులు పనులు సైతం ప్రారంభించారు. ఇందులో భాగంగా గ్రేటర్ వరంగల్

- మిగతా 2లో▸

సుబేదారిలో నిర్మించిన మోడల్ బస్‌బే, బస్ షెల్టర్లు



- డ్రైయినేజీ నిర్మాణంతో తొలగిస్తున్న బస్ షెల్టర్లు
- నగరంలో హైవే వెంట నీడ కరువు
- బస్‌బేల ఏర్పాటుపై అధికార యంత్రాంగం నిర్లక్ష్యం
- మంత్రి కేటీఆర్ ఆదేశించినా మేల్కొనని అధికారులు
- కాగితాలకే పరిమితమైన స్మార్ట్ సిటీ ప్రతిపాదనలు



కలెక్టర్‌కు లేఖ రాశాం..

“తొలగించనున్న బస్ షెల్టర్ల స్థానంలో కొత్తగా బస్ బేలు, బస్ షెల్టర్ల నిర్మాణానికి స్థలం కోసం కలెక్టర్‌కు లేఖ రాశాం. స్థలం చూపిస్తే నిర్మించే అవకాశముంది. బస్ బేలు, బస్ షెల్టర్లు ఉంటేనే ప్రయాణికులకు సౌకర్యవంతంగా ఉంటుంది. ఈ దిశగా ప్రయత్నం చేస్తున్నాం.

- తోట సూర్యకిరణ్,
రీజినల్ మేనేజర్, ఆర్టీసీ వరంగల్

ఫోకస్ సాక్షి ఫోకస్

ముందుచూపేది..?

ప్రయాణికులపై పట్టింపేది..

హన్మకొండ : మాట్లాడుతున్న ఐఎన్‌టీయూసీ జాతీయ అధ్యక్షుడు సంజీవరెడ్డి



కాంట్రాక్ట్ విధానాన్ని రద్దు చేయాలి..

- పని ఒక్కటే అయినప్పుడు వేతనాల్లో తేడాలెందుకు..?
- విద్యుత్ కార్మికుల జీవితాల్లో వెలుగులు నింపాలి
- యూనియన్ల మధ్య పోటీ మంచిది కాదు
- ఐఎన్‌టీయూసీ జాతీయ అధ్యక్షుడు సంజీవరెడ్డి

హన్మకొండ: దేశంలో కాంట్రాక్ట్ ఉద్యోగుల సంఖ్య పెరుగుతుంటే.. రెగ్యులర్ ఉద్యోగుల సంఖ్య తగ్గుతోందని ఐఎన్‌టీయూసీ జాతీయ అధ్యక్షుడు, ప్రపంచ కార్మిక నాయకుడు జి.సంజీవరెడ్డి అన్నారు. కాంట్రాక్ట్ నియామకాలు చట్టవిరుద్ధమని.. ఈ వ్యవస్థను పూర్తిగా రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కాంట్రాక్ట్, రెగ్యులర్ ఉద్యోగి చేసే పని ఒక్కటే అయినప్పుడు వేతనాల

- మిగతా 2లో▸

జెండా ఊపి 5కే రన్‌ను ప్రారంభిస్తున్న కలెక్టర్



స్వచ్ఛసర్వేక్షణ్..

5కే రన్..

స్వచ్ఛసర్వేక్షణ్‌పై ప్రజలకు అవగాహన కల్పించడంలో భాగంగా బుధవారం నగరంలో 5కే రన్ నిర్వహించారు. వరంగల్ మహా నగర పాలక సంస్థ ఆరోగ్య విభాగం, ఎన్‌ఎస్‌ఎస్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమాన్ని కలెక్టర్ అమ్రపాలికాట జెండా ఊపి ప్రారంభించారు. కాజీపేటలోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ నుంచి హన్మకొండలోని పబ్లిక్ గార్డెన్ వరకు ర్యాలీ సాగింది.

- 7లో - కాజీపేట అర్బన్

కాంట్రాక్ట్ విధానాన్ని రద్దు చేయాలి..

▶మొదటిపేజీ తరువాయి

చెల్లింపులో తేడాలెందుకని ప్రశ్నించారు. హన్మకొండ సహకారనగర్‌లోని ఓ గార్డెన్‌లో బుధవారం తెలంగాణ స్టేట్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ 327 డైరీ ఆవిష్కరణ సభ జరిగింది. రాష్ట్రంలోని ఆయా ప్రాంతాల నుంచి పెద్ద ఎత్తున విద్యుత్ ఉద్యోగులు ఈ సభకు తరలివచ్చారు. సభలో 2018 డైరీని ఐఎన్‌టీయూసీ జాతీయ అధ్యక్షుడు జి.సంజీవరెడ్డి, క్యాలెండర్‌ను ఎస్పీడీసీఎల్ సీఎండీ జి.రఘుమారెడ్డి, సింగిల్ పేజీ క్యాలెండర్‌ను ఎన్పీడీసీఎల్ సీఎండీ అన్నమనేని గోపాల్‌రావు, టేబుల్ క్యాలెండర్‌ను ఎన్పీడీసీఎల్ డైరెక్టర్లు బి.వెంకటేశ్వర్‌రావు, బి.నర్సింగరావు ఆవిష్కరించారు. ముఖ్య అతిథిగా సంజీవరెడ్డి మాట్లాడుతూ విద్యుత్ ఉత్పత్తిలో మిగులులో ఉన్నామని చెప్పుకుంటున్నా.. దేశంలో చాలా మంది పేదలు, కార్మికుల ఇళ్లలో నేటికీ విద్యుత్ సౌకర్యం లేదన్నారు. విద్యుత్ కాంతులకు వారు దూరంగా ఉన్నారన్నారు. విద్యుత్ సంస్థలు నష్టాల్లో ఉంటే కార్మికులపై నెట్టడం, లాభాల్లో ఉంటే అధికారుల ఘనతగా చూపడం ఎంత వరకు సమంజసమని ప్రశ్నించారు. పని చేసే కార్మికుడు రెండు పూటల తిండి తినాలన్నారు. లైన్‌లాస్‌కు అందరూ బాధ్యత వహించాలని.. విద్యుత్ కార్మికుల జీవితాల్లో వెలుగులు నింపాలన్నారు. యూనియన్ల మధ్య పోరు మంచిది కాదని.. ఉద్యోగులు, కార్మికుల సమస్యలు మరిచి కార్మిక సంఘాలు వాటికవే పోటీ పడుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. అన్‌మ్యాన్డ్ వర్కర్ల సమస్య పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు.

అంకిత భావంతో పనిచేయాలి : అన్నమనేని

డైరీ రాసే అలవాటును విద్యుత్ ఉద్యోగులు అలవాటు చేసుకోవాలని ఎన్పీడీసీఎల్ సీఎండీ అన్నమనేని గోపాల్‌రావు సూచించారు. తద్వారా తామేమి చేస్తున్నామో తెలుసుకోగలుగుతామన్నారు. విద్యుత్ రంగంలో సంస్కరణలు వస్తూనే ఉంటాయన్నారు. సీఎం కేసీఆర్ అడుగక ముందే అన్ని ఇస్తున్నారన్నారు. పీఆర్‌సీ ఇచ్చారని, 24 గంటలు విద్యుత్ సరఫరా చేసినందుకు ప్రత్యేక ఇంక్రిమెంట్ ఇచ్చారన్నారు. ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు నేరుగా జీతాలు ఇచ్చేలా ఆర్టిజన్ ఉద్యోగులుగా మార్పు చేశారన్నారు. ఈ క్రమంలో విద్యుత్ ఉద్యోగులు మరింత అంకిత భావంతో పనిచేయాలన్నారు. అన్‌మ్యాన్డ్ విద్యుత్ వర్కర్ల సమస్య పరిష్కారంపై ఆలోచిస్తున్నామన్నారు. త్వరలో 1,800 పోస్టుల నియామకం చేపట్టనున్నట్లు తెలిపారు. అర్హులైన అన్‌మ్యాన్డ్ వర్కర్లు ఈ నియామకాలకు దరఖాస్తు చేసుకోవాలన్నారు.

జాగ్రత్తలు తీసుకోవాలి : రఘుమారెడ్డి

విద్యుత్ కార్మికుల బాగోగుల గురించే తాము ఆలోచిస్తున్నామని ఎస్పీడీసీఎల్ సీఎండీ జి.రఘుమారెడ్డి అన్నారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు అనంతరం ఉద్యోగుల సంక్షేమానికి అనేక నిర్ణయాలు తీసుకున్నామని వివరించారు. ఆర్టిజన్ ఉద్యోగులు ప్రమాదానికి గురై చనిపోతే రూ.20 లక్షల ఆర్థిక సాయం అందేలా విధాన నిర్ణయం తీసుకున్నట్లు వివరించారు. విద్యుత్ ఉద్యోగులు రక్షణాత్మక జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఉద్యోగ నియామకాల్లో కాంట్రాక్ట్ ఉద్యోగులకు వెయిటేజీ మార్కులు ఇవ్వనున్నట్లు చెప్పారు.



క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న ఐఎన్‌టీయూసీ జాతీయ అధ్యక్షుడు సంజీవరెడ్డి, అతిథులు

సంక్షేమమే లక్ష్యం : సుధాకర్‌రావు

కార్మికుల సంక్షేమమే లక్ష్యంగా తెలంగాణ రాష్ట్ర విద్యుత్ ఉద్యోగుల సం ఘం 327 పనిచేస్తుందని పునరుద్ధరణీయ ఇంధన వనరుల సంస్థ ఎండీ సుధాకర్‌రావు అన్నారు. ప్రత్యేకరాష్ట్రం ఏర్పాటైన మూడుసంవత్సరాల త ర్వాత వచ్చే పీఆర్‌సీ ఉద్యోగులకు అనుకూలంగా ఉంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు. పునరుద్ధణీయ ఇంధన వనరుల సంస్థ ద్వారా ఉద్యోగులకు రాయితీపై సోలార్ విద్యుత్ సౌకర్యం కల్పించనన్నట్లు వెల్లడించారు.

రెండు పే స్కేళ్లకు స్వస్తి పలకాలి : శ్రీధర్

విద్యుత్ సంస్థల్లో రెండు పే స్కేళ్ల విధానానికి స్వస్తి పలకాలని తెలంగాణ రాష్ట్ర విద్యుత్ ఉద్యోగుల సంఘం 327 రాష్ట్ర సెక్రటరీ జనరల్ ఇనుగాల శ్రీధర్ డిమాండ్ చేశారు. 12 సంవత్సరాలుగా క్షేత్ర స్థాయిలో నియామకాలు జరగకపోవడంతో అన్‌మ్యాన్డ్ వర్కర్లు ఈ విధులు నిర్వర్తిస్తున్నారని.. వీరికి కనీస వేతనాలను నేరుగా యాజమాన్యమే చెల్లించాలని డిమాండ్ చేశారు. సభలో మాజీ ప్రభుత్వ విప్ గండ్ర వెంకటరమణారెడ్డి, డీసీసీ అధ్యక్షుడు నాయిని రాజేందర్‌రెడ్డి, పీసీసీ కార్యదర్శి ఈవీ.శ్రీనివాస్‌రావు, ఆంధ్ర ప్రదేశ్ విద్యుత్ ఉద్యోగుల సంఘం 327 సెక్రటరీ జనరల్ టి.బాలచంద్రప్రసాద్, టీఎస్ విద్యుత్ ఉద్యోగుల సంఘం 327 నాయకులు రామకృష్ణారావు, జి.ముత్తయ్య, భూపాల్‌రెడ్డి, అబ్దుల్ మాజిద్, కె.రాజిరెడ్డి, మహేందర్‌రెడ్డి, శశికుమార్, సదయ్య, లక్ష్మణ్‌నాయక్, నరేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.


సభలో పాల్గొన్న విద్యుత్ ఉద్యోగులు


స్వాగత నృత్యం చేస్తున్న బాలికలు

జీఓ 58కు సహకరించాలి


జేడీఎం శ్రీనివాస్‌కు శుభాకాంక్షలు తెలుపుతున్న మార్కెట్ చైర్మన్, కార్యదర్శి

వరంగల్ సిటీ: రాష్ట్ర ప్రభుత్వం డిసెంబర్ 27న జారి చేసిన జీఓ నం.58కు అన్ని వర్గాల అడ్తి, వ్యాపారులు సహకరించాలని వరంగల్ వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ కొంపెల్లి ధర్మరాజు, కార్యదర్శి పొలెపాక నిర్మల కోరారు. కొత్తగా లైసెన్స్ తీసుకోవాలన్నా, పాత లైసెన్సులు రెన్యువల్ చేసుకోవాలన్నా రూ.10లక్షల బ్యాంకు గ్యారంటీ చూపాలనే జీఓ నం.58 ద్వారా ఎవరికి నష్టం వాటిల్లదని, పైగా రైతులకు మంచి ప్రయోజనం చేకురుతుందని వారు తెలిపారు.

జేడీఎంను కలిసిన మార్కెట్ చైర్మన్, కార్యదర్శి, ఉద్యోగులు..

2018 నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని బుధవారం మార్కెట్ చైర్మన్ ధర్మరాజు, కార్యదర్శి పి.నిర్మలతో పాటు ఉద్యోగులు వేముల వెంకటేశ్వర్లు, జగన్‌మోహన్, శ్రీధర్, సృజన్, రాజేందర్, జన్ను భాస్కర్, పొలెపాక అశోక్, లాషరీఫ్, బూక్య వెంకన్న, డైరెక్టర్లు తోట వేణుమాధవ్, సంగరబోయిన చందర్‌రావు, రైతు సంఘం నాయకులు ఇంచార్జి జేడీఎం (డీడీఎం) ఉప్పుల శ్రీనివాస్ ను కలిసి, పుష్పగుచ్ఛం అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

నిట్‌లో ఇంటరాక్టివ్ క్లాస్ రూంలు ప్రారంభం

కాజీపేట అర్బన్: సాంకేతిక విద్యను బోధించే అధ్యాపకులకు ఇంటరాక్టివ్ క్లాస్ రూంలు, ల్యాబ్‌లు తోడ్పడుతాయని నిట్ డైరెక్టర్ ఎన్వీ.రమణారావు అన్నారు. కాజీపేటలోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (నిట్)లో బుధవారం ఎలక్ట్రికల్, ఐసీటీ అకాడమీ రూ.1.5 కోట్ల నిధులతో నిర్మించిన ఇంటరాక్టివ్ క్లాస్ రూంలు, ల్యాబ్‌లను నిట్ డైరెక్టర్ ఎన్వీ.రమణారావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏకకాలంలో 250 మంది అభ్యర్థులకు బోధన అందించే విధంగా తరగతి గదులను నిర్మించినట్లు తెలిపారు. కార్యక్రమంలో ప్రొఫెసర్ ఎన్వీఎస్ఎన్.శర్మ, డీవీఎల్ఎన్.సోమయాజులు పాల్గొన్నారు.

ముందుచూపేది..?

▶మొదటిపేజీ తరువాయి

మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలోని కాజీపేట నుంచి హన్మకొండ మీదుగా ములుగురోడ్డు కూడలి వరకు నేషనల్ హైవే వెంట ఆ శాఖ డ్రెయినేజీ నిర్మాణం చేపట్టింది. అయితే.. కాజీపేట నుంచి ములు గురోడ్డు వరకు 14.5 కిలోమీటర్ల రోడ్డు పొడవున ఇరువైపులా 14 చొప్పున మొత్తం 28 బస్ స్టేజీలున్నాయి. వీటిలో 13 బస్ షెల్టర్లు ఉన్నాయి. ఎన్‌హెచ్ వెంట డ్రెయినేజీ నిర్మాణంతో 13 బస్ షెల్టర్లను తొలగించాల్సి ఉంది. 28 స్టేజీల్లో అరకొరగా 13 బస్ షెల్టర్లు నిర్మిస్తే.. డ్రెయినేజీల నిర్మాణంతో ఉన్న వాటినీ కోల్పోవాల్సి వస్తోంది. ఫలితంగా ప్రయాణికులకు నీడ లేకుండా పోతోంది.


నష్టం ఎవరు భరించాలి.. : వరంగల్ మహా నగరంలో బస్ షెల్టర్ల నిర్మాణం, నిర్వహణ బాధ్యతలను ఆర్టీసీ 2013లో ప్రకాశ్ యాడ్స్‌కు అప్పగిచింది. దీని ప్రకారం నగరంలో 82 బస్ షెల్టర్లు నిర్మించాలి. వీటి నిర్మాణ, నిర్వహణ వ్యయాన్ని ఆ సం స్థ యాడ్స్ ద్వారా సమకూర్చుకోవాలి. 2020తో ఒప్పం దం ముగియనుంది. ఇప్పటివరకు 47 షెల్టర్ల నిర్మాణం పూర్తి కాగా.. 35 షెల్టర్లు నిర్మించాలి. వీటికి రెండేళ్ల సమ యం మాత్రమే ఉంది. ప్రస్తుతం కాజీపేట–ములుగు రోడ్డు క్రాస్ వరకు ఉన్న 13 బస్ షెల్టర్లు కూడా డ్రెయినేజీల నిర్మాణంతో కూల్చివేయాల్సి వస్తోంది. ఈ నష్టాన్ని ఎవరు భరించాలనే సందేహంలో ప్రకాశ్ యాడ్స్ సంస్థ షెల్టర్ల నిర్మాణానికి వెనుకంజ వేస్తోంది.

స్థల సమస్య : జాతీయ రహదారి వెంట కొత్తగా బస్ షెల్టర్ల నిర్మాణా నికి స్థల సమస్య నెలకొంది. కాజీపేట నుంచి ములు గు రోడ్డు కూడలి వరకు పూర్తిగా రోడ్డు చివరన డ్రెయినేజీ నిర్మిస్తున్నారు. దీంతో బస్ షెల్టర్ల నిర్మాణానికి స్థలం లేకుండా పోతోంది. నగరంలో బస్సులు నిలిపే స్టేజీల వద్ద బస్ షెల్టర్లను నిర్మించాలనే ఆలోచనను జిల్లా అధికార యంత్రాంగం విస్మరించిందనే విమర్శలు వస్తున్నాయి. జిల్లా అధికార యంత్రాంగం ముందుచూపుతో వ్యవహరించని కారణంగానే బస్ షెల్టర్ల నిర్మాణానికి కావాల్సిన స్థల సమస్య నెలకొన్నట్లు తెలుస్తోంది.

మంత్రి కేటీఆర్ సూచించినా.. : స్మార్ట్ సిటీలో భాగంగా నగరంలో బస్ బేలు, బస్ షెల్టర్లు నిర్మించాలి. రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి కేటీఆర్ గతంలో జిల్లాను సందర్శించిన క్రమంలో నగర అభివృద్ధిపై సమీక్షించారు. కచ్చితంగా బస్ బే లు, బస్ షెల్టర్లు నిర్మించాలని ఆదేశించారు. అయినా.. అధికార యంత్రాంగం మేల్కొలేదు. నవంబర్ 18న కే టీఆర్ పర్యటన ఉండడంతో జిల్లా అధికార యంత్రాం గం, ఆర్టీసీ, జాతీయ రహదారుల శాఖ హడావిడిగా సుబేదారిలో బస్ బే, బస్ షెల్టర్ నిర్మించింది. ఈ బస్ బే, బస్ షెల్టర్‌ను మంత్రి కేటీఆర్ ప్రారంభించారు. ఆ తర్వాత ఈ అంశాన్ని అధికార యంత్రాంగం విస్మరించింది. మంత్రి కేటీఆర్ నగర అభివృద్ధిపై నిర్వహించిన సమీక్ష సమావేశంలో బస్ బే, బస్ షెల్టర్లకు సంబంధించిన స్థల సమస్య చర్చకు వచ్చింది. రోడ్డు వెంట ప్రభుత్వ కార్యాలయాలు, ప్రభుత్వ స్థలాలుంటే వాటిలో బస్ బేలు, బస్ షెల్టర్లు నిర్మించాలని మంత్రి సూచించారు. అధికార యంత్రాంగం ఈ దిశగా ఇప్పటివరకు చర్యలు తీసుకున్న సందర్భాలు కనిపించడం లేదు.

వృథా ఖర్చులే..: ఒక వైపు డ్రైనేజీ నిర్మాణ పనులు చురుగ్గా సాగుతున్నాయి. బస్‌బేలు ఏర్పాటు చేసే చోట డ్రెయినేజీలను మరింత పటిష్టంగా నిర్మించాలి. బస్సు బరువును తట్టుకునే సామర్థ్యంతో డ్రెయినేజీ నిర్మాణంతో పాటు పై కప్పు వేయాల్సి ఉంటుంది. ఎక్కడెక్కడ బస్ బేలు, బస్ షెల్టర్లు నిర్మించనున్నారో ఆ వివరాలను జాతీయ రహదారుల శాఖకు అధికారులకు అందజేయాలి. ఇప్పటివరకు ఆ జాబితాను జిల్లా యంత్రాంగం అందజేయలేదు. బస్ బేల నిర్మాణానికి రోడ్డు చివరి నుంచి కనీసం 20 అడుగుల లోపు స్థలం ఉండాలి. సుబేదారిలో నిర్మించిన బస్ బే రోడ్డు చివరి నుంచి 60 అడుగుల లోపలికి ఉంది. రోడ్డు చివరి నుంచి 20 అడుగుల లోపలికి ఉంటే రోడ్డు పై నుంచి వాహనాలకు అంతరాయం కలగకుండా ఉంటుందని ఆర్టీసీ అధికారులు చెబుతున్నారు. మరోవైపు డ్రెయినేజీ నిర్మాణం పూర్తయిన తర్వాత బస్ బేలను ఏర్పాటు చేస్తే అదనపు ఖర్చు కానుంది. నిర్మించిన డ్రెయినేజీని తొలగించి తిరిగి మరింత సామర్థ్యంతో నిర్మాణం చేపట్టాల్సి రావడంతో ప్రజాధనం వృథా అయ్యే అవకాశం ఉంది. జిల్లా అధికార యంత్రాగం ఇప్పటికైనా స్పందించి త్వరగా బస్ బేలు, బస్ షెల్టర్ల నిర్మాణానికి స్థలాలు ఎంపిక చేయాలని నగర వాసులు కోరుతున్నారు.


శాఖల మధ్య సమన్వయ లోపం



జాతీయ రహదారుల శాఖ, కార్పొరేషన్, జిల్లా అధికార యంత్రాంగం మధ్య సమన్వయం లోపం సమస్యగా పరిణమించింది. డక్ట్ డ్రెయినేజీ నిర్మాణంతో బస్ షెల్టర్లు తొలగిస్తున్నారు. వీటి స్థానంలో కొత్తగా నిర్మించాలనే ఆలోచన అధికారుల్లో కొరవడింది. స్మార్ట్ సిటీలో కచ్చితంగా బస్ బేలు నిర్మించాలి. సమగ్ర రవాణా వ్యవస్థ ఏర్పాటులో అధికార యంత్రాంగం వైఫల్యం కనిపిస్తోంది.

- పుల్లూరు సుధాకర్,
ఫోరం ఫర్ బెటర్ వరంగల్ అధ్యక్షుడు

ప్రభుత్వమే నిర్మించాలి..



ప్రభుత్వానికి, అధికార యంత్రాంగానికి పట్టింపు లేకుండా పోయింది. డక్ట్ డ్రైనేజీలో భాగంగా బస్ షెల్టర్లు తొలగిస్తుండడంతో ప్రయాణికులకు నీడ లేకుండా పోతోంది. తొలగిస్తున్న వాటి స్థానంలో కొత్తగా నిర్మించాలనే ప్రతిపాదనలు చేయకపోవడాన్ని బట్టి ప్రయాణికుల సౌకర్యాల పట్ల అధికారులకు ఉన్న చిత్తశుద్ధి ఏపాటిదో గ్రహించవచ్చు. ప్రభుత్వమే బస్ షెల్టర్లను నిర్మించాలి.

- తిరుణహరి శేషు,
పౌర సంఘాల జేఏసీ కన్వీనర్

చిట్ చీటింగ్‌కు చెక్

- ప్యూరిటీగా ఫిక్స్‌డ్ డిపాజిట్లు
- బాధితులకు భరోసా
- ఉమ్మడి వరంగల్‌లో 116 రిజిస్టర్డ్ ప్రైవేట్ చిట్స్
- ఏడాదిలో 20 కోట్ల లావాదేవీలు
- రూ.3 కోట్ల స్థిరాస్తులకు నోటీసులు అందజేత

చిట్ చీటింగ్‌కు ప్రభుత్వం చెక్ పెట్టనుంది. తక్కువ ధర పలికే స్థిరాస్తులను ప్యూరిటీగా పెడుతూ బోర్డు తిప్పేస్తున్న ప్రైవేట్ చిట్స్ కంపెనీలకు చెక్ పెట్టేందుకు ప్రభుత్వం కొత్త సంవత్సరంలో నూతన మార్గదర్శకాలను జారీ చేసింది. స్థిరాస్తులకు బదులు ఫిక్స్‌డ్ డిపాజిట్లు అందించాలని ఆదేశాల్లో పేర్కొంది. లో క్లాస్ నుంచి హై క్లాస్ వరకు ప్రతీ ఒక్కరు చిట్టీలు వేసి నిండా మునిగిన వారు ఉన్నారు. ఎవరికీ అన్యాయం జరుగకుండా వారి అవసరాల నిమిత్తం చిట్టీలను వినియోగించుకునేందుకు చిట్స్‌లో మోసాలకు తావుండకుండా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది.

– కాజీపేట అర్బన్

మోసాలకు పాల్పడేది ఇలా..

సాధారణంగా ప్రైవేట్ చిట్స్‌లో రిజిస్టర్డ్ గ్రూపులను ఏర్పాటు చేసినప్పుడు వంద శాతం నగదు పిక్స్‌డ్ డిపాజిట్ల రూపంలో అందించాలి. లేదా స్థిరాస్తి తనఖాకు గాను సుమారు 10 లక్షల చిట్టీలకు 15 లక్షల స్థిరాస్తులను మార్టిగేజ్ చేయాలి.



చిట్స్ సహాయక కార్యాలయం

స్థిరాస్తితోపాటు 50శాతం బ్యాంకు గ్యారంటీని కల్పించినప్పుడు సహాయ చిట్స్ రిజిస్ట్రార్ రిజిస్టర్డ్ గ్రూపులకు అనుమతిని అందిస్తారు. దీనిని ఆసరా చేసుకుని నగదు పిక్స్‌డ్ డిపాజిట్ల బదులుగా తక్కువ ధర పలికే స్థిరాస్తులను అధిక ధర పలుకుతుందంటూ మార్టిగేజ్ చేసి ప్రైవేట్ చిట్స్ మోసాలకు పాల్పడుతున్నారు.

నిబంధనలు ఇలా..

నూతన చిట్ ఫండ్ కంపెనీ ఏర్పాటుకు హైదరాబాద్‌లోని కూకట్‌పల్లిలో గల రిజిస్టర్డ్ ఆఫ్ చిట్స్ కంపెనీ అనుమతి తప్పనిసరిగా పొందాలి. ఇందుకుగాను కంపెనీ ఏర్పాటు చేసే వారి పరస్పర అంగీకారంతో ఎంఓఏ (మెమొరాండం ఆఫ్ అసోసియేషన్)తో పెట్టుబడి వివరాలను చార్టర్డ్ అకౌంట్‌తో అందించి ఆర్టికల్ ఆఫ్ అసోసియేషన్ పొందాలి. పాన్‌కార్డు, ఆధార్‌కార్డు, లీస్ డీడ్‌లను ఏర్పాటు చేసుకుని సహాయక చిట్స్ రిజిస్ట్రార్ కార్యాలయంలో అనుమతి పొందాలి. ఇటీవల ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వుల్లో భాగంగా స్థిరాస్తికి బదులు ఫిక్స్‌డ్ డిపాజిట్లు అందించని చిట్స్ కంపెనీలను ఏర్పాటు చేసేందుకు అనుమతి ఇచ్చిన సహాయ చిట్స్ రిజిస్ట్రార్‌ను బాధ్యులు చేస్తున్నారు.

బాధితులకు భరోసా...

ప్రైవేట్ చిట్స్ కంపెనీల్లో చేరి మోసపోయిన బాధితులను ఆదుకునేందుకు గాను స్థిరాస్తులకు బదులుగా ఫిక్స్‌డ్ డిపాజిట్లను అందించాలని ప్రభుత్వం మార్గదర్శకాలను ప్రవేశపెట్టింది.చిట్స్ కంపెనీలు బోర్డు తిప్పేసిన సమయంలో ఖాతాదారులకు తిరిగి నగదు చెల్లించేందుకు ఫిక్స్‌డ్ డిపాజిట్లు స్థిరాస్తుల కంటే చాలా అనుకూలంగా ఉండనున్నాయి. స్థిరాస్తులను వేలం వేసినప్పుడు తక్కువ ధర రావడంతో బాధిత ఖాతాదారులు ఆందోళన చెందుతున్నారు. ఇక నుంచి ఆ సమస్యకు పరిష్కారం దొరకనుంది.

116 చిట్స్ కంపెనీలతో 20 కోట్ల లావాదేవీలు

ఉమ్మడి వరంగల్‌లో ప్రస్తుతం గుర్తింపు పొందిన 116 ప్రైవేట్ చిట్స్ వాటి బ్రాంచ్‌లతో సుమారు 177 కొనసాగుతున్నాయి. ప్రతి నూతన చిట్టీకి సహాయక రిజిస్ట్రార్ కార్యాలయంలో గ్రూపుల ఏర్పాటుకు పీఎస్ఓ(ప్రీవియస్ సాంక్షన్ ఆర్డర్) నంబర్‌ను అందిస్తారు.వీటిని రిజిస్టర్డ్ గ్రూపులుగా పరిగణిస్తారు. ప్రైవేట్ చిట్స్ కంపెనీలు ఏడాదిలో సుమారు 20 కోట్ల లావాదేవీలను జరిపాయి.

రూ.3 కోట్ల స్థిరాస్తులకు నోటీసులు అందించాం



జూలై 26, 2016 తర్వాత ఫిక్స్‌డ్ డిపాజిట్ల బదులుగా స్థిరాస్తులను మార్టిగేజ్ చేసిన 3 కోట్ల స్థిరాస్తులకు నోటీసులు అందించాం. ప్రభుత్వ ఆదేశాలను సారం త్వరలో స్థిరాస్తులను ఫిక్స్‌డ్ డిపాజిట్ల రూపంలోకి మారుస్తాం. ప్రైవేట్ చిట్స్‌లో చేరే ఖాతాదారులు రిజిస్టర్డ్ గ్రూపుల్లో చేరాలి. చిట్స్ కంపెనీలు బోర్డు తిప్పేసినప్పుడు తిరిగి సొమ్మును పొందే అవకాశం ఉంటుంది.

– సుజాత , చిట్స్ సహాయ రిజిస్ట్రార్

చెరువులో పడి వ్యక్తి మృతి

ములుగు రూరల్: లోకం చెరువులో పడి వ్యక్తి మతి చెందిన సంఘటన మండలంలోని మదనపల్లిలో చోటు చేసుకుంది. ఎస్సై తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. మదనపల్లికి చెందిన అల్లునూరి సంపత్ (55) రోజువారి కూలీగా పని చేస్తూ జీవనం గడుతున్నాడు. రోజూలాగానే మంగళవారం వ్యవసాయ కూలీ పనులకు వెళ్లాడు. సాయంత్రం పనులు ముగించుకొని ఇంటికి వచ్చే సమయంలో లోకం చెరువులో బాతులు కనపడడంతో వాటి కోసం చెరువులో దిగి నీటిలో మునిగాడు. తోటి కూలీలు అదే దారి వెంబడి వస్తూ గట్టుపై సంపత్ చెప్పులను చూసి సందేహం వ్యక్తం చేస్తూ గ్రామస్తులకు సమాచారం అందించారు. దీంతో గ్రామస్తులు వలలతో గాలింపు చేపట్టగా రాత్రి 10గంటల సమయంలో మృతదేహం దొరకడంతో ములుగు ఏరియా ఆస్పత్రికి తరలించారు. బుధవారం ఉదయం మతుడి భార్య సరోజన ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై వెంకటేశ్ తెలిపారు.

రైలు ఢీకొని వ్యక్తికి తీవ్ర గాయాలు

గార్ల(డోర్నకల్): రైలు పట్టాలు దాటుతుండగా ప్రమాదవశాత్తు రైలు ఢీకొని ఓ వ్యక్తి కి తీవ్రగాయాలైన సంఘటన బుధవారం గార్ల రైల్వేస్టేషన్ సమీపంలో చోటుచేసుకుంది. వివరాలు ఇలా ఉన్నాయి. ఖమ్మంకు చెందిన పోట్ల కోటేశ్వరరావు ఖమ్మం రైల్వేస్టేషన్‌లో గోల్కొండ ఎక్స్‌ప్రెస్ రైలు అనుకొని గోరఖ్‌పూర్ ఎక్స్‌ప్రెస్ రైలు ఎక్కాడు. గార్ల రైల్వేస్టేషన్ ఔటర్‌లో సిగ్నల్ ఇవ్వక పోవడంతో గోరఖ్‌పూర్ ఎక్స్‌ప్రెస్ రైలు ఆగింది. దీంతో కోటేశ్వరరావు రైలు దిగి సెల్‌ఫోన్ మాట్లాడుకుంటూ దిగువ లైన్ దాటుతున్న క్రమంలో దిగువ లైన్‌లో వస్తున్న రైలు ఢీకొట్టింది. దీంతో కోటేశ్వరరావుకు చేయి, కాలుకు తీవ్రగాయాలయ్యాయి. గమనించిన ప్రయాణికులు 108కు సమాచారం అందించారు. క్షతగాత్రుడికి ప్రథమ చికిత్స జరిపించి, మెరుగైన చికిత్స కోసం మహబూబాబాద్ ఏరియా ఆస్పత్రికి తరలించారు.

దొంగనోట్ల చెలామణిపై కూపీ లాగుతున్న పోలీసులు

వరంగల్ అర్బన్ జిల్లాకు మరోసారి..?

జనగామ: దొంగనోట్ల చెలామణి కేసులో జిల్లా పోలీసులు కూపీ లాగుతున్నారు. ముగ్గురు వ్యక్తులతో పాటు రెండు కార్లు, ప్రింటర్, స్కానర్, పేపర్‌ను స్వాధీనం చేసుకున్నట్లు తెలిసింది. వరంగల్ అర్బన్ జిల్లాలోని కొత్తూరుకు మరోసారి ఇక్కడి పోలీసులు వెళ్లినట్లు సమాచారం. కొత్తూరుకు సంబంధించిన వ్యక్తుల నుంచి స్వాధీనం చేసుకున్న ప్రింటర్, స్కానర్‌కు సంబంధించి పంచనామా చేసేందుకు వెళ్లారని విశ్వసనీయ వర్గాల సమాచారం. జనగామతో పాటు హుస్నాబాద్, హుజూరాబాద్, వరంగల్ రూరల్ తదితర జిల్లాలకు ఈ ముఠాతో సంబంధం ఉన్నట్లుగా తెలిసింది. అన్ని కోణాల్లో విచారణ చేస్తున్న పోలీసులు నేడు దొంగనోట్ల చెలామణి ముఠాను మీడియా ముందు ప్రవేశపెట్టే అవకాశం ఉన్నట్లు అనుకుంటున్నారు.

విభిన్న కోణాల్లో దర్యాప్తు

- వృద్ధ దంపతుల హత్య కేసుపై దృష్టి సారించిన సీపీ
- స్వయంగా రంగంలోకి..



సంఘటనా స్థలాన్ని పరిశీలిస్తున్న పోలీసులు (ఫైల్)

కాజీపేట: సోమిడిలో హత్యకు గురైన వృద్ధ దంపతుల కేసును చేధించడానికి పోలీసులు విభిన్న కోణాల్లో విచారణను వేగవంతం చేశారు. సీపీ సుధీర్‌బాబు స్వయంగా రంగంలోకి దిగి కేసును ఒక కొలిక్కి తీసుకురావడానికి ప్రయత్నిస్తున్నారు. మంగళవారం రాత్రి సీపీ ఘటనా స్థలాన్ని పరిశీలించి నిందితులు హత్యకు ఉపయోగించిన మరణాయుధాలను స్వాధీనం చేసుకోవడం పట్టణంలో చర్చనీయాంశంగా మారింది. సీపీ నిందితులతో పీఎస్‌లో మాట్లాడగా ఆర్థిక పరిస్థితుల నేపథ్యంలో ఏర్పడిన తగాదాల వల్లనే చంపినట్లుగా ఒప్పుకున్నట్లు సమాచారం. ఏసీపీ సత్యనారయణ, డీసీపీ వెంకట్రామ్‌రెడ్డి, సీఐ అజయ్‌కుమార్‌లు మృతుల బంధుమిత్రులతో మాట్లాడి నింది తుల చరిత్రను పరిశీలిస్తున్నారు. నిందితులను అదుపులోకి తీసుకుని విచారిస్తున్న పోలీసులకు వృద్ధ దంపతుల మనమడు చెప్పిన విషయాలు కరుడుగట్టిన నేరస్తుడిని మరిపించేలా ఉన్నాయని తెలుస్తోంది.

చివరి వేడుక అని చెప్పి..

డిసెంబర్ 31న రాత్రి రెండో కుమారుడి కొడుకు ఓ కేక్‌ను తీసుకెళ్లి వృద్ధ దంపతుల ఇంట్లో కట్ చేసి నానమ్మతో ఇది నీకు చివరి వీడ్కోలు అని చెప్పినట్లుగా తెలుస్తోంది. ఈ మాటలను వృద్ధులు అంతగా పట్టించుకోకపోవడమే వారి ప్రాణాలకు ముప్పుగా మారిందని పట్టణంలో చర్చించుకుంటున్నారు. జనవరి 1వ తేదీ రాత్రి 7 గంటల సమయంలోనే మద్యం తీసుకెళ్లి ఎల్లయ్యకు తాగించి అదును చూసి నిందితులు తెగబడి వృద్ధురాలిని ఆరుబయట, ఇంట్లో మద్యం మత్తులో ఉన్న ఎల్లయ్యను కడతేర్చి ఏం జరగనట్లుగా బయటకు వెళ్లిపోయారు. మృతులకు ముగ్గురు కొడుకులు ఉండగా ఇద్దరిని వదిలేసి ఒక కొడుకు, మనవడిని పోలీసులు అదుపులో ఉంచుకుని నిజాలు రాబట్టుతున్నట్లు సమాచారం.

ప్రియుడితో కలిసి...

భర్తను హత్య చేసిన భార్య

- అరెస్ట్ చూపిన మహబూబాబాద్ ఎస్పీ నంద్యాల కోటిరెడ్డి



నిందితుల అరెస్ట్ చూపుతున్న జిల్లా ఎస్పీ కోటిరెడ్డి

కురవి: ప్రియుడితో కలిసి కట్టుకున్న భర్తను దారుణంగా హత్య చేసిన భార్యను, ప్రియుడిని జిల్లా ఎస్పీ నంద్యాల కోటిరెడ్డి బుధవారం మహబూబాబాద్ జిల్లా కురవి పోలీస్‌స్టేషన్‌లో అరెస్ట్ చూపారు. ఆయన కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి.. కురవి మండలం బలపాల శివారు లింగ్యా తండాకు చెందిన బానోత్ రవికి ఇద్దరు భార్యలు సునీత, ప్రమీల ఉన్నారు. గత మూడు సంవత్సరాల క్రితం బతుకుదెరువు కోసం ఇద్దరు భార్యలతోపాటు రవి హైదరాబాద్‌లోని షాపూర్‌నగర్‌కు వెళ్లారు. అక్కడ ఓ హోటల్‌లో ముగ్గురు పనిచేస్తూ జీవిస్తున్నారు. రవి తరచూ మద్యం సేవించి ఇద్దరు భార్యలతో గొడవ పడేవాడు. ఈ క్రమంలోనే అదే హోటల్‌లో మాస్టర్‌గా పనిచేస్తున్న ఒడిశా రాష్ట్రం కటక్‌కు చెందిన సిరజ్ అలియాస్ అఖిల్‌తో పెద్ద భార్య సునీతకు పరిచయం ఏర్పడి అక్రమ సంబంధంగా మారింది. రవి మూడు నెలల క్రితం సిరజ్ సునీతతో ఫోన్‌లో సంభాషిస్తుండగా రవి గమనించి గొడవపడ్డాడు. సుమారు రెండు నెలల క్రితం తన కొడుకును తీసుకుని రవి బలపాల శివారు లింగ్యా తండాకు చేరుకున్నాడు. తర్వాత కొద్ది రోజులకు రవి భార్య సునీత తన తల్లిగారిల్లైన డోర్నకల్ మండలంలోని చిలుకోడు శివారు తండాకు వెళ్లింది. కొద్ది రోజులకు రవి పెద్దమనుషులను తీసుకుని చిలుకోడుకు వెళ్లి పంచాయతీ నిర్వహించుకుని భార్యను కాపురానికి తీసుకొచ్చాడు. ఈ నేపథ్యంలో సునీత సిరజ్‌లు పెళ్లి చేసుకోవాలని, పిల్లలతో కలసి ఎటైనా వెళ్లి బతకాలని నిర్ణయించుకున్నారు. రవి బతికి ఉంటే వీలుకాదని భావించి రవిని చంపాలని నిర్ణయించుకున్నారు. గత ఏడాది డిసెంబర్ 25న రాత్రి సునీత పథకం ప్రకారం రవికి ఫుల్‌గా మద్యం తాగించారు. రవి ఎప్పటిలాగే ఇంటి బయట రేకుల కింద నిద్రించాడు. సునీత పథకం ప్రకారం రోడ్డుకు కనబడకుండా రెండు వైపులా చద్దర్లు అడ్డంగా కట్టింది. తెల్లవారు జామున 2.30గంటల సమయంలో సిరజ్ కారులో లింగ్యా తండాకు చేరుకుని తండా బయట ఉన్న ఆలయం వద్ద వేచి ఉన్నాడు. వెంటనే సునీత సిరజ్‌కు ఫోన్‌చేసి ఇంటికి రమ్మని చెప్పింది. వెంటనే వచ్చిన సిరజ్ మంచంపై పడుకుని ఉన్న రవిపై చద్దర వేసి సిరజ్ అతని గొంతు నుములగా, సునీత అతని కాళ్లను కదలకుండా గట్టిగా పట్టుకుంది. ఊపిరాడక విడిపించుకునే క్రమంలో రవి ముఖానికి చిన్నపాటి గాయాలయ్యాయి. రవి కేకలుగా వేయగా చుట్టు పక్కలవాళ్లు అడగ్గా ఏమీ లేదని సునీత తెలిపింది. రవిని చనిపోయాడని నిర్ధారించుకుని గుట్టుచప్పుడు కాకుండా తాను తెచ్చిన కారులో వెళ్లిపోయాడు. యథావిధిగా సునీత ఉదయం లేచి శవాన్ని పరిశీలించింది. రవి ముక్కువద్ద చిన్న గాయాలుండడంతో ఎవరైనా చూస్తే తనను కొడతారని భావించి తండా నుంచి హైదరాబాద్‌కు వెళ్లినట్లు ఎస్పీ కోటిరెడ్డి తెలిపారు. బుధవారం బలపాల గ్రామానికి చెందిన ఓ రాజకీయ నాయకుడి ద్వారా సిరజ్, సునీతలు పోలీస్‌స్టేషన్‌లో లొంగిపోవడం జరిగిందని, వారి వద్ద నుంచి మూడు చద్దర్లు, రెండు సెల్ ఫోన్‌లు సీజ్ చేయడం జరిగిందని ఆయన వివరించారు. కురవి ఎస్సై నాగభూషణం కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేయగా మహబూబాబాద్ రూరల్ సీఐ ముత్తిలింగయ్య, డీఎస్పీ నరేష్‌కుమార్ ఆధ్వర్యంలో కేసును కొద్ది రోజుల్లోనే చేధించడం జరిగిందని తెలిపారు. వీరిద్దరిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు.

తిరుమల సమాచారం



తిరుమలలో బుధవారం భక్తుల రద్దీ చాలా తక్కువగా ఉంది. దర్శనం కోసం భక్తులు వేచి ఉండే పరిస్థితి లేకుండా డైరెక్ట్‌గా పంపించేస్తున్నారు.

సాయంత్రం 6 గంటలకు అందిన సమాచారం :

గదుల వివరాలు:

ఉచిత గదులు –	10 ఖాళీ ఉన్నాం
రూ.50 గదులు–	25 ఖాళీ ఉన్నాం
రూ.100 గదులు–	55 ఖాళీ ఉన్నాం
రూ.500 గదులు–	10 ఖాళీ ఉన్నాం

సేవలు

సహస్ర దీపాలంకరణ–240 ఖాళీఉన్నాయి
వసంతోత్సవం– 150 ఖాళీ ఉన్నాయి
ఆర్జిత బ్రహ్మోత్సవం–200 ఖాళీ ఉన్నాయి

గురువారం ప్రత్యేక సేవ : తిరుప్పావడ

అపూర్వ సమ్మేళనం



వెంకటాపురం(ఎం): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇల్లందు 21 ఏరియా జెడ్పీ ఉన్నత పాఠశాల 1997–98 బ్యాచ్‌కు చెందిన విద్యార్థులు మండలంలోని రామప్పలో బుధవారం నిర్వహించిన పూర్వవిద్యార్థుల సమ్మేళనంలో కలుసుకున్నారు. రామలింగేశ్వర స్వామిని దర్శించుకొని అక్కడి పర్యాటక ప్రాంతాలను సందర్శించారు. అనంతరం వారి అనుభవాలు, జీవిత విశేషాలను పంచుకున్నారు. యాభై మంది పూర్వ విద్యార్థులు ఒక వేదికపై కలుసుకోవడంతో ఆలయ పరిసరాల్లో సందడి నెలకొంది.

బ్యాగును మహిళకు అప్పగించిన ఆర్పీఎఫ్ పోలీసులు

రైల్వేగేట్: రైలులో మరిచిపోయిన బ్యాగును వరంగల్ ఆర్పీఎఫ్ పోలీసులు ప్రయాణికురాలికి బుధవారం అప్పగించారు. సీఐ రవిబాబు తెలిపిన వివరాల ప్రకారం..ఖమ్మంకు చెందిన నస్రీన్ శాతవాహన ఎక్స్‌ప్రెస్ రైలులో వస్తోంది. బుధవారం రైలు ఖమ్మంలో ఆగినప్పుడు దిగివెళ్లిపోయింది. కానీ, రైలులో తన బ్యాగు మరిచిపోయింది. ఈ క్రమంలో వరంగల్ పోలీసులకు సమాచారం ఇవ్వగా రైలు వరంగల్‌కు రాగానే బోగీలో ఉన్న బ్యాగు తీసుకుని జాగ్రత్తగా పెట్టారు. ఈ సమాచారాన్ని నస్రీన్‌కు అందించారు. ఆమె వచ్చి తన బ్యాగు తీసుకుని వెళ్లింది.

చైల్డ్‌లైన్‌కు బాలిక అప్పగింత

ఆలేరుకు చెందిన 8వ తరగతి చదువుతున్న బాలిక బి.స్రవంతి ఇంట్లో ఎవరికి చెప్పకుండా రైలులో వచ్చి మహబూబాబాద్ రైల్వే స్టేషన్‌లో అనుమానా స్పందంగా తిరుగుతోంది. ఈ విషయాన్ని గమని ంచిన ఆర్పీఎఫ్ పోలీసులు బాలికను చేరదీసి చైల్డ్‌లైన్‌కు అప్పగించినట్లు సీఐ రవిబాబు తెలిపారు.

వివాహిత అదృశ్యం

కాజీపేట అర్బన్: వివాహిత అదృశ్యమైన సంఘటన సుబేదారి పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. ఎస్సై దుర్గం మహేందర్ కథనం ప్రకారం.. వర్ధన్నపేట మండలం రామన్నపేట గ్రామానికి చెందిన దర్శాకుల లక్ష్మి మంగళవారం తన భర్తతో హన్మకొండ సుబేదారి లోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి చికిత్స నిమిత్తం వచ్చింది. ఆస్పత్రి నుంచి ఎవరికి చెప్పకుండా వెళ్లిపోయింది. భర్త రమేష్‌యాదవ్ చుట్టుపక్కల వెతికినా ఆచూకీ లభించలేదు. భర్త ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

సమస్యల పరిష్కారానికి చొరవ చూపని వీసీ

‘కుప్టా’ కన్వీనర్ వినోద

కేయూ క్యాంపస్: కేయూలో పార్ట్‌టైం అధ్యాపకుల సమస్యల పరిష్కారానికి వీసీ చొరవ చూపడంలేదని కుప్టా కన్వీనర్ వినోద విమర్శించారు. క్యాంపస్‌లోని పరిపాలనా భవనం ఎదుట నిర్వహిస్తున్న పార్ట్‌టైం అధ్యాపకుల దీక్షలు బుధవారంతో 49వ రోజుకు చేరుకున్నాయి. ఈదీక్షలను ప్రారంభించిన వినోద మాట్లాడుతూ.. వర్సిటీ పరిధిలో ఉన్న సమస్యల పరిష్కారానికి కూడా వీసీ చొరవ చూపడం లేదన్నారు. వీసీ స్పందించక పోవడం వల్ల అనేక విధాలుగా నష్టపోతున్నామన్నారు.

దీక్షలో కుప్టా అధ్యక్షుడు తిరుపతిరాజ్, జనరల్ సెక్రటరీ ప్రభాకర్, బాధ్యులు సోల్తి కిరణ్‌గౌడ్, రాజీవ్ రాజ్, రవిబాబు, రామ్మోహన్, సోమశేఖర్, సుధాకర్, రవి తదితరులు పాల్గొన్నారు.

పోలీస్ కమిషనర్‌కు మలేషియా బాధితుడి కృతజ్ఞతలు

వరంగల్ క్రైం: ప్రైవేట్ ట్రావెల్స్ ఏజెన్సీ చేతిలో మోసపోయిన బాధితుడికి వరంగల్ కమిషనరేట్ పోలీసులు అందించిన సహాయానికిగాను ఎల్‌బీనగర్‌కు చెందిన బాధితుడు రహ్మద్ బుధవారం వరంగల్ పోలీస్ కమిషనర్ జి.సుధీర్‌బాబును కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఉన్నత చదువులు చదువుకున్న రహ్మద్ 2017 డిసెంబర్ 17న ప్రైవేట్ ట్రావెల్ ఏజెన్సీకి డబ్బులు చెల్లించి మలేషియాకు వెళ్లాడు. మలేషియా విమానాశ్రయంలో రహ్మద్ దగ్గర ఉన్న పత్రాలను చూసి అక్కడి అధికారులు తిరస్కరించారు. తిరిగి వరంగల్‌కు చేరుకున్న రహ్మద్.. సీపీ సుధీర్‌బాబును కలిసి పరిస్థితిని వివరించడంతో సీపీ టాస్క్‌ఫోర్స్ అధికారులను ఆదేశించారు. దీంతో పాటు ప్రైవేట్ ట్రావెల్ ఏజెన్సీ నుంచి రహ్మద్ చెల్లించిన డబ్బులను తిరిగి ఇప్పించారు. దీంతో రహ్మద్ తన చెల్లెలు అస్మాతో కలిసి సీపీ సుధీర్ బాబుకు, పోలీస్ అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. కమిషనరేట్ కార్యాలయంలో స్వీట్లు పంచారు.

భవిష్యం

మేషం: పనులు ముందుకు సాగక నిరాశ చెందుతారు. ధనవ్యయం. అనారోగ్య సూచనలు. బంధు వర్గంతో విభేదాలు. వృత్తి, వ్యాపారాలలో గందరగోళం.

వృషభం: ప్రముఖుల నుంచి పిలుపు అందుకుంటారు. ఆర్థిక పరిస్థితి ఆశాజనకం. పలుకుబడి పెరుగుతుంది. వస్తులాభాలు. వృత్తి, వ్యాపారాలు సజావుగానే సాగుతాయి.



మిథునం: మిత్రులే శత్రువులుగా మారతారు. అనుకోని ఖర్చులు. ఆరోగ్యభంగం. శ్రమ తప్పదు. పనుల్లో అవరోధాలు. వృత్తి, వ్యాపారాలు మందకొడిగా సాగుతాయి.

కర్కాటకం: దూరప్రాంతాల నుంచి శుభవార్తలు. వాహనయోగం. భూవివాదాల పరిష్కారం. ఆస్తి విషయంలో ఒప్పందాలు. వృత్తి,వ్యాపారాలలో ముందడుగు వేస్తారు.

సింహం: పనులు వాయిదా వేస్తారు. ఆర్థిక ఇబ్బందులు. రుణదాతల ఒత్తిడులు. మిత్రులతో వివాదాలు. వృత్తి,వ్యాపారాలు నిరాశ పరుస్తాయి.

కన్య: కొత్త ఉద్యోగాలు లభిస్తాయి. ప్రముఖులతో పరిచయాలు. సంఘంలో ఆదరణ. వస్తు, వస్త్రలాభాలు. వ్యాపార, ఉద్యోగాలలో నూతనోత్సాహం.

తుల: ఇంటర్వ్యూలలో విజయం. ఆప్తుల సలహాలు పాటిస్తారు. పాతమిత్రుల కలయిక. భూములు, వాహనాలు కొంటారు. వృత్తి, వ్యాపారాలలో అనుకూల వాతావరణం.

వృశ్చికం: రుణదాతల ఒత్తిడులు. అనుకోని ప్రయాణాలు. ఇంటాబయటా సమస్యలు. బంధువుల తాకిడి పెరుగుతుంది. వృత్తి, వ్యాపారాలలో చిక్కులు.

ధనుస్సు: శ్రమ తప్ప ఫలితం ఉండదు. పనుల్లో జాప్యం జరిగే అవకాశం ఉంది. రాబడికి మించి ఖర్చులు అవుతాయి. ఆలోచనలు కార్యరూపం దాలుస్తాయి.

మకరం: మిత్రుల సలహాలు పాటిస్తారు. సంఘంలో గౌరవం. ఆస్తి వివాదాల నుంచి బయటపడతారు. వస్తు లాభాలు. వృత్తి, వ్యాపారాలలో అనుకూలం.

కుంభం: గత సంఘటనలు గుర్తుకు వస్తాయి. సభలు,సమావేశాలలో పాల్గొంటారు. బాకీలు వసూలవుతాయి. దైవదర్శనాలు. వృత్తి, వ్యాపారాలలో పురోగతి.

మీనం: కొన్ని కార్యక్రమాలు హఠాత్తుగా విరమిస్తారు. శ్రమాధిక్యం. నిర్ణయాలు మార్చుకుంటారు. ఆధ్యాత్మిక చింతన. వ్యాపారాలలో స్వల్ప లాభాలు. ఉద్యోగులకు నిరుత్సాహం.

– సింహంభట్ల సుబ్బారావు

వరంగల్ మార్కెట్ ధరలు

వస్తువులు (క్వింటాల్)	గరిష్ఠం (రూ.)	కనిష్ఠం (రూ)
విజయమసూరి(పాతవి)	1780	1650
ఎంటీయూ1001 రకం	1550	1500
వ్యాపారస్తులు(పాతవి)	1238	1110
పల్లికాయ	4510	3900
కందులు	4019	2880
పెసర్లు	4552	2021
మినుములు	4950	4950
అలుచందలు(నల్లవి)	4960	4821
అలుచందలు(ఎర్రవి)	4545	4545
పత్తి(క్వింటాల్)		
వ్యాపారస్తులు	5060	4750
మిర్చి(క్వింటాల్)		
తేజ	8550	5600
తాలు	4000	1300

వాతావరణం

రానున్న 24 గంటల్లో అండమాన్, నికోబార్ దీవుల్లో మోస్తరుగా వర్షం పడుతుంది. జమ్మూ, కశ్మీర్, హిమాచల్ ప్రదేశ్ రాష్ట్రాల్లో తేలికపాటి వాన లేదా మంచు కురిసే అవకాశం ఉంది. కేరళలోని కోస్తా ప్రాంతాల్లో చెదురుమదురుగా వర్షం కురుస్తుంది. ఉత్తరప్రదేశ్, హరియాణా, పంజాబ్, బిహార్, అసోం, పశ్చిమబెంగాల్‌లలో మోస్తరు నుంచి దట్టమైన పొగమంచు కప్పి ఉంటుంది. ఉత్తర ప్రదేశ్, బిహార్‌లలో రోజంతా చల్లని వాతావరణం ఉంటుంది.

గ్రేటర్ వరంగల్ వాతావరణం

గరిష్ఠం కనిష్ఠం
30.8°/16.0°

జాతీయం

నగరం	గరిష్ఠ	కనిష్ఠ
ఢిల్లీ	18.4	07.4
కోల్‌కతా	23.8	13.7
బెంగళూరు	27.6	18.4
ముంబై	30.0	16.4
చెన్నై	30.2	22.6

పట్టణ వాతావరణం

పట్టణం/జిల్లా	గరిష్ఠ/కనిష్ఠ	పట్టణం/జిల్లా	గరిష్ఠ/కనిష్ఠ
కర్నూలు	32.3/19.7	రాజమండ్రి	30.3/19.4
అనంతపురం	32.0/17.1	తాడేపల్లిగూడెం	30.3/19.4
ఒంగోలు	31.9/22.2	వరంగల్	30.3/18.0
గుంటూరు	31.8/16.0	కాకినాడ	29.8/20.0
కడప	31.7/18.5	కరీంనగర్	29.8/12.5
నెల్లూరు	31.3/22.8	విజయవాడ	29.7/19.0
చిత్తూరు	31.2/19.3	విశాఖపట్నం	29.4/21.5
తిరుపతి	31.2/19.3	ఆదిలాబాద్	29.4/07.0
మహబూబ్‌నగర్	31.1/18.9	హైదరాబాద్	29.2/16.9
ఖమ్మం	31.0/14.2	రంగారెడ్డి	29.2/16.9
మెదక్	30.7/12.0	నల్లగొండ	29.2/15.0
నిజామాబాద్	30.4/14.9	శ్రీకాకుళం	28.0/16.0
ఏలూరు	30.3/19.4	విజయనగరం	28.0/16.0

బుల్లితెర

SAKSHI TV

ఉ. 07.00 గంటల నుండి ప్రతి గంటకు సాక్షి న్యూస్ బులెటిన్

ఉ.06.30 గుడ్ మార్నింగ్
ఉ.07.30 కేఎస్‌ఆర్ లైవ్ షో
ఉ.08.30 న్యూస్ ఫీచర్
ఉ.09.00 రీజనల్ న్యూస్
ఉ.09.30 మ్యాగజీన్ స్టోరీ
ఉ.10.00 మనసులో మాట
ఉ.11.30 పొలిటికల్ కారిడార్
మ.02.30 డాక్టర్స్ టైమ్
సా.04.30 మార్గం
సా.05.00 స్పీడ్ న్యూస్
సా.05.30 ఉర్దూ న్యూస్
రా.07.30 పొలిటికల్ కారిడార్
రా.08.00 ఫోర్త్ ఎస్టేట్
రా.09.00 న్యూస్ 360
రా.09.30 మ్యాగజీన్ స్టోరీ
రా.10.30 స్ట్రెయిట్ టాక్
రా.11.30 న్యూస్ ఫీచర్

టీవీలో ఈరోజు సినిమాలు



జెమిని మూవీస్
ఉ.07.00 లక్ష్మీ ఛాన్స్
ఉ.09.30 కూలీ
మ.12.00 శ్రీ షిర్డీ సాయిబాబా మహాత్మ్యం
సా.06.00 బద్రి
రా.09.00 గగనం



మూవీస్ నౌ
ఉ.06.00 షాంఘై నూన్
ఉ.11.25 ఎంటర్ ద డ్రాగన్
మ.03.05 ఆక్టోపస్సీ
రా.07.15 జ్యూస్ ఆఫ్ ద జంగిల్
రా.10.50 క్యాసినో రాయల్



హెచ్‌బీవో
ఉ.07.56 ద కరాటే కిడ్–2
మ.12.03 మ్యాన్ ఆఫ్ స్టీల్
మ.02.27 పుస్ ఇన్ బూట్స్
సా.05.53 ద డిక్టేటర్
రా.09.00 కుంగ్‌ఫూ పాండా 2



స్టార్ మూవీస్
ఉ.06.55 ఏలియన్ వర్సెస్ ప్రిడేటర్
ఉ.11.15 కుంగ్‌ఫూ హ్యాసిల్
మ.01.11 ఐస్ ఏజ్
సా.04.32 జుమాంజీ
రా.09.00 స్పీడ్



మా మూవీస్
ఉ.07.00 గోకులంలో సీత
మ.12.00 హ్యాపీ
మ.03.00 శ్రీ
సా.06.00 అందరివాడు
రా.09.00 హలోబ్రదర్



జీ సినిమా
మ.12.23 రామయ్యా వస్తావయ్యా
మ.03.20 ఎంగా
సా.06.09 దేంజర్‌బాజ్ 3
రా.09.00 శూర్‌వీర్
రా.11.49 షేర్ ఏ జిగర్



న్యూస్ బాక్స్

మెట్టుగుట్టపై ప్రత్యేక పూజలు



హోమం నిర్వహిస్తున్న అర్చకులు

మడికొండ: శ్రీరాముడి జన్మ నక్షత్రమైన ‘పునర్వసు’ సందర్భంగా బుధవారం మెట్టుగుట్టపై గల రామాలయంలో స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహిం చారు. స్వామివారికి మూలమంత్ర హోమం చేశారు. ఈఓ నర్సింహారావు, చైర్మన్ శ్రీనివాస్, పూజారులు రామాచారి, విష్ణువర్ధనాచార్యులు, రాగిచేడు అభిలాష్‌శర్మ, పారుపల్లి సత్యనారాయణశర్మ, మల్లికార్జునశాస్త్రి పాల్గొన్నారు.

కట్టయ్యకు సన్మానం

న్యూశాయంపేట: మైనారిటీ కమిషన్ రాష్ట్ర సభ్యుడిగా నియామకమైన బొమ్మల్ల కట్టయ్యను డీబీఎఫ్ నేతలు నక్కలగుట్టలోని హరిత కాకతీయ హోటల్‌లో బుధవారం ఘనంగా సన్మానించారు. రాష్ట్ర అధ్యక్షుడు రౌతు రమేష్‌కుమార్, జిల్లా అధ్యక్షుడు చుంచు రాజేందర్, నాయకులు లెనిన్ రాజు, సునీల్, అంబేద్కర్, కిరణ్ పాల్గొన్నారు.

లోకల్ వాయిస్

రోడ్లపైనే మురుగునీరు



జులైవాడ: 38వ డివిజన్ పరిధిలోని దీన్‌దయాళ్‌నగర్‌లో డ్రెయినేజీలు సక్రమంగాలేక రోడ్లపైనే మురుగునీరు పారుతోంది. దీంతో కాలనీలోని రోడ్లన్నీ పాడైపోతున్నాయి. డివిజన్ అభివృద్ధిపై అధికారులు, ప్రజాప్రతినిధులు దృష్టి పెట్టాలి.

– నీల కరుణాకర్, 38వ డివిజన్

మరమ్మతులు చేపట్టాలి



దీన్‌దయాళ్‌నగర్‌లో రోడ్ల పరిస్థితి అధ్వానంగా ఉంది. రోడ్డంతా బురదమయమవుతోంది. ద్విచక్రవాహనాలు వెళ్లడం లేదు. అధికారులు పట్టించుకోవడం లేదు. వెంటనే మరమ్మతులు చేయాలి.

– రామోజు ప్రవీణ్‌కుమార్, దీన్‌దయాళ్‌నగర్

దుర్గంధభరితం



రోడ్డుపై పేరుకుపోయిన చెత్త



డ్రెయినేజీ లో వేసిన సెలూన్ వ్యర్థాలు

దుర్వాసన వస్తోంది



డ్రెయినేజీల్లో చెత్తతో పాటు సెలూన్ వ్యర్థాలను వేస్తున్నారు. దీంతో మురుగునీరు నిలిచిపోయి దుర్వాసన వస్తోంది. సాయంత్రం అయితే దోమల స్వైరవిహారంతో ఒక్క క్షణం ఉండలేకపోతున్నాం. మునిసిపల్ అధికారులు చర్యలు తీసుకోవడంలేదు.

– సీహెచ్ నరేందర్, కాకాజీకాలనీ

నిధుల లేమితో నిలిచిన అభివృద్ధి



నిధుల లేమితోనే డివిజన్‌లో చాలా అభివృద్ధి పనులు చేయలేకపోతున్నాం. రెండేళ్ల క్రితం చేపట్టిన నాలాపై స్లాబ్ పనులు కోర్టు వివాదంతో నిలిచిపోయాయి. కుడా ఆధ్వర్యంలో చేపట్టిన అసంపూర్తి పనులపై ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లా. మరో రెండు, మూడు నెలల్లో పూర్తి చేద్దామని తెలిపారు.

– వేముల శ్రీనివాస్, కార్పొరేటర్

కాకాజీ కాలనీలో సమస్యల తిష్ట
- అధ్వానంగా అంతర్గత రోడ్లు
- డ్రెయినేజీల్లో సెలూన్ వ్యర్థాలు
- రోడ్లపైనే పేరుకుపోతున్న చెత్తాచెదారం

హన్మకొండ చౌరస్తా:

హన్మకొండ 39వ డివిజన్‌లోని కాకాజీకాలనీలో సమస్యలు రాజ్యమేలుతున్నాయి. ఈ ప్రాంతంలో ఆస్పత్రులు ఎక్కువగా ఉండడంతో వైద్యం కోసం జిల్లా నుంచే కాకుండా ఇతర జిల్లాల నుంచి నిత్యం వందల సంఖ్యలో కాకాజీకాలనీకి వస్తుంటారు. అంతేకాకుండా నిత్యం జనంతో కిక్కిరిసిపోయే హన్మకొండ చౌరస్తాకు సమీపంలోనే ఉండడం.. ఆ పక్కనే జిల్లా బస్టాండ్ ఉండడంతో వాహనాల రద్దీ కూడా ఎక్కువగా ఉంటుంది. కాకాజీకాలనీలో పదికి పైగా అంతర్గత రోడ్లు ఉన్నాయి. అయితే అవన్నీ దాదాపు దశాబ్దకాలం క్రితం నిర్మించినవే కావడంతో కంకరతేలి, గుంతలపడి అధ్వానంగా మారాయి. రెండేళ్ల క్రితం కాలనీలోని గోమతి ఆస్పత్రి నుంచి జుబేర్ బుక్‌స్టాల్ వరకు రోడ్డు విస్తరణ పనులు చేపట్టారు. కాగా ఈ విస్తరణలో భాగంగా నాలాపై స్లాబ్ నిర్మించారు. సీసీ రోడ్డు నిర్మించిన అధికారులు అసంపూర్తిగానే వదిలేశారు. కొన్ని చోట్ల విద్యుత్ స్తంభాలను తొలగించకుండానే రోడ్డు నిర్మించగా, కొంతమేర రోడ్డు వేసి వదిలేశారు. రెండేళ్లు గడుస్తున్నప్పటికీ అభివృద్ధి పనులను ఇంకా పూర్తి చేయలేదు. నాలాపై స్లాబ్ వేయకుండానే వదిలేశారు.

గుట్టలుగా పేరుకుపోతున్న చెత్త

కాకాజీకాలనీలోని వీధుల్లో డస్ట్‌బిన్లను ఏర్పాటు చేయకపోవడంతో చెత్తను రోడ్డుకు ఇరువైపులా పడేస్తున్నారు. దీంతో చెత్త పేరుకుపోయి దుర్గంధం వెదజల్లుతోందని స్థానికులు వాపోతున్నారు.

దీనికి తోడు సెలూన్ల వ్యర్థాలను డ్రెయినేజీల్లో వేస్తుండడంతో మురుగునీరు సాఫీగా వెళ్లకుండా నిలిచిపోయి దోమల బెడద తీవ్రం అవుతుందని స్థానికులు చెబుతున్నారు.

రోడ్లపైనే వాహనాల పార్కింగ్

అసలే ఇరుకైన కాలనీ.. రోడ్ల వెంట కార్లు, ఇతర వాహనాలను నిలుపుతుండడంతో అటుగా వెళ్లే ఇతర వాహనదారులకు ఇబ్బందులు తప్పడం లేదు. విజయ టాకీస్ నుంచి వరంగల్ ఆర్టీసీ 2 డిపో వరకు, గోమతి ఆస్పత్రి నుంచి జుబేర్ వరకే కాకుండా అంతర్గత రోడ్లలో వాహనాలను నిలుపుతుండడంతో ఆస్పత్రులకు వచ్చే అంబులెన్స్‌లకు అంతరాయం కలుగుతోందని వాపోతున్నారు.

పాఠశాలల అభివృద్ధిలో ఎస్‌ఎంసీల పాత్ర కీలకం

విద్యారణ్యపురి: ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధిలో స్కూల్ మేనేజ్‌మెంట్ కమిటీ పాత్రే కీలకమని సర్వశిక్ష అభియాన్ (ఎస్ఎస్ఏ) సెక్టోరియల్ ఆఫీసర్ రమాదేవి అన్నారు. బుధవారం హన్మకొండలోని ఎంఆర్సీ భవనంలో మండలంలోని స్కూల్ మేనేజ్‌మెంట్ చైర్మన్లు, హెచ్‌ఎంలు, పీఆర్ఐ సభ్యులకు ఒకరోజు శిక్షణ ఇచ్చారు. ఈ శిక్షణ ప్రారంభ సభలో ఆమె పాల్గొని మాట్లాడుతూ పాఠశాలల బలోపేతానికి విద్యార్థుల నమోదును పెంచుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ప్రభుత్వం నుంచి పాఠశాలలకు వచ్చే నిధులను సక్రమంగా వినియోగించుకునేలా ఎస్‌ఎంసీలు కృషి చేయాలని సూచించారు. మధ్యాహ్న భోజనం సరిగా అమలవుతుందా లేదా పరిశీలించాలని చెప్పారు. హన్మకొండ ఎంఈఓ వీరభద్రనాయక్ పాల్గొన్నారు.

ధర్మదీక్ష పోస్టర్ ఆవిష్కరణ

హసన్‌పర్తి: పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని డిమాండ్ చేస్తూ ఈనెల 7న గజ్వేల్‌లో నిర్వహించనున్న ఆయుత ధర్మ దీక్షకు సంబంధించిన పోస్టర్‌ను బుధవారం చింతగట్టు క్యాంపులో ఆవిష్కరించారు. దేవాదుల ఎస్ఈ చిట్టిరావు ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ పాత పెన్షన్ విధానాన్ని సాధించడమే తమ ఆకాంక్ష అని పేర్కొన్నారు. టీఎస్‌సీపీఎస్ జిల్లా వర్కింగ్ ప్రసిడెంట్ కందుల జీవన్‌కుమార్, అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ అన్వర్, జిల్లా అధ్యక్షుడు రాంబాబు, జ్యోతి, హరికుమార్, శేషగిరి, రఘుపతి, సురేందర్‌రెడ్డి, నరేందర్, అనంతుల శ్రీనివాస్, రాజమౌళి పాల్గొన్నారు.

‘దళితుల విజయ యాత్రపై దాడి సిగ్గుచేటు’

న్యూశాయంపేట: మహారాష్ట్రలోని భీమాకోరేగావ్‌లో దళిత వీరుల విజయయాత్రపై ఆర్ఎస్ఎస్ హిందూ మతోన్మాదులు దాడులు చేయడం సిగ్గుచేటని, రాహుల్ పటంగల్ మృతికి కారణమైన దుండగులను కఠినంగా శిక్షించాలని డీబీఎఫ్ జిల్లా అధ్యక్షుడు చుంచు రాజేందర్ డిమాండ్ చేశారు. బుధవారం హన్మకొండలో జరిగిన ముఖ్యకార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఇలాంటి దాడులు పునారావృతం కాకుండా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలని కోరారు. సమావేశంలో సంపూర్ణ, అనిల్, రాజు లెనిన్, కిరణ్, మన్మథ, సాగర్, రవి, బాబు, గాజుల రాజు పాల్గొన్నారు.

ఏఎస్సైలుగా పదోన్నతి పొందిన ముగ్గురు రిలీవ్

రైల్వేగేట్: నగరంలోని వరంగల్ రైల్వే పోలీస్‌స్టేషన్ (జీఆర్‌పీ)లో హెడ్ కానిస్టేబుల్స్‌గా విధులు నిర్వర్తిస్తూ ఏఎస్సైలుగా ఇటీవల పదోన్నతి పొందిన పూస నర్సింహస్వామి, ఎం.రమేష్, ఉమర్ జీఆర్‌పీ నుంచి బుధవారం రిలీవయ్యారు. ఈ మేరకు సీఐ జూపల్లి వెంకటరత్నం రిలీవ్ ఆర్డర్ ఇచ్చారు. కార్యక్రమంలో ఏఎస్సై పరశురాములు, రాజేందర్, సదా నందం, జితేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సాక్షి క్లాసిఫైడ్స్



ONE SITTING

■ **One Sitting / Year wise.** 10th/ Inter/ Degree/ P.G/ MBA/ MCA/ Diploma & B.Tech. Admission Last Date: 15-01-2018. Cont. Authorised Center. Students College, Wgl- 7731857190, HNK- 9246898595. [W-688273]

DISTANCE EDUCATION

■ **Acharya Nagarjuna University** Center for Distance Education. B.A, B.Com, B.Sc, M.A, M.Com., M.Sc, M.S.W, MCA, MBA, JMC, IT, BLISc, MLISc. 9030577221, 9392919190. [M-20]

స్పెషల్ కంప్యూటర్ శిక్షణలు

■ **PGDCA, MDTP, హార్డ్‌వేర్, ఇంటర్నెట్, మొ॥** 12, 6 నెలల కోర్సులు 60, 30 రో॥ నేర్పబడును. శిక్షణ తర్వాత Govt(R) సర్టిఫికెట్ ఇవ్వబడును. యువభారత్ కంప్యూటర్స్, వీణాబజార్, చౌరస్తా, HNK. 9346465292. [W-680995]



TO-LET

■ **HNK, నక్కలగుట్ట, మయూరి కాంప్లెక్స్** (ఆగారెడ్డి కాంప్లెక్స్)లో 1st ఫ్లోర్‌లో 2 నార్త్ ఫేసింగ్ షట్టర్స్ ఆఫీసులకు, కమర్షియల్స్‌కు కిరాయికి ఇవ్వబడును. లిఫ్ట్ సౌకర్యం కలదు. సంప్ర: ఆగారెడ్డి- 9490380382. [W-688272]

HOUSE FOR SALE

■ **HNK, కొత్తూర్ ట్రాన్స్‌ఫార్మర్ దగ్గర 375** చ॥గ॥ల G+2 (2058x3 Sq.fts) N/F 40' & 15Ft Roads పక్కా వాస్తు గల బిల్డింగ్ అమ్మకానికి కలదు. సంప్ర॥ 9885053560 [W-688309]

PLOT FOR SALE

■ **గ్రేటర్ WGL మున్సిపల్ పరిధిలో కుడా అప్రూవ్డ్** లేఅవుట్ ప్లాట్లు కలవు. మడికొండ రింగ్‌రోడ్ ఆనుకొని అన్ని అభివృద్ధిలతో రెసిడెన్షియల్ ప్లాట్లు & బ్యాంక్ లోన్ సౌకర్యం. Shekar Reddy. 8106968963 [W-688311]

■ **గ్రేటర్ వరంగల్ మున్సిపాలిటి పరిధి** KUDA అప్రూవ్డ్ లేఅవుట్ మడికొండ NH-168 రింగ్‌రోడ్‌ను ఆనుకొని DPS, HPS, IT పార్క్‌కు అతి సమీపంలో అన్ని హంగులతో అభివృద్ధి చెందిన రెసిడెన్షియల్ ప్లాట్లు అమ్మకం. బ్యాంక్‌లోన్. M.R.Lingam- 9346387248. [W-688310]



బ్యూటీషియన్, టైలరింగ్ ఉచిత శిక్షణ

■ బ్యూటీషియన్, టైలరింగ్‌లో ఉచిత శిక్షణ ఇవ్వబడును. వయస్సు: 45సం॥లోపు. మహిళలకు మాత్రమే. 60 రోజుల శిక్షణ. సంప్ర: 8297263586, 7981498911. [W-688312]

CIBIL SERVICES

■ **CIBILకి సంబంధించిన** ఎలాంటి సమస్యలైనా పరిష్కరించబడును మరియు ITR ఫైల్ చేయబడును. ఏకశిల పార్క్ ఎదురుగా, HNK. Cell: 8790207439, 9700914396. [W-680991]

GOLD FINANCE

■ **బ్యాంకులు / సంస్థల నుండి తాకట్టు** పెట్టిన మీ బంగారాన్ని మా డబ్బుతో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును. సంప్రదించండి. ✆ 93460 30358. [B-6126]

SIRI ASSOCIATE

■ **పర్సనల్ లోన్స్, బిజినెస్ లోన్స్, హోమ్ లోన్స్, మార్టిగేజ్** లోన్స్ ఇప్పించబడును. PAN కార్డ్ & IT రిటర్న్ చేయించబడును & కుడా లేఅవుట్ ప్లాట్లు అమ్మబడును & కొనబడును. 9666142226, 8886730301. [W-688263]

OLD AGE HOME

■ **మీన్స్ వృద్ధుల సేవాసంస్థ నందు వృద్ధులకు, బెడ్** పేషెంట్స్‌కి, దీర్ఘవ్యాధులతో ఉన్నవారికి మానసిక శారీరక వికలాంగులకు 24గం॥ వైద్యభోజనం, వసతి. అతితక్కువ వ్యయంతో సేవలు. సంప్ర: 9346029991, 9346129995, 9391039990. [H-684005]

SAREES


■ **న్యూ ఇయర్, సంక్రాంతి స్పెషల్: కంచి పట్టు,** బెనారస్, ఉప్పాడ, ఇక్కత్, కలకత్తా వర్క్స్, సూరత్ క్యాట్‌లాగ్స్, ఆల్ Fancy శారీస్, మ్యాని ప్యాక్చరింగ్ రేట్‌కి లభించును. సూరత్, కలకత్తా, బెనారస్, బొంబాయి డైరెక్ట్‌గా Purchase చేయబడును. ఔత్సాహిక మహిళా వ్యాపారవేత్తలు సంప్ర: Sec-bad: 7095930991, Hyd: 91210 17798. E/G ద్వారపూడి :7337530467. [HA-1788]

HEALTH CARE



SKIN & SEX SPECIALIST

■ అన్నిరకాల సెక్స్ సమస్యలు మరియు చర్మ వ్యాధులకు సంప్ర: డా॥ఎల్.కృపాదానం, MD, DVL, DA, FCSEPI, FACS (USA). S.R. కాలేజ్ ప్రక్కన, కాకాజీకాలనీ, హన్మకొండ. 9394337099. [W-680975]



■ **భూపాలపల్లి జిల్లాలోని** అన్ని మండలాల్లో గవర్నమెంట్ ప్రాజెక్ట్ వర్క్ చేయుటకై యువతీ యువకులు కావలెను. సెల్: 7660998282, 7799669266. [W-680994]

■ **ISO 14001: 2015 సర్టిఫైడ్ గల రియల్** ఎస్టేట్ సంస్థలో మార్కెటింగ్ చేయుటకు మార్కెటింగ్ సిబ్బంది కావలెను. వివరాలకు సంప్ర: 9492072491. [W-688269]

■ రాజమండ్రి, విశాఖపట్నం, రేణిగుంట, గన్నవరం, Hydలలో పని చేయుటకు సూ॥వైజర్స్, లోడర్స్, లోడింగ్ సూ॥వైజర్స్, హౌస్ కీపర్స్, ట్రాలీ సూ॥వైజర్స్, ఇన్‌చార్జెస్ అర్జెంటుగా కావలెను. జీతం: 12,500. OTతో 18,000/- బోనస్ 2 వేలు. రూం+ బో॥ఫ్రీ. 9989405910 / 7799687165. [V-304]

■ **మీ ఇంటివద్దనే ఉంటూ చేతి వ్రాత** ద్వారా ప్రతివారం అధిక ఆదాయం, (అందరూ అర్హులే) సంప్రదించండి: మధుసాయి సర్వీసెస్. 7330007407. [H-695925]

■ **ఇంటిపని, వంటపని, పిల్లలను చూసుకొనుటకు** కుక్స్, పేషెంట్ కొరకు భార్యాభర్తలు & ఆడవాళ్ళు కావలెను. వసతి+భోజనం ఫ్రీ. జీ॥ 10,000/- - 18,000/-. Ph: 9030517771, 8185890206. [H-695289]

■ **నో ఇన్వెస్ట్‌మెంట్, నో డోర్ టు డోర్ సేల్స్** పార్ట్/ఫుల్ టైం చేస్తూ హై ఇన్‌కమ్ ఎర్న్ చేసుకొనే అవకాశం. Qly: 10th to Any Degree, Age: 20+ ✆ 7842319593. [B-699566]

■ **నర్సంపేట, తొర్రూరు, భూపాల్‌పల్లి, జనగాం మండ**లాల్లో పర్మినెంటుగా Job చేయుటకు యువతీ యువకులు కావలెను. అ: 10th ఇంటర్, డిగ్రీ P/F, A: 18-26 నోఫీ, రూం ఫ్రీ. 8500427978, 7680954625. [T-0890796]

గమనిక

సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

రెడ్‌క్రాస్ చైర్మన్‌గా డాక్టర్ విజయ్‌చందర్‌రెడ్డి



కలెక్టర్‌కు పుష్పగుచ్ఛం ఇస్తున్న డాక్టర్ విజయ్‌చందర్, పాలకవర్గ సభ్యులు



ఐఆర్‌సీఎస్ కమిటీ సమావేశంలో మాట్లాడుతున్న డాక్టర్ విజయ్‌చందర్

- కలెక్టర్‌ను కలిసిన కొత్త కమిటీ
- పలువురి అభినందనలు

హన్మకొండ అర్బన్: ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ చైర్మన్‌గా డాక్టర్ పెసరు విజయ్‌చందర్‌రెడ్డి ఎన్నికయ్యారు. బుధవారం హన్మకొండ సుబేదారిలోని రెడ్‌క్రాస్ భవన్‌లో చైర్మన్ స్థానం కోసం నిర్వహించిన ఎన్నికలో డాక్టర్ విజయ్‌చందర్‌రెడ్డి, మన్నె నాగయ్య పోటీపడ్డారు. ఈ సందర్భంగా ఎన్నికల అధికారి, వరంగల్ ఆర్డీఓ కుక్కల వెంకారెడ్డి ఎన్నికలు నిర్వహించారు. ఓట్ల లెక్కింపు అనంతరం చైర్మన్‌గా విజయ్‌చందర్‌రెడ్డి ఎన్నికైనట్లు ప్రకటించారు.

రవీందర్‌రావు మరణంతోనే ఎన్నికలు..

రెడ్‌క్రాస్ చైర్మన్‌గా పనిచేసిన డాక్టర్ టి.రవీందర్‌రావు మరణంతో చైర్మన్ స్థానం కాళీ అయింది. ఇంతకాలం కాళీగా ఉన్న ఈ పోస్టుకు ఇటీవల ఆర్డీఓ నోటిఫికేషన్ విడుదల చేసి ఎన్నికలు నిర్వహించారు. చైర్మన్‌గా గెలిచిన విజయ్‌చందర్‌రెడ్డిని రెడ్‌క్రాస్ పాలకమండలి సభ్యులు, ఉద్యోగులు శాలువా, పుష్పగుచ్ఛాలు అందజేసి ఘనంగా సత్కరించారు.

కలెక్టర్ అభినందనలు..

ఐఆర్‌సీఎస్‌కు నూతన చైర్మన్‌గా ఎన్నికైన విజయ్‌చందర్‌రెడ్డితో పాటు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మదన్‌మోహన్‌రావు, పాలకమండలి సభ్యులు బుధవారం జిల్లా కలెక్టర్ అమ్రపాలి కాటాను కలెక్టరేట్‌లో మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా నూతన చైర్మన్‌కు కలెక్టర్ శుభాకాంక్షలు తెలిపారు. వైస్ చైర్మన్ డాక్టర్ కె.సుధాకర్ రెడ్డి, కోశాధికారి నాగయ్య, పొట్లపల్లి శ్రీనివాస్‌రావు, ఈవీ శ్రీనివాస్‌రావు, డాక్టర్ విజయలక్ష్మి, జయశ్రీ, పెద్ది వెంకటనారాయణ, హరిప్రసాద్, రవీందర్‌రావు, శివకుమార్, పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.

ఐసెట్ కన్వీనర్‌గా ప్రొఫెసర్ సుబ్రహ్మణ్యశర్మ



సుబ్రహ్మణ్యశర్మ

కేయూ క్యాంపస్: తెలంగాణలో ఎంసీఏ, ఎంబీఏలో ప్రవేశాలకుగానూ 2018-2019 విద్యాసంవత్సరంలో నిర్వహించబోయే ఐసెట్ -2018 నిర్వహణ బాధ్యతలను కేయూ కు అప్పగించారు. ఐసెట్ కన్వీనర్‌గా కామర్స్ అండ్ బిజినెస్ మేనేజ్‌మెంట్ విభాగం ప్రొఫెసర్ ఎం.సుబ్రహ్మణ్యశర్మను రాష్ట్ర ఉన్నత విద్యామండలి నియమించింది. కేయూ ఇప్పటికే ఆరు సంవత్సరాల పాటు వరసుగా ఐసెట్ నిర్వహణ చేస్తూ వస్తుంది. ఆరుసార్లు కూడా కామర్స్ అండ్ బిజినెస్ మేనేజ్‌మెంట్ విభాగం ప్రొఫెసర్ ఓంప్రకాశ్ కన్వీనర్‌గా సమర్థవంతంగా బాధ్యతలు నిర్వర్తించి ఐసెట్‌ను పకడ్బందీగా నిర్వహించారు. ఆయన కొన్నినెలల క్రితమే ఉద్యోగ విరమణ పొందారు. ఏడోసారి కూడా కేయూకే ఐసెట్ నిర్వహణ బాధ్యతలు దక్కాయి. హన్మకొండలోని వడ్డెపల్లికి చెందిన ప్రొఫెసర్ సుబ్రహ్మణ్యశర్మ 37 సంవత్సరాలుగా బోధనా, పరిశోధనా అనుభవం కలిగి ఉండి కామర్స్ అండ్ బిజినెస్ మేనేజ్‌మెంట్ కళాశాల డీన్‌గా, బోర్డ్ ఆఫ్ స్టడీస్ చైర్మన్‌గా, సెల్ఫ్ ఫైనాన్స్ కోర్సుల డైరెక్టర్‌గా, మూడు సార్లు యూనివర్సిటీ బడ్జెట్ కమిటీ చైర్మన్‌గా ఉండి బడ్జెట్‌ను కూడా ప్రవేశపెట్టే బాధ్యతలను సమర్ధవంతంగా నిర్వర్తించారు. ఐసెట్ 2018ను సమర్ధవంతంగా నిర్వహించేందుకు తనవంతు కృషిచేస్తానని ఈ సందర్భంగా సుబ్రహ్మణ్యశర్మ తెలిపారు.

ఆరుగురికి ఎస్సైలుగా పదోన్నతి



సీపీ సుధీర్‌బాబును కలిసిన పదోన్నతి పొందిన ఎస్సైలు

వరంగల్ క్రైం: వరంగల్ కమిషనరేట్ పరిధిలో ఏఎస్సైలుగా పనిచేస్తున్న ఆరుగురికి ఎస్సైలుగా పదోన్నతి కల్పిస్తూ వరంగల్ పోలీస్ కమిషనర్ జి.సుధీర్‌బాబు ఉత్తర్వులు జారీ చేశారు. సబ్ ఇన్‌స్పెక్టర్లుగా పదోన్నతి పొందిన వారిలో ఎస్.కుమారస్వామి, కె.ఎల్లయ్య, ఎం.మల్లారెడ్డి, ఎం.ఆరవిందచారి, బి.కవిరాజు, ఎ.కట్టమల్లు ఉన్నారు. పదోన్నతి పొందిన అధికారులు బుధవారం వరంగల్ పోలీసు కమిషనర్ జి.సుధీర్‌బాబును మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో క్రైమ్స్ అడిషన్ డీసీపీ అశోక్‌కుమార్, పోలీస్ అధికారుల సంఘం అధ్యక్షుడు అశోక్‌కుమార్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

పుత్ర కామేష్టి యాగం పూర్తి



యాగంలో పాల్గొన్న దంపతులు



యాగం చేయిస్తున్న ఆచార్య సత్యవీర్ స్వామిజీ, పక్కన యోగా సిద్ధిరాములు

నర్సాపూర్: మెదక్ జిల్లా నర్సాపూర్‌లోని సువిజ్ఞాన ఆశ్రమంలో బుధవారం వ్యవస్థాపకులు ఆచార్య సత్యవీర్‌స్వామీజీ ఆధ్వర్యంలో పుత్ర కామేష్టి యాగం నిర్వహించారు. పుష్యమాసంలో పుష్యమీ నక్షత్రం నాడు ఈ యాగం చేస్తే, యాగంలో వాడే ఔషధాలు మంచి ఫలితాలను ఇస్తాయని ఆయన పేర్కొన్నారు. అందుకే ఈ రోజు యాగం చేశామన్నారు. ఇందులో 45 మంది దంపతులు పాల్గొన్నారని చెప్పారు. ఇతర వివరాలకు 9248828666లో సంప్రదించవచ్చని సూచించారు. యాగం మళ్లీ ఈ నెల 31న జరుగుతుందన్నారు.

వంద శాతం ఫలితాలపై దృష్టి

- టెన్త్ పరీక్షల సన్నద్ధతపై నేడు కలెక్టరేట్‌లో సమీక్ష
- సమ్మేటివ్–1 పరీక్షల ఫలితాలపై కూడా..

విద్యారణ్యపురి: ఈ ఏడాది మార్చి 15వ తేదీ నుంచి టెన్త్ వార్షిక పరీక్షలు జరగనున్నాయి. ఈనేపథ్యంలో అర్బన్ జిల్లాలో ప్రభుత్వ యాజమాన్యాల పరిధిలోని ప్రభుత్వ, జిల్లాపరిషత్, సాంఘిక, గిరిజన సంక్షేమ గురుకులాలు, కేజీబీవీలు, ఎయిడెడ్, మోడల్ స్కూళ్లలోని టెన్త్ విద్యార్థులు వందశాతం ఫలితాల సాధించేలా సన్నద్ధం చేసేలా హెచ్‌ఎంలతో సమావేశాన్ని నేడు మధ్యాహ్నం 2 గంటలకు కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్‌లో నిర్వహించనున్నారు. డీఈఓ నారాయణరెడ్డి, డీసీఈబీ సెక్రటరీ రమేష్‌బాబు, పలువురు హెచ్‌ఎంలతో కలెక్టర్ అమ్రపాలి సమీక్షించనున్నారు. అంతేకాకుండా ఈఏడాది అక్టోబర్‌లో 23వ తేదీ నుంచి 28 వరకు సమ్మేటివ్–1 పరీక్షలు జరిగాయి. పలు ఉన్నత పాఠశాలల వారీగా టెన్త్ విద్యార్థులు ఫలితాలు ఎలా ఉన్నాయో పరిశీలించి సమీక్షించనున్నారు. మార్చిలో జరిగే పరీక్షల ఫలితాల్లో జిల్లాలో అన్ని స్కూళ్ల వంద శాతం ఫలితాలు సాధించాలనే లక్ష్యాన్ని నిర్దేశించనున్నారు. అంతేకాకుండా ఎక్కువ మంది విద్యార్థులు 10/10 జీపీఏ సాధించేందుకు పలు అంశాలను కలెక్టర్ దిశానిర్దేశం చేయనున్నారు.



డీఈఓ కార్యాలయం

80 శాతం మంది ఇంగ్లిష్ మీడియమే..

అర్బన్ జిల్లాలో ఈ ఏడాది మార్చిలో జరగనున్న టెన్త్ పరీక్షల్లో ప్రభుత్వ, ప్రైవేట్, గురుకులాలు, కేజీబీవీలు, మోడల్ స్కూళ్లు కలిపి 16,502 మంది విద్యార్థులు టెన్త్ పరీక్షలు రాయనున్నారు. అందులో 13,607 మంది(80 శాతం) ఇంగ్లిష్ మీడియం విద్యార్థులే ఉన్నారు. 2,782 మంది తెలుగు మీడియం, ఉర్దూ మీడియం విద్యార్థులు 113 మంది ఉన్నారు.

220 మంది విద్యార్థులకు శిక్షణ?

జిల్లాలో టెన్త్‌క్లాస్‌లో కేవలం పదిలోపు విద్యార్థుల సంఖ్య ఉన్న ఉన్నత ప్రభుత్వ, జిల్లా పరిషత్ పాఠశాలలు 29 ఉన్నాయి. అందులో ఇంగ్లిష్ మీడియం స్కూళ్లు 5, తెలుగు మీడియం స్కూళ్లు 24 ఉన్నాయి. అందులో మొత్తంగా 220 మంది విద్యార్థులున్నారు. వీరికి ఒక చోట ప్రత్యేకంగా హాస్టల్ వసతి ఏర్పాటు చేసి టెన్త్ పరీక్షలకు సన్నద్ధం చేయాలనే యోచనలో డీఈఓ నారాయణరెడ్డి ఉన్నారు.

ప్రత్యేక రెసిడెన్షియల్ శిక్షణ ఉంటుందా?

కొన్ని సంవత్సరాలుగా ప్రభుత్వ, జిల్లా పరిషత్ టెన్త్ విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ వహించేందుకు ప్రతిభ గల విద్యార్థులను గుర్తించి వారికి రెసిడెన్షియల్ మోడ్‌లో శిక్షణ ఇచ్చేవారు. ఈ ఏడాది కూడా పరీక్షలకు నెల రోజుల ముందు ఇలా శిక్షణ ఇస్తారా అన్న అంశంపై నేటి సమీక్షలో చర్చించే అవకాశం ఉండొచ్చని భావిస్తున్నారు. 10/10 జీపీఏ సాధించే దిశగా సబ్జెక్ట్ ఎక్స్‌పర్ట్స్‌తో ప్రత్యేక శిక్షణ బోధన చేయిస్తారా లేదా అనేది వేచి చూడాల్సిందే.

భక్తులకు ఇబ్బంది కలగనివ్వొద్దు..

- కొత్తకొండ జాతరకు కట్టుదిట్టమైన భద్రత
- కాజీపేట ఏసీపీ సత్యనారాయణ


వివరాలను పరిశీలిస్తున్న ఏసీపీ

భీమదేవరపల్లి: కొత్తకొండ జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా కట్టుదిట్టమైన చర్యలు చేపడుతున్నట్లు కాజీపేట ఏసీపీ సత్యనారాయణ తెలిపారు. భీమదేవరపల్లి మండలం కొత్తకొండ వీరభద్రస్వామి దేవస్థానాన్ని ఏసీపీ బుధవారం సందర్శించారు. ఈసందర్భంగా ఆయన జాతర ప్రాంగణాన్ని ఆలయ కమిటీ చైర్మన్ మార్పాటి మహేందర్‌రెడ్డి, ఎంపీపీ సంగ సంపత్‌తో కలిసి పరిశీలించారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ వీరభద్రస్వామి బ్రహ్మోత్సవాల్లో ప్రధానంగా 14, 15, 16 తేదీల్లో భక్తులు పెద్ద సంఖ్యలో హాజరుకానున్న నేపథ్యంలో మూడు రోజుల పాటు భారీగా పోలీస్ బందోబస్తును ఏర్పాటు చేస్తామన్నారు. 20 సీసీ కెమెరాలతో పాటుగా ఆరు చోట్ల చెక్ పోస్టులను ఏర్పాటు చేస్తున్నామన్నారు. కేవలం వీవీపీలకు సంబంధించిన వాహనాలను మాత్రమే ఆలయ ప్రాంగాణంలోకి అనుమతిస్తామని, భక్తులు సహకరించాలని కోరారు. ఈనెల 13వ తేదీ నుంచి జాతర ప్రాంగణంలో పోలీస్ కంట్రోల్ రూం ఏర్పాటు చేయనున్నట్లు ఆయన పేర్కొన్నారు. జాతరలో భక్తులకు ఇబ్బంది కలిగించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ఆయన వెంట హసన్‌పర్తి సీఐ పుల్యాల కిషన్, ములుగునూర్, ఎల్కతుర్తి, వేలేరు ఎస్సైలు డ్యాగల రమేష్, టీవీఆర్ సూరి, వీరభద్రరావు తదితరులు ఉన్నారు.

స్వచ్ఛ సర్వేక్షణ్‌పై అవగాహనకు 5కే రన్

జెండా ఊపి ప్రారంభించిన కలెక్టర్ అమ్రపాలి


జెండా ఊపి 5కే రన్‌ను ప్రారంభిస్తున్న కలెక్టర్ అమ్రపాలి

కాజీపేట అర్బన్: స్వచ్ఛ సర్వేక్షణ్‌పై ప్రజలకు అవగాహన కల్పించేందుకుగాను బుధవారం నిట్ కళాశాల నుంచి పబ్లిక్ గార్డెన్ వరకు 5కె రన్ నిర్వహించారు. వరంగల్ మహానగర సంస్థ ఆరోగ్య విభాగం, ఎన్‌ఎస్ఎస్ సంయుక్తంగా నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వరంగల్ అర్బన్ కలెక్టర్ అమ్రపాలి హాజరై జెండా ఊపి 5కె రన్‌ను ప్రారంభించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. స్వచ్ఛ సర్వేక్షణ్‌లో భాగంగా నగర ప్రజలు భాగస్వామ్యంతో ప్రతి కాలనీని శుభ్రంగా ఉంచుకునేందుకు కృషి చేయాలని తెలిపారు. స్వచ్ఛ సర్వేక్షణ్ యాప్‌ను స్మార్ట్‌ఫోన్‌లో డౌన్‌లోడ్ చేసుకుని నగరాన్ని శుభ్రంగా మార్చేందుకు 24 గంటల్లో పారిశుద్ధ్య సమస్యలను పరిష్కరించేదుకు ఫొటోలను పంపించాలని సూచించారు. అదేవిధంగా పారిశుద్ధ్య సమస్యల పరిష్కారానికి టోల్ ఫ్రీ నంబర్ 1969ను ఉపయోగించాలని పిలుపునిచ్చారు. 5కె రన్‌లో పాల్గొన్న పలు పాఠశాలల విద్యార్థులకు బహుమతులను అందించారు. నగర అదనపు కమిషనర్ నాగేశ్వర్‌రావు, మున్సిపల్ ఆరోగ్య అధికారి రాజారెడ్డి, లక్ష్మారెడ్డి, లింగమూర్తి, సమాచార పౌర సంబంధాల శాఖ ఉప సంచాలకులు డీఎస్.జగన్ తదితరులు పాల్గొన్నారు.

ఆటోడ్రైవర్లపై నాన్‌పార్కింగ్ రైల్వే కేసులు

కాజీపేట రూరల్: కాజీపేట రైల్వే ప్రొటెక్షన్ ఫోర్స్ పోలీసులు బుధవారం కాజీపేట జంక్షన్ ఎదుట అస్తవ్యస్తంగా ఆటోలను పార్కింగ్ చేసి ప్రయాణికులకు ఇబ్బంది కలిగించిన 29 మంది ఆటోడ్రైవర్లను అదుపులోకి తీసుకున్నట్లు ఆర్‌పీఎఫ్ ఎస్సై శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. ఆటోలను ఆర్‌పీఎఫ్ పోలీస్‌స్టేషన్‌కు తరలించి సెక్షన్ 159 ప్రకారం నాన్‌పార్కింగ్ కేసులు నమోదు చేసి కాజీపేట రైల్వే కోర్టు మెజిస్ట్రేట్ ఎదుట హాజరుపరిచినట్లు తెలిపారు. మెజిస్ట్రేట్ 29 మంది ఆటో డ్రైవర్లకు రూ.300 చొప్పున జరిమానా విధిస్తూ తీర్పు చెప్పినట్లు ఎస్సై తెలిపారు.

రైతుకు బాసటగా ఎంసీఆర్‌బీ

- యాసంగి రుణ లక్ష్యం రూ.100 కోట్లు
- రూ.3 కోట్ల విలువైన ఎరువులు సిద్ధం

భీమదేవరపల్లి: యాసంగిలో రైతులకు పెట్టుబడుల కోసం ముల్కనూర్ సహకార గ్రామీణ బ్యాంక్ రూ.100 కోట్ల రుణాలు ఇచ్చేందుకు సిద్ధమైంది. రైతులకు సరిపడా విత్తనాలు, ఎరువులు పలు గ్రామాల్లోని గోదాముల్లో నిల్వ చేసింది. ఖరీఫ్‌లో సైతం 6,008 మంది రైతులకు రూ.100 కోట్ల రుణాలిచ్చిన బ్యాంక్ ఇప్పటి వరకు రూ.60 కోట్ల మేర రికవరీ సైతం చేసింది. మండలంలోని ముల్కనూర్ సహకార గ్రామీణ బ్యాంక్ 7,400 మంది రైతులతో రూ.13 కోట్ల వాటా ధనంతో 127 మంది ఉద్యోగులను కలిగి రూ.300 కోట్లతో ఆర్థిక లావాదేవీలు సాగిస్తూ లాభాల బాటలో పయనిస్తోంది. ఖరీఫ్‌లో రైతులు ఉత్పత్తులు చేసిన వరి, పత్తిని కొనుగోలు చేసింది. రూ.21.19 కోట్ల వ్యయంతో 47 వేల క్వింటాళ్ల పత్తిని, 57 వేల క్వింటాళ్ల బీపీటీ వరి ధాన్యం, 40 వేల క్వింటాళ్ల ఆర్ఎన్నార్, 10 వేల క్వింటాళ్ల జైశ్రీరాం వరి ధాన్యాన్ని కొనుగోలు చేసినట్లు బ్యాంక్ జనరల్ మేనేజర్ మార్పాటి రాంరెడ్డి తెలిపారు. కాగా 2016–17 సంవత్సరానికిగాను 2.11 కోట్ల మిత్తి మాఫీ వచ్చిందని జీఎం తెలిపారు. కాగా రబీలో రూ.3 కోట్ల విలువైన 41 వేల వివిధ రకాలైన ఎరువుల బస్తాలు 18 గ్రామాల్లోని గోదాముల్లో నిల్వ ఉంచినట్లు తెలిపారు. ఇదిలా ఉండగా యాసంగి సీజన్ కోసం స్వల్ప, మధ్య, దీర్ఘకాలిక రుణాలు అందించనున్నారు.


ముల్కనూర్ సహకార గ్రామీణ బ్యాంక్

నెలాఖరులోగా ఖరీఫ్ రుణాలు చెల్లించాలి

ఖరీఫ్‌లో రూ.100 కోట్ల రుణాలు రైతులకు అందించాం. ఇప్పటి వరకు రూ.60 కోట్ల రుణాలు తిరిగి చెల్లించారు. మిగతా రూ.40 కోట్లు సైతం రైతులు ఈ నెలాఖరులోగా చెల్లించినట్లయితే తిరిగి యాసంగి పెట్టుబడులకు రుణాలు అందిస్తాం.

– మార్పాటి రాంరెడ్డి, జీఎం

విశ్వనాథరావు మృతి బాధాకరం

- రాష్ట్ర ఆర్థికశాఖ మంత్రి ఈటల రాజేందర్

కాజీపేట: రాజకీయ పార్టీలకతీతంగా పేద ప్రజలతో మమేకమై ప్రజావైద్యుడిగా పేరొందిన డాక్టర్ విశ్వనాథరావు మృతి బాధాకరమని రాష్ట్ర ఆర్థికశాఖ మంత్రి ఈటల రాజేందర్ అన్నారు. బుధవారం రాత్రి కాజీపేటలోని డాక్టర్ విశ్వనాథరావు స్వగృహంలో అతడి కుటుంబ సభ్యులను కరీంనగర్ ఎంపీ వినోద్‌కుమార్‌తో కలిసి వచ్చి పరామర్శించారు. విశ్వనాథరావు సోదరుడు, రాజ్యసభ సభ్యుడు కెప్టెన్ లక్ష్మీకాంతారావును కలిసి సానుభూతిని వ్యక్తంచేశారు. డాక్టర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వారితో పాటు సీపీ సుధీర్‌బాబు, ఎమ్మెల్యే దాస్యం వినయ్‌భాస్కర్, కుడా చైర్మన్ మర్రి యాదవరెడ్డి, కె.వాసుదేవారెడ్డి, నాగుర్ల వెంకటేశ్వర్‌రావు, కర్ర శ్రీహరి, హుజురాబాద్ నగర పంచాయతీ చైర్మన్ విజయ్‌కుమార్, కృష్ణ, మర్యాల కృష్ణ, ఎంపీపీలు, జెడ్పీటీసీ సభ్యులు పాల్గొన్నారు.


లక్ష్మీకాంతారావును పరామర్శిస్తున్న మంత్రి ఈటల, ఎంపీ వినోద్

రేపు లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో 101 సేవా కార్యక్రమాలు

హన్మకొండ చౌరస్తా: లయన్స్‌క్లబ్ వంద సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఈనెల 5వ తేదీన ఒకే రోజు 101 సేవా కార్యక్రమాలు చేపడుతున్నట్లు లయన్స్ డాక్టర్ తాళ్ల రవి తెలిపారు. హన్మకొండలోని ప్రెస్‌క్లబ్‌లో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గిన్నిస్‌బుక్ ఆఫ్ రికార్డ్స్ లక్ష్యంగా ప్రజలకు ఉపయోగపడేలా సేవా కార్యక్రమాలను లయన్స్‌క్లబ్ ఆఫ్ వరంగల్ స్పోర్ట్స్ రూపొందించినట్లు తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలు, అనాథ ఆశ్రమాలు, వికలాంగులు, ఒంటరి మహిళలకు లబ్ధిచేకూరేలా కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో పొన్నంటి రాజేశ్, చంద్రమోహన్, రంగయ్య, బాలపూర్ణచందర్, వంగరి వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

గురువారం | జనవరి | 4 | 2018 సాక్షి

వ్యవసాయ రంగంలో అధికోత్పత్తి సాధించడం ఒకటే కాదు.. ఉత్పాదక వ్యయాన్ని తగ్గించడం కూడా అత్యంత కీలకమైన అంశం. పర్యావరణ సమతుల్యాన్ని కాపాడుతూనే ఉత్పాదక వ్యయాన్ని తగ్గించుకోవాలి. అప్పడే సుస్థిర వ్యవసాయానికి బాటలు పడుతాయి. మరి ఈ లక్ష్యాన్ని సాధించాలంటే పంటలకు ప్రధాన అవసరాలైన నీరు, ఎరువులను సమర్థవంతంగా అందించాల్సి ఉంటుంది. నీటి యాజమాన్యంలో సూక్ష్మ సేద్యం విప్లవాత్మక శకానికి నాంది పలికింది. డ్రిప్, మైక్రో స్ప్రింక్లర్లు, మైక్రో జెట్స్ ద్వారా సూక్ష్మ పద్ధతిలో నూటికి నూరుపాళ్లు నీటి పొదుపు చేయొచ్చు. సూక్ష్మసేద్యానికి కొద్దిపాటి మార్పులతో నీటిని, ఎరువులను సమపాళ్లలో అందించేందుకు కూడా ఉపయోగించవచ్చు. దీనినే ఫర్టిగేషన్ అంటారు. ఫర్టిగేషన్ అనేది ఎరువులను మొక్కలకు అందించే మంచి సామర్థ్యం గల పద్ధతి.

- చెన్నారావుపేట(నర్సంపేట)

ఫర్టిలైజర్, వెంచూరి ట్యాంకు గురించి వివరిస్తున్న ఉద్యానశాఖ అధికారిని సుహాసిని



సుస్థిర సాగుకు సుగమం

ఎరువులు, నీటిని సమపాళ్లలో అందించడమే ఫర్టిగేషన్

- సబ్సిడీపై అందిస్తున్న ప్రభుత్వం
- పలు సూచనలు చేస్తున్న వ్యవసాయాధికారులు



రైతులకు మేలు

ఫర్టిగేషన్ పద్ధతి ద్వారా నీరు, ఎరువులను రెండింటిని మొక్కకు ఒకేసారి తగినంత సమపాళ్లలో అందించవచ్చు. దీని ద్వారా రైతులు అధిక దిగుబడి పొందవచ్చు. సబ్సిడీలో రైతులకు ఫర్టిగేషన్ పరికరాలు అందుబాటులో ఉన్నాయి.

- లింగాల సుహాసిని,
డివిజన్ ఉద్యానవనశాఖాధికారి

ప్రయోజనాలివే..

నీటి ద్వారా వేసిన ఎరువులు నేరుగా మొక్క వేర్లకు అందడం వల్ల మొక్కలు అధిక ఉత్పత్తిని ఇస్తాయి. నాణ్యత అధికంగా ఉంటుంది.

- ఎరువులను చిన్న చిన్న మోతాదులో ఎక్కువసార్లు ఇవ్వడం వల్ల మొక్కల పెరుగుదల రేటు అధికమవుతుంది. సమయం, కూలీల ఖర్చు ఆదా అవుతుంది.
- తగిన సమయంలో తక్కువ మోతాదులో ప్రతీసారి మొక్కల వేర్ల దగ్గర పోషకాలు అందించడం వలన ఎరువులు వినియోగ సామర్థ్యం పెరగడమే కాకుండా, వేసిన ఎరువుల భూమిలోపలి పొరలలోకి ఇంకి పోకుండా ఉంటాయి.
- ఎరువులు వేయడానికి సాధారణ పద్ధతి కంటే మూడో వంతు మాత్రమే ఖర్చు అవుతుంది.
- ఫర్టిగేషన్ వల్ల పంట దిగుబడి 25–30 శాతం పెరుగుతుంది. ఎరువుల వినియోగ సామర్థ్యం ఎక్కువగా ఉండటం వల్ల ఎరువులకు అయ్యే ఖర్చును 25–30 శాతం వరకు ఆదా చేయవచ్చు.
- ఈ పద్ధతి వలన మొక్కల వేర్లకు ఎలాంటి హాని జరగదు.
- అన్ని వాతావరణ పరిస్థితుల్లో, ఎగుడు దిగుడు నేలల్లో కూడా ఈ పద్ధతిని ఉపయోగించవచ్చును. వాతావరణ కాలుష్యం, నేల కాలుష్యాలను తగ్గించవచ్చు.
- ఎరువులను తాకుట, కలుపుట, కరిగించుటలో ఉండే ఇబ్బందుల నుంచి బయటపడొచ్చు.
- ఫర్టిగేషన్ పద్ధతి వల్ల ప్రజలకు, పక్క పొలంలో వేసిన పంటలకు రసాయనిక ఎరువుల తాకిడి ఉండదు.
- స్థూల, సూక్ష్మ ధాతువులను ఒకేసారి సాగునీటితో మొక్కలకు అందించవచ్చు.
- ఆమ్లగుణం కలిగిన ఎరువులను ఉపయోగించడం వల్ల డ్రిప్పర్లలో కరుగని ఎరువులు పేరుకుపోకుండా చేసి వాటిని శుభ్రపరుస్తాయి.

అనువైన పంటలు

పండ్ల మొక్కలు: ద్రాక్ష అరటి, దానిమ్మ, నిమ్మ, బత్తాయి. మామిడి, సీతాఫలం, సపోట, జామ, అనాస, బొప్పాయి, ఉసిరి, లిచ్చి, పుచ్చకాయ స్ట్రాబెర్రి.
కూరగాయలు: టమాట, మిరప, క్యాప్సికమ్, క్యాబేజీ, క్యాలీఫ్లవర్, ఉల్లి, బెండి, వంకాయ, సొరకాయ, బీరకాయ, బఠాణీ, పాలకూర.
పూలమొక్కలు: బంతి, చామంతి, మల్లె, రోజా, జర్బెనా, కార్నేషన్, అంతురియం, ఢాలియం.
సుగంధద్రవ్య మొక్కలు: పసుపు, లవంగం, పుదీన.
వాణిజ్యపంటలు: కొబ్బరి, జీడిమామిడి, తేయాకు.
ఫారెస్ట్ మొక్కలు: టేకు, వెదురు
నూనె మొక్కలు: వేరుశనగ, ఆయిల్ ఫామ్, పొద్దుతిరుగుడు

అరటిలో ఫర్టిలేషన్ షెడ్యూల్ డ్రిప్ పద్ధతిలో ఎరువులను ఇవ్వడం వలన ఎరువుల వినియోగ సామర్థ్యం పెరగడమే కాకుండా 40–50 శాతం నీటి వినియోగం తగ్గుతుంది.

ఫర్టిగేషన్‌కు అనుకూలమైన ఎరువులు	ఎన్-పీ-కే (నైట్రోజన్-పాస్పరస్-పొటాషియం)
యూరియా	46–0–0
అమ్మోనియం నైట్రేట్	34–0–0
అమ్మోనియం సల్ఫేట్	21–0–0
కాల్షియం నైట్రేట్	16–0–0
మెగ్నీషియం నైట్రేట్	11–0–0
యూరియా అమ్మోనియం నైట్రేట్	32–0–0
పొటాషియం నైట్రేట్	13–0–46
మోనో అమ్మోనియం పాస్పేట్	12–61–0
పొటాషియం క్లోరైడ్	0–0–25
పొటాషియం సల్ఫేట్	0–0–50
పొటాషియం థయో సల్ఫేట్	0–0–25
మోనో పొటాషియం పాస్ఫేట్	0–52–34
పాస్పారిక్ ఆమ్లం	0–25–0
పాలీఫీడ్	19–19–19
పాలీఫీడ్	20–20–20
మల్టీ	13–0–45

మొక్క నాటిన తర్వాత	ఎరువులు	ఎకరానికి/కిలో
0–45 రోజులు	19–19–19	2.2 కిలోలు
	13–0–46	1.77 కిలోలు
	యూరియా	0.88 కిలోలు
91–135 రోజులు	0–52–34	0.88 కిలోలు
	13–0–46	2.66 కిలోలు
	యూరియా	1.11 కిలోలు
136–180 రోజులు	13–0–46	3.11 కిలోలు
	యూరియా	0.88 కిలోలు
181–226 రోజులు	13–0–46	3.11 కిలోలు
	యూరియా	2.22 కిలోలు
227–270 రోజులు	13–0–46	2.66 కిలోలు
271–300 రోజులు	13–0–46	2.66 కిలోలు

ఫర్టిగేషన్‌తో సాగు చేస్తున్న అరటితోట




సబ్సిడీ వివరాలు..

సబ్సిడీపై రైతులకు డ్రిప్ అందించడం జరుగుతుంది.. డ్రిప్‌తో పాటు ఫర్టిగేషన్ కూడా ఇస్తున్నారు. ఎస్సీ, ఎస్టీలు రూ. 14,744, బీసీలు రూ. 25,713, ఓసీలు(5 ఎకరాలకు పైగా ఉన్నవారు మాత్రమే)రూ.36,682 చెల్లించాల్సి ఉంది. కావాల్సిన వారు ఉద్యానశాఖ అధికారులను సంప్రదించొచ్చు.

కలుపకూడని ఎరువుల పట్టిక

- కాల్షియం నైట్రేట్‌ను అమ్మోనియం నైట్రేట్‌తో కలుపకూడదు
- కాల్షియం నైట్రేట్‌తో పొటాషియం సల్ఫేట్ కలుపకూడదు.
- కాల్షియం నైట్రేట్ అమ్మోనియం పాస్పేట్‌తో కలపొద్దు.
- కాల్షియం నైట్రేట్‌తో ఐరన్/జింక్/కాపర్/ మాంగనీస్–సల్ఫేట్స్ కలుపొద్దు.
- కాల్షియం నైట్రేట్‌తో మాంగనీస్ సల్ఫేట్ వ్యతిరేకం
- కాల్షియం నైట్రేట్‌తో పాస్పారిక్ ఆమ్లం సరికాదు
- అమ్మోనియం పాస్పేట్‌తో సల్ఫేట్ ఆఫ్ ఐరన్, జింక్ కాపర్, మాంగనీస్ కలుపొద్దు.
- అమ్మోనియం పాస్పేట్ తో మెగ్నిషియం సల్ఫేట్ కలుపొద్దు.
- కాల్షియం నైట్రేట్‌తో మెగ్నిషియం సల్ఫేట్ వ్యతిరేకం.

ఫర్టిగేషన్‌తో సాగు చేస్తున్న పుచ్చ తోట




మది నిండా భక్తి భావనలు.. సంప్రదాయ పూజలు, మహిమ గల తల్లులు..పులకరించే ప్రకృతి సోయగం..పరవశించే భక్తజన ప్రవాహం.. పొర్లు దండాల కోలాహలం..శివసత్తుల పూనకాలు.. పసుపు..కుంకుమలే అమ్మల ప్రతిరూపాలు.. ఇదండీ మేడారం ప్రత్యేకత.. కోరిన కోర్కెలు తీర్చే తల్లులను దర్శించుకునేందుకు రెండేళ్లకోసారి భక్త కోటి జనం తరలివచ్చే ఈ వేడుకలను చూసేందుకు ఒళ్లంతా కళ్లు చేసుకోవాల్సిందే. అతిపెద్ద గిరిజన జాతరగా మేడారం వర్ధిల్లుతోంది. ప్రకృతి ఒడిలో వెలిసిన గ్రామం మేడారం. ఇక్కడ సమ్మక్క-సారలమ్మలను దర్శించుకున్న భక్తులకు సకల సౌభాగ్యాలు కలుగుతాయని నమ్మకం. చిలుకలగుట్ట సమ్మక్క, కన్నెపల్లి సారలమ్మ, జంపన్నవాగు, జువ్విచెట్టు, పసుపు, కుంకుమల విశిష్టతపై మహాజాతర సందర్భంగా భక్తులకు 'సాక్షి' అందిస్తున్న ప్రత్యేక కథనం

- ఎస్‌ఎస్ తాడ్వాయి

- భక్తుల కొంగు బంగారం అమ్మవార్లు
- సంపెంగ వాగే జంపన్న వాగు
- పొంగిపొర్లుతున్న భక్తిభావం

మేడారంలో వనదేవతల గద్దెల ప్రాంగణం(ఫైల్)





పసుపు,కుంకుమలే ప్రతిరూపాలు

కన్నెపల్లి సారలమ్మ..


సమ్మక్క కూతురు సారలమ్మ గుడి కన్నెపల్లిలో ఉంది. ఇది మేడారానికి మూడు కిలోమీటర్ల దూరంలో ఉంది. ఈ గ్రామస్తులు సారలమ్మను ఇంటి ఆడబిడ్డగా భావిస్తారు. సంతానం కోసం మహిళలు తడిబట్టలతో స్నానం చేసి గుడి ముందు వరం పడతారు. జాతర సమయంలో సారలమ్మను గద్దెపైకి తీసుకెళ్లేటప్పుడు వీరిని దాటుకుంటూ వెళ్తారు. ఇలా చేస్తే సంతాన భాగ్యంతోపాటు దుష్టశక్తుల నుంచి రక్షణ ఉంటుందని భక్తుల నమ్మకం.


సారలమ్మ గద్దె


సమ్మక్క గద్దె

చిలుకలగుట్ట సమ్మక్క..

ఈశాన్య దశలోని చిలుకలగుట్టపై సమ్మక్క తల్లి కొలువుదీరింది. మేడారాన్ని రాజధానిగా చేసుకుని పాలన సాగించిన పగిడిద్దరాజు భార్యే సమ్మక్క. కాకతీయ సేనలను గడగడలాడించిన ధీశాలి. ఆమెను ఎదుర్కోలేని సేనలు దొంగచాటున వెన్నులో బల్లెం దించాయి. దీంతో యుద్ధ రంగం నుంచి చిలుకలగుట్టపై వెళ్లిన సమ్మక్క అంతర్ధానమైంది. ఆ తర్వాత కుంకుమ భరిణె రూపంలో భక్తులకు రెండేళ్లకోసారి దర్శనమిస్తోంది. మేడారంలో సమ్మక్క గుడి ఉంది. పూజారులు తల్లి పూజా సామగ్రిని ఈ గుడిలో భద్రపరుస్తారు.



పగిడిద్దరాజు

సమ్మక్క భర్త పగిడిద్దరాజు కాకతీయ సేనలను ఎదురించిన ధీరుడు. ఆయన ఆలయం కొత్తగూడ మండలం పూనుగొండలో ఉంది. ఇది మేడారానికి 40 కిలోమీటర్ల దూరంలో ఉంది. సమ్మక్క గద్దెకు చేరడానికి ముందే పగిడిద్దరాజును ఇక్కడికి తీసుకొస్తారు. జువ్వి చెట్టుపై నాగుపాము రూపంలో దర్శనమిస్తాడని, ఎంత మంది భక్తులు వచ్చారో వీక్షిస్తుంటారని ప్రతీతి. సమ్మక్క గద్దె పక్కన ఉన్న జువ్వి చెట్టును ఎంతో మహిమగలదిగా భక్తులు చెప్పుకుంటారు. సంతాన భాగ్యం కోసం మహిళలు జువ్వి చెట్టుకు ముడుపులు కడతారు.

బండారి..

తల్లుల గద్దెలపై భక్తులు ఉంచిన పసుపు, కుంకుమలను బండారి అని పిలుస్తారు. భక్తులు తాము తెచ్చిన బండారిని గద్దెల వద్ద ఉంచి అక్కడ ఉన్న బండారిని తీసుకెళ్తారు. సమ్మక్క పసుపు, కుంకుమ ఉన్న భరిణె రూపంలో ఉండడంతో ఈ బండారిని అమ్మల ప్రతిరూపాలుగా భావిస్తారు.

సంపెంగవాగే జంపన్నవాగు..

సమ్మక్క కొడుకే జంపన్న. కాకతీయ సేనలతో జరిగిన యుద్ధంలో సంపెంగవాగు వద్ద జంపన్న వీర మరణం పొందారు. అప్పటి నుంచి దీనికి జంపన్నవాగు అని పేరు వచ్చింది. అమ్మల దర్శనానికి వచ్చిన భక్తులు ముందుగా ఇక్కడ పుణ్య స్నానాలు చేస్తారు. కన్నెపల్లి మేడారం మధ్యలో ఈ వాగుపై రెండు వంతెనలు నిర్మించారు. ప్రతీ రెండేళ్లకోసారి జరిగే జాతర సందర్భంగా లక్నవరం సరస్సు నుంచి భక్తుల పుణ్య స్నానాల కోసం నీటిని విడుదల చేస్తారు.


మేడారంలోని జంపన్నవాగు

అమ్మల వద్దకు ఆనందంగా..

మేడారం సమ్మక్క-సారలమ్మలను దర్శించుకునేందుకు బుధవారం అధిక సంఖ్యలో తరలివచ్చారు. జంపన్నవాగు బ్యాటరీ ఆఫ్ ట్యాప్స్ కింద స్నానాలు చేశారు. అనంతరం అమ్మవార్లకు పసుపు, కుంకుమ, చీరసారె, ఎత్తు బెల్లం, కానుకలు సమర్పించి పూజలు నిర్వహించారు. ఏడాదంతా తమకు శుభాలు కలగాలని మొక్కుకున్నారు. భక్తుల రద్దీ పెరగడంతో పోలీసులు మేడారంలో ట్రాఫిక్ నియంత్రణ చర్యలు చేపట్టారు. వాహనాలను మేడారం లోపలికి రాకుండా బయటకు మళ్లించారు. సీఐ బలాజీ, ఎస్సై కరుణాకర్‌రావు ఆధ్వర్యంలో బందోబస్తు నిర్వహించారు.

- ఎస్‌ఎస్‌తాడ్వాయి


భక్తులతో కిక్కిరిసిన సమ్మక్క గద్దె


వనదేవతల గద్దెల వద్ద మొక్కులు చెల్లించుకుంటున్న భక్తులు


ట్రాఫిక్‌ను పర్యవేక్షిస్తున్న సీఐ బాలాజీ


అమ్మవారి బొట్టు పెడుతున్న సారలమ్మ ప్రధాన పూజారి కాక సారయ్య


యాటకు కల్లుసారా పోస్తున్న భక్తులు


మేడారంలో కొనుగోళ్ల సందడి

ప్రజలు సుఖశాంతులతో జీవించాలి

రెండు రాష్ట్రాల బిషప్స్ కౌన్సిల్ ఆఫ్ ఇండిపెండెంట్ బిషప్ ఇన్ ఇండియా అధ్యక్షుడు బిషప్ శాంతిసాగర్

మహబూబాబాద్ రూరల్: ప్రభువైన యేసుక్రీస్తు అనుగ్రహంతో ప్రజలందరూ సుఖ శాంతులతో జీవించాలని రెండు రాష్ట్రాల బిషప్స్ కౌన్సిల్ ఆఫ్ ఇండిపెండెంట్ బిషప్ ఇన్ ఇండియా అధ్యక్షుడు బిషప్ శాంతిసాగర్ అన్నారు. మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని నర్సంపేట రోడ్‌లో గల యేసుశక్తి సహవాస దేవాలయంలో చర్చి బిషప్ డాక్టర్ ఎం.ఎడ్వర్డ్ అధ్యక్షతన రెండు రాష్ట్రాల బిషప్స్ కౌన్సిల్ సమావేశ కలయిక వేడుకను బుధవారం నిర్వహించారు. ఈసందర్భంగా బిషప్ శాంతిసాగర్ మాట్లాడుతూ.. ఇండిపెండెంట్స్ బిషప్స్ ద్వారా క్రైస్తవ సంఘాల మనుగడ అభివృద్ధి చెందుతుందన్నారు. బిషప్ డాక్టర్ ఎం.ఎడ్వర్డ్, శీబారాణి, పాస్టర్ లివింగ్‌వాటర్, శ్రీలత తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల అధికారి పర్యటన వాయిదా

హన్మకొండ అర్బన్: రాష్ట్ర ఎన్నికల అధికారి నాగిరెడ్డి బుధ, గురు, శుక్ర వారాల్లో నిర్వహించాల్సిన జిల్లా పర్యటన వాయిదా పడినట్లు డీపీఓ మహమూది తెలిపారు. ఈమేరకు రాష్ట్ర పీఆర్ శాఖనుంచి సమాచారం వచ్చిందని పేర్కొన్నారు. కాగా గురువారం ఉమ్మడి వరంగల్ పరిధిలోని ఐదు జిల్లాల కలెక్టర్లు, పోలీస్, పంచాయతీరాజ్ అధికారులతో స్థానిక సంస్థల ఎన్నికల ఏర్పాట్లపై సమీక్ష నిర్వహించాల్సి ఉంది. అయితే కలెక్టర్ల బదిలీలతో అర్బన్ కలెక్టర్ మినహా మిగతా జిల్లాలకు ఇన్‌చార్జి కలెక్టర్లు ఉన్నందున సమీక్ష వాయిదా వేసినట్లు తెలిసింది. ఇదిలా ఉండగా సమీక్షకు సంబంధించి ఇప్పటికే సమాచార సేకరణ, పుస్తకాల ముద్రణ వంటి కార్యక్రమాలు జిల్లా పంచాయతీ అధికారులు సిద్ధం చేసి ఉంచారు.

112 ఏళ్ల చరిత్రలో మొదటిసారి..

- కాజీపేట రైల్వే ఇంటర్ ఇన్‌స్టిట్యూట్ ఆధ్వర్యంలో టోర్నమెంట్స్ ప్రారంభం
- జ్యోతి ప్రజ్వలను చేసి ప్రారంభించిన డీజిల్ లోకోషెడ్ సీనియర్ డీఎంఈ ప్రదీప్‌కుమార్


జ్యోతి ప్రజ్వలన చేస్తున్న సీనియర్ డీఎంఈ ప్రదీప్‌కుమార్

కాజీపేట రూరల్: కాజీపేట జంక్షన్‌లోని రైల్వే ఇంటర్ ఇన్‌స్టిట్యూట్ ఆధ్వర్యంలో 112 ఏళ్ల చరిత్రలో మొట్టమొదటిసారి ఇంటర్ రైల్వే ఇన్‌స్టిట్యూట్ టోర్నమెంట్స్ ఓపెన్ టు ఆల్ డీఆర్‌ఎం ట్రోఫీ-18 పోటీలు ప్రారంభమయ్యాయి. ఈ టోర్నమెంట్స్‌ను ప్రదీప్‌కుమార్ జ్యోతి ప్రజ్వలన చేసి బిలియర్డ్స్ పోటీలను ప్రారంభించి మాట్లాడారు. కాజీపేటలో ఆల్ ఇండియా రైల్వే ఇంటర్ ఇన్‌స్టిట్యూట్ టోర్నమెంట్ జరుపుకుంటున్నందుకు చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ డీఆర్‌ఎం ట్రోఫీకి పలు రైల్వే డివిజన్ల నుంచి వచ్చిన కార్మికులు తమ ప్రతిభను కనబరచాలని అన్నారు. అనంతరం రైల్వే మజ్దూర్ యూనియన్ జోనల్ ప్రెసిడెంట్ కె.శ్రీనివాస్, డివిజన్ ప్రెసిడెంట్ కె.యాదవరెడ్డి, ఏరియా ఆఫీసర్ పూర్ణచందర్‌రావు, స్టేషన్ మేనేజర్ పి.సుధాకర్, కాజీపేట సీఐ అజయ్, చీఫ్ క్రూ కంట్రోలర్ జోసెఫ్ కుమార్ మాట్లాడారు. టోర్నమెంట్‌లో క్యారమ్స్‌కు 140 జట్లు, స్నూకర్స్‌కు 80 జట్లు, బిలియర్డ్స్‌కు 60 జట్లు వచ్చాయని ఇన్‌స్టిట్యూట్ సెక్రటరీ సుదర్శన్ తెలిపారు. రైల్వే సీసీఎస్ డైరెక్టర్ పి.వేదప్రకాష్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఇన్‌స్టిట్యూట్ ట్రెజరర్ ఎం.రాజయ్య, పి.రాజు, అనిల్, జానీ కార్మికులు పాల్గొన్నారు.

12 వరకు పోటీలు..

ఈనెల 12వ తేదీ వరకు జరిగే ఈ టోర్నమెంట్స్‌లో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, మహారాష్ట్ర, చెన్నై, కర్ణాటక, ముంబై రాష్ట్రాల్లోని సికింద్రాబాద్, హైదరాబాద్, గుంతకల్, గుంటూరు, హుబ్లీ, పూణె, ముంబై, బుసావల్ రైల్వే డివిజన్ల నుంచి సుమారు 500 మంది రైల్వే క్రీడాకారులు కాజీపేటకు చేరుకున్నారు. ఈ టోర్నమెంట్స్‌లో క్యారమ్స్ సింగిల్స్, డబుల్స్, స్నూకర్స్, బిలియర్డ్స్ క్రీడలు నిర్వహిస్తున్నారు. టోర్నమెంట్స్‌లో పాల్గొననడానికి వచ్చిన రైల్వే కార్మికులకు రైల్వే కమ్యూనిటీ హాల్ భవనం, రైల్వేమజ్దూర్ యూనియన్ కార్యాలయం, రైల్వే ఎస్సీ, ఎస్టీ సంఘం కార్యాలయంలో బస ఏర్పాటు చేశారు. ఇదిలా ఉండగా రైల్వే ఇన్‌స్టిట్యూట్ కమిటీ ఆధ్వర్యంలో ఇన్‌స్టిట్యూట్ భవనాన్ని విద్యుత్ కాంతులతో సుందరీకరించారు.

ఖేల్

‘ఎస్సార్’లో క్రికెట్ పోటీలు ప్రారంభం

- క్రికెట్ స్టేడియం నిర్మాణానికి స్థల సేకరణ
- త్వరలో నిధుల విడుదల
- హెచ్‌సీఏ అధ్యక్షుడు జి.వివేక్


క్రికెట్ పోటీలను ప్రారంభిస్తున్న వివేక్


మాట్లాడుతున్న వరదారెడ్డి

హసన్‌పర్తి: మండలంలోని అన్నాసాగర్‌లోని ఎస్సార్ ఇంజనీరింగ్ కళాశాలలో సౌత్ ఇండియా కాలేజ్ స్థాయి చాంపియన్ టీ-20 క్రికెట్ పోటీలు బుధవారం ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమానికి వివేక్ ముఖ్య అతిథిగా హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షుడు, తెలంగాణ ప్రభుత్వం సలహాదారుడు గడ్డం వివేక్ పాల్గొని పోటీలను ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఓరుగల్లులో క్రికెట్ స్టేడియం నిర్మాణానికి స్థల సేకరణకు కృషి చేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. స్థలం సేకరించిన వెంటనే నిధులు విడుదల చేస్తామని ఆయన పేర్కొన్నారు. ప్రతిభ కనబరిచే క్రీడాకారులకు హెచ్‌సీఏ పూర్తి సహకారం అందిస్తుందన్నారు. ఎస్సార్ విద్యాసంస్థల చైర్మన్ ఎ.వరదారెడ్డి మాట్లాడుతూ.. ఎస్సార్ ఇంజనీరింగ్ కళాశాలలో ప్రతి ఏటా క్రికెట్ పోటీలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. 16ఏళ్లుగా ఎస్సార్ చాంపియన్ క్రికెట్ పోటీలు నిర్వహిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ సహకరిస్తే జాతీయస్థాయి క్రికెట్ పోటీలు కూడా నిర్వహిస్తామని ఆయన తెలిపారు. ఈసందర్భంగా అతిథులను ఘనంగా సత్కరించారు. అనంతరం టాస్ వేసి పోటీలను ప్రారంభించారు. కార్యక్రమంలో ఎస్సార్ ఇంజనీరింగ్ కళాశాల డైరెక్టర్ గురురావు, ప్రిన్సిపాల్ డాక్టర్ మహేష్, స్పోర్ట్స్ కమిటీ చైర్మన్ ప్రమోద్‌కుమార్, కో-ఆర్డినేటర్ శ్రీనివాస్, వరంగల్ క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షుడు శ్రీనివాస్, కళాశాల డీన్‌లు, వివిధ విభాగాల అధిపతులు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

కేయూ జట్టు గెలుపు..

ఎస్సార్ కళాశాలలో నిర్వహిస్తున్న సౌత్ ఇండియా క్రికెట్ చాంపియన్ టీ-20 పోటీల్లో తొలి రోజు కేయూ ఇంజనీరింగ్(వరంగల్) జట్టు సీఎంఆర్‌ఐటీ(హైదరాబాద్) జట్టుపై విజయం సాధించింది. తొలుత బ్యాటింగ్ చేసిన సీఎంఆర్‌ఐటీ జట్టు 20 ఓవర్లలో ఎనిమిది వికెట్ల నష్టానికి 135 పరుగులు సాధించింది. అనంతరం బ్యాటింగ్‌కు దిగిన కేయూ జట్టు 20 ఓవర్లలో 6 వికెట్లు కోల్పోయి 136 పరుగులు చేసి గెలుపొందింది. కేయూ జట్టులో జబాజ్ 49 బంతుల్లో 63 పరుగులు సాధించారు. మరో మ్యాచ్‌లో గీతం ఇంజనీరింగ్ కళాశాల(హైదరాబాద్) జట్టు ఎస్‌బీఐటీ(హైదరాబాద్) జట్టుపై గెలుపొందింది. మరో మ్యాచ్‌లో కేఎల్ఆర్ సీఈటీ(హైదరాబాద్) జట్టు వాగ్దేవి(వరంగల్) జట్టును ఓడించింది.

ఆర్టీసీ సేవలను విస్తరించాలి

- సమన్వయంతో జాతరను సక్సెస్ చేయాలి
- ఆర్‌ఎం సూర్యకిరణ్


ప్రతిజ్ఞ చేస్తున్న ఆర్టీసీ అధికారులు


మాట్లాడుతున్న ఆర్‌ఎం సూర్యకిరణ్

ఎస్ఎస్‌తాడ్వాయి: మేడారం జాతరలో రోడ్డు రవాణా సంస్థ సేవలను భక్తులకు విస్తరింపజేయాలని, సమన్వయంతో కలిసి పనిచేయాలని ఆర్టీసీ వరంగల్ రీజియన్ మేనేజర్ సూర్యకిరణ్ తెలిపారు. మేడారంలో బుధవారం ఆయన మాట్లాడుతూ జాతరను సవాల్‌గా తీసుకుని ఆర్టీసీలో పెద్ద, చిన్న భేదాభిప్రాయం లేకుండా సమష్టిగా కలిసి పని చేయాలన్నారు. జాతరలో ఆర్టీసీ తరుపున 11వేల మంది విధులు నిర్వర్తించనున్నట్లు తెలిపారు. జాతరలో ఆర్టీసీ సేవలపై ప్రత్యేక సమావేశానికి మేడారం వచ్చిన ఆర్టీసీ మూడు యూనియన్ల నాయకులు, సూపర్‌వైజర్లు, ఉమ్మడి జిల్లాలోని ఆర్టీసీ డిపో మేనేజర్లతో కలిసి ఆర్‌ఎం సూర్యకిరణ్ జాతరలో సమర్థవంతంగా పని చేస్తామని అమ్మవార్ల గద్దెల ప్రాంగణంలో ప్రతిజ్ఞ చేశారు. జాతరలో ఆర్టీసీ అధికారులు పోలీస్ శాఖకు సహకరించాలని ఎస్పీ భాస్కరన్ అన్నారు. ఎస్పీ మేడారం ఏర్పాట్ల పరిశీలనకు వచ్చిన సందర్భంగా గద్దెల వద్ద ఆర్టీసీ అధికారులు కలిసి మాట్లాడారు. జాతరలో పోలీసు ఆర్టీసీశాఖలు కలిసి పని చేస్తేనే జాతర సక్సెస్ అవుతుందన్నారు. జాతర విజయవంతం చేయడంలో పోలీసులు, ఆర్టీసీశాఖ సేవలే కీలకమని ఆయన పేర్కొన్నారు.

మేడారం ముచ్చట్లు

ట్రాఫిక్ నియంత్రణకు ప్రత్యేక చర్యలు


అధికారుల సూచనలు చేస్తున్న ఎస్పీ

ఎస్ఎస్‌తాడ్వాయి: మేడారం సమ్మక్క-సారలమ్మ జాతరలో భక్తుల రద్దీ, ట్రాఫిక్‌ను నియంత్రించేందుకు పోలీసుశాఖ తరుపున ప్రత్యేక చర్యలు చేపడుతున్నట్లు జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ భాస్కరన్ అన్నారు. భక్తుల రక్షణ కోసం భద్రత చర్యలు చేపట్టేందుకు సిద్ధమవుతున్నామన్నారు. బుధవారం మేడారంలో ఆయన మాట్లాడారు. జాతరలో భక్తుల రద్దీని నియంత్రణకు నూతన టెక్నాలజీని వినియోగిస్తామన్నారు. జాతర పరిసరాల్లో 150పైగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. వాహనాల ట్రాఫిక్ నియంత్రణకు పకడ్బందీగా పార్కింగ్ స్థలాల ఏర్పాటు చేస్తున్నట్లు వివరించారు.

క్యాంపులో ఏర్పాట్ల పరిశీలన..

జాతరలో పోలీసు క్యాంపు ఏర్పాట్లను ములుగు డీఎస్పీ రాఘవేందర్‌రెడ్డి, పస్రా సీఐ బాలాజీతో కలిసి జిల్లా ఎస్పీ భాస్కరన్ పరిశీలించారు. జాతరలో సీసీ కెమెరాల మానిటరింగ్ కోసం పోలీసు క్యాంపులో ఏర్పాటు చేస్తున్న కంట్రోలర్ గదిని పరిశీలించారు. అనంతరం జాతరలో విధులు నిర్వర్తించే కానిస్టేబుళ్ల కోసం తడకలతో ఏర్పాటు చేస్తున్న గదులను ఆయన పరిశీలించారు. సిబ్బందికి కల్పించనున్న వసతుల ఏర్పాట్లను డీఎస్పీని అడిగి తెలుసుకున్నారు.



'స్వచ్ఛత'పై సర్వే

రాష్ట్రంలో పర్యటించనున్న కేంద్ర బృందం

మున్సిపాలిటీల్లో స్వచ్ఛ భారత్ కింద చేపడుతున్న కార్యక్రమాల ఆధారంగా ర్యాంకులు ఇచ్చేందుకు కేంద్రం నిర్ణయించింది. మెరుగైన ర్యాంకు సాధిస్తే కేంద్రం చేపట్టిన 'స్వచ్ఛ సర్వేక్షణ్ పథకం'లో చోటు కల్పిస్తారు. జనవరి 4వ తేదీ నుంచి దేశంలోని అన్ని మున్సిపాలిటీలను కేంద్ర బృందాలు పరిశీలించి ర్యాంకులివ్వనున్నాయి. తెలంగాణలో పర్యటించనున్న బృందం 73 మున్సిపాలిటీల్లో చేపడుతున్న కార్యక్రమాలను పరిశీలించనుంది.

- వికారాబాద్ నుంచి కొలను దివాకర్‌రెడ్డి

స్వచ్ఛత సాధిస్తే నిధులు..

“స్వచ్ఛత సాధిస్తే మున్సిపాలిటీలకు దండిగా నిధులను విడుదల చేసేందుకు కేంద్రం సిద్ధమైంది. గతంలో జాతీయ స్థాయిలో గ్రేటర్ హైదరాబాద్ 18వ ర్యాంకు, వరంగల్ మున్సిపాలిటీ 33వ ర్యాంకు సాధించాయి. ఇదే విధంగా లక్షలోపు జనాభా ఉన్న మున్సిపాలిటీలను స్వచ్ఛ సర్వేక్షణకు ఎంపిక చేస్తారు. దీంతో ఆ మున్సిపాలిటీలలో పారిశుధ్య, స్వచ్ఛత పనులు, ప్లాస్టిక్ నిషేధం తదితర పనులను బట్టి ర్యాంకులను ప్రకటిస్తారు. అనంతరం నిధులను విడుదల చేస్తారు.

వచ్చేస్తోంది కేంద్ర బృందం..

గతంలో లక్ష జనాభాకుపైగా ఉన్న మున్సిపాలిటీలకే సర్వేక్షణ్ పథకాన్ని పరిమితం చేయాలని భావించారు. కానీ ప్రస్తుతం అన్ని మున్సిపాలిటీలకు అవకాశం ఇవ్వాలని నిర్ణయించారు. ఈ జనవరి నుంచి స్వచ్ఛ సర్వేక్షణ్ అమలులోకి వచ్చింది. దేశంలో మొత్తం 4,041 మున్సిపాలిటీలను కేంద్ర అధికారుల బృందం పరిశీలించనుంది. తెలంగాణలో 73 మున్సిపాలిటీలను పరిశీలించనున్న నేపథ్యంలో పారిశుధ్య పనులు జోరుగా సాగుతున్నాయి. పనితీరు మెరుగ్గా కన్పిస్తేనే స్వచ్ఛ సర్వేక్షణ్‌లో చోటు లభించనుంది.

ఊపందుకున్న పనులు..

రాష్ట్రంలోని అన్ని మున్సిపాలిటీలు పక్షం రోజులుగా స్వచ్ఛతపై ప్రత్యేక దృష్టి పెట్టాయి. చెత్త తొలగింపుతోపాటు ప్లాస్టిక్ వాడకం తగ్గించాలని సూచిస్తున్నారు. స్వచ్ఛ సర్వేక్షణ్ పోటీల్లో మొత్తం 15 అంశాలను పరిగణనలోకి తీసుకుని మార్కులను కేటాయిస్తారు. ఒక్కో మున్సిపాలిటీకి 4000 మార్కులను కేటాయించారు. 1400 మార్కులు పారిశుద్ధ్యం, 1400 మార్కులు పౌర సేవలు, 1200 మార్కులు రికార్డుల నిర్వహణకు కేటాయించారు.


కేంద్రం పర్యటించే మున్సిపాలిటీలు

గ్రేటర్ హైదరాబాద్, ఆదిలాబాద్, భూపాలపల్లి, జనగామ, కాగజ్‌నగర్, కామారెడ్డి, మహబూబాబాద్, మెదక్, వరంగల్ అర్బన్, వనపర్తి, యాదాద్రి భువనగిరి మున్సిపాలిటీలతో పాటు గద్వాల జిల్లాలో రెండు, జగిత్యాలలో నాలుగు, కరీంనగర్ జిల్లాలో మూడు, ఖమ్మం జిల్లాలో మూడు, కొత్తగూడెం జిల్లాలో నాలుగు, మంచిర్యాలలో మూడు, మహబూబ్‌నగర్ జిల్లాలో మూడు, మేడ్చల్‌లో మూడు, నిర్మల్‌లో రెండు, నాగర్‌కర్నూలు జిల్లాలో నాలుగు, నల్లగొండ జిల్లాలో మూడు, నిజామాబాద్ జిల్లాలో మూడు, పెద్దపల్లిలో రెండు, రంగారెడ్డి జిల్లాలో ఏడు, సిరిసిల్లలో రెండు, సిద్దిపేటలో నాలుగు, సంగారెడ్డిలో ఐదు, సూర్యాపేటలో మూడు, వికారాబాద్‌లో రెండు మున్సిపాలిటీలను కేంద్ర బృందం పరిశీలించనుంది.

పరిశీలించే అంశాలు..

మున్సిపాలిటీలలో తడి, పొడి చెత్త వేరు చేస్తున్నారా.., వాణిజ్య ప్రాంతాల నుంచి చెత్తను సేకరిస్తున్నారా.., చెత్త నుంచి కంపోస్టు తయారీపై అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నారా.., పాఠశాలల్లో స్వచ్ఛత కమిటీల పరిస్థితి, బహిరంగ మల, మూత్ర విసర్జన వంటి అంశాలను కేంద్ర బృందం పరిశీలిస్తుంది. పరిశుభ్రత సందేశాల ఏర్పాటు, వ్యర్థాల శుద్ధి, ప్రతి 500 మీ.లకు డస్ట్‌బిన్‌ల ఏర్పాటు, పెట్రోల్ బంకుల్లో టాయిలెట్ల ఏర్పాటు తదితర అంశాలనూ పరిగణనలోకి తీసుకుంటారు.

ఉపాధి 'కల్పన'




- ఎంప్లాయ్‌మెంట్ కార్డుపై నిరుద్యోగుల నిరాసక్తి
- యేటేటా తగ్గిపోతున్న రిజిస్ట్రేషన్ల సంఖ్య
- రెన్యూవల్ చేసుకోకపోవడంతో లక్షల్లో రిజిస్ట్రేషన్లు తొలగింపు
- ల్యాప్స్ కార్డుల పునరుద్ధరణకు ముగిసిన గడువు

ఆదిలాబాద్ నుంచి గొడిసెల కృష్ణకాంత్ గౌడ్ :


నోటిఫికేషన్లు లేవు.. కాల్ లెటర్లు రావు.. ఎంప్లాయ్‌మెంట్ కార్డుతో ప్రయోజనం లేదన్న నిరాసక్తత నిరుద్యోగుల్లో కనిపిస్తోంది. గత కొన్నేళ్లుగా ఇదే పరిస్థితి. ఈ శాఖ 'ఉత్తదే' అన్న అభిప్రాయం నిరుద్యోగుల్లో నెలకొంది. కొత్తగా రిజిస్ట్రేషన్లు చేసుకునే వారి సంఖ్య రోజురోజుకు తగ్గుతోంది. రెన్యూవల్ చేసుకోకపోవడంతో ఇప్పటివరకు లక్షల్లో రిజిస్ట్రేషన్లను తొలగించారు. ప్రభుత్వం 2000 సంవత్సరం నుంచి ల్యాప్స్ అయిన కార్డుల పునరుద్ధరణకు గత నెల 31 వరకు అవకాశం ఇచ్చింది. అయినా చాలా మంది పునరుద్ధరించుకోలేదు. మొత్తంగా ఎంప్లాయ్‌మెంట్ ఎక్స్ఛేంజ్ వ్యవస్థపై నమ్మకం సడలుతోంది.

జిల్లాకో ఉపాధి కల్పన శాఖ..

పాత జిల్లాల్లో ఒకట్రెండు ఉపాధి కల్పన శాఖ కార్యాలయాలుండేవి. జిల్లా కేంద్రంలోని ఉపాధి కల్పన శాఖ కార్యాలయంలో నిరుద్యోగుల సమాచారం నిక్షిప్తం చేసేవారు. ఏజెన్సీ, ఐటీడీఏ ప్రాంతాల్లో ఉపాధి కల్పన శాఖ కార్యాలయాలు ఇప్పటికీ పని చేస్తున్నాయి. కొత్త జిల్లాలు ఏర్పడిన తర్వాత ప్రతి జిల్లాకు ఒక కార్యాలయం ఏర్పాటు చేశారు. ప్రస్తుతం కొత్త రిజిస్ట్రేషన్లతో పాటు రెన్యూవల్స్ ప్రక్రియ జరుగుతోంది. రెండు, మూడేళ్ల కోర్సులు చేసినవారు జిల్లా శాఖలో, నాలుగేళ్లు పైబడి కోర్సులు చేసిన వారు హైదరాబాద్ ఎక్స్ఛేంజ్‌లో నమోదు చేసుకోవాలి. సింగరేణి ఉద్యోగాల నియామకాలు, వారసత్వ ఉద్యోగాలకూ ప్రభుత్వం ఎంప్లాయ్‌మెంట్ కార్డును పరిగణనలోకి తీసుకున్నట్లు అధికారులు చెబుతున్నారు. ఇతర ఉద్యోగాలకూ ఈ కార్డును ప్రామాణికంగా తీసుకుంటే తప్ప రిజిస్ట్రేషన్ల సంఖ్య పెరిగే అవకాశం లేదు.



గత మూడేళ్లుగా లాప్స్ అయిన రిజిస్ట్రేషన్లు..



నామమాత్రంగా ప్లేస్‌మెంట్లు..



ఉపాధి కల్పన శాఖ ద్వారా ఈ ఏడాది ప్రభుత్వ, ప్రైవేటు సెక్టార్లలో ప్లేస్‌మెంట్ల కోసం సెప్టెంబర్ వరకు 2107 నోటిఫికేషన్లు జారీ అయ్యాయి. ఒక్క పోస్టుకు 1:20 చొప్పున 14,081 మంది నిరుద్యోగుల జాబితాను పంపించగా 158 మందికే ఉద్యోగావకాశాలు దక్కాయి. 2016లో 888 మందికి, 2015లో 503 మందికి ఉద్యోగాలొచ్చాయి. ఇంతకు ముందు 10వ తరగతి కాగానే ఎంప్లాయ్‌మెంట్ కార్డు కోసం రిజిస్ట్రేషన్ చేసుకునేవారు. ఆ తర్వాత విద్యార్హతలు పెరిగిన కొద్దీ ఆ కార్డులో నమోదు చేసుకోవడం, ప్రతి మూడు సంవత్సరాలకు ఒకసారి గడువు ముగియక ముందే రెన్యూవల్ చేసుకోవడం జరిగేది. అప్పట్లో పలు ఉద్యోగాల నోటిఫికేషన్లు ఎంప్లాయ్‌మెంట్ శాఖ ద్వారానే వచ్చేవి. ఇప్పుడు నోటిఫికేషన్ల సమాచారం, కాల్ లెటర్లు లేకపోవడంతో పరిస్థితులు మారిపోయాయి. మెరిట్ ఆధారంగా నియామకాలు జరుగుతుండడంతో ఈ ప్రక్రియను ఎవరూ పట్టించుకోవడం లేదు.



డిప్యూటీ సీఎంను కలిసిన టీఆర్ఎస్ నాయకులు

జులైవాడ: హన్మకొండ 38వ డివిజన్ టీఆర్ఎస్ నాయకులు ఉప ముఖ్యమంత్రి కడియం శ్రీహరిని బుధవారం హన్మకొండ టీచర్స్‌కాలనీలోని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. పుష్పగుచ్ఛం అందజేసిన నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. డివిజన్ పార్టీ ఉపాధ్యక్షుడు కాసోజు నరేందర్, ప్రధాన కార్యదర్శి దేవులపల్లి నాగరాజు, కిరిడి శ్యాంసుందర్, శ్రీనివాస్‌నగర్ వాసులు ఉన్నారు.

రైతుల సమస్యలు పరిష్కరించాలి

హసన్‌పర్తి: పత్తిపంట నష్టపోయిన రైతులను ఆదుకోవాలని రైతు సమన్వయ కమిటీ మండల కోఆర్డినేటర్ అంచూరి విజయ్ కోరారు. ఈమేరకు బుధవారం భారీనీటిపారుదలశాఖ మంత్రి హరీష్‌రావును కలిశారు. మండలంలో ఈ ఏడాది పత్తి పంట పూర్తిగా దెబ్బతినడంతో పెట్టుబడులు రాలేదన్నారు. ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు.

అయ్యప్పల నిరీక్షణ..



రైల్వేగేట్: భక్తి శ్రద్ధలతో శబరికి బయలుదేరిన అయ్యప్ప స్వాములు రైళ్ల ఆలస్యంగా రావడంతో రైల్వేస్టేషన్‌లోనే నిరీక్షించాల్సిన పరిస్థితి ఏర్పడింది. మంచు కారణంగా కేరళ, రబ్బీసాగర్ రైళ్లతో పాటు కోర్బా, ఏపీ ఎక్స్‌ప్రెస్‌లు ఆలస్యంగా నడుస్తున్నాయి. దీం తో అయ్యప్పస్వాములు స్టేషన్ ప్లాట్‌ఫాం మీదనే రైళ్లకోసం ఎదురుచూశారు.

సావిత్రిబాయిపూలేకు నివాళి



కాజీపేట: సావిత్రిబాయి చిత్రపటంవద్ద నివాళులర్పిస్తున్న మహిళలు



హసన్‌పర్తి: రాంబాబును సన్మానిస్తున్న రూప్సీ



కాజీపేట అర్బన్: కడిపికొండలో..

కాజీపేట: కాజీపేట చౌరస్తాలో బుధవారం సావిత్రిబాయిపూలే జయంతిని ఘనంగా జరుపుకున్నారు. తెలంగాణ బీసీ బహుజన సంక్షేమ సంఘం మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు ఆకారపు లలిత ఆధ్వర్యంలో సావిత్రిబాయి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షురాలు బయ్యా పద్మావతి, న్యాగోని సవిత, గడప స్వర్ణలత, బోళ్ల సరోజన, గోగ సుదర్శన, కనకతార పాల్గొన్నారు.

కడిపికొండ గ్రామంలో..

కాజీపేట అర్బన్: కడిపికొండ గ్రామంలో మాజీ ఎంపీటీసీ సభ్యుడు సాధినేని సుధాకర్ ఆధ్వర్యంలో సావిత్రిబాయిపూలే జయంతిని నిర్వహించారు. ఐదులాపురం అశోకాచారి, శివాజీ, రొయ్యల రమేష్, పెసరు మహేందర్, శ్రీనివాస్, రవి, వీరమల్లు, నర్సింగరావు, శ్రీనివాసాచారి పాల్గొన్నారు. వరంగల్ నిట్ లోని ఓబీసీ ఎంప్లాయీస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రిజిస్ట్రార్ లక్ష్మారెడ్డి హాజరయ్యారు. సావిత్రిబాయిపూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అసోసియేషన్ అధ్యక్షుడు సుంకరి వేణుగోపాల్, దిలీప్‌కుమార్, రాజేంద్రప్రసాద్, ఆకుల కుమార్, సాంబయ్య, సురేష్, వెంకటేశ్వర్లు, బండి కుమారస్వామి, బొట్టు శ్రీను పాల్గొన్నారు.

హసన్‌పర్తి మండలంలో..

హసన్‌పర్తి: సావిత్రిబాయిపూలే జయంతి వేడుకలను పురస్కరించుకుని హసన్‌పర్తి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి 56వ డివిజన్ కార్పొరేటర్ నాగమల్ల రూప్సీ ముఖ్యఅతిథిగా మాట్లాడారు. . అలాగే, హసన్‌పర్తిలోని సుజాత పాఠశాల హెచ్ఎం ఆకుతోట రాంబాబును సావిత్రిబాయిబూలే అవార్డుతో సత్కరించారు. బీసీ సంక్షేమ సంఘం మండల అధ్యక్షుడు ముక్తీశ్వర్, జిల్లా ఉపాధ్యక్షుడు అనుమాండ్ల విద్యాసాగర్, హెచ్ఎం అనురాధ, హోప్ స్వచ్ఛంద సంస్థ ప్రధాన కార్యదర్శి శివకుమార్, పోరండ్ల శ్రీకాంత్, మాటేటి కుమారస్వామి పాల్గొన్నారు. వంగపహాడ్ ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయులను ఘనంగా సత్కరించారు. హెచ్ఎం వెంకటేశ్వర్‌రెడ్డి, గ్రామ విద్యాభివృద్ధి కమిటీ చైర్మన్ దోమ కుమార్ పాల్గొన్నారు. స్వేరోస్ మండల కమిటీ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు చాత్లవేణు తదితరులు పాల్గొన్నారు.

హనుమాన్‌నగర్‌లో..

భీమారం: 57వ డివిజన్ హనుమాన్‌నగర్–1కాలనీలో సావిత్రిబాయిపూలే జయంతిని ఘనంగా నిర్వహించారు. కాలనీ కమిటీ అధ్యక్షుడు మనోహర్, ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్‌రెడ్డి, చల్లా వెంకటేశ్వర్‌రెడ్డి, శంకర్‌నారాయణ, సారంగం, హేమాద్రి, రఘుపతి, వెంకన్న, సదానందం, రాంబాబు పాల్గొన్నారు.

క్యాలెండర్ ఆవిష్కరణ



క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న ఎంపీడీఓ

హసన్‌పర్తి: టీపీయూఎస్ క్యాలండర్‌ను హసన్‌పర్తి మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం ఎంపీడీఓ శ్రీవాణి ఆవిష్కరించారు. టీపీయూఎస్ జిల్లా అధ్యక్షుడు పిన్నింటి బాలాజీరావు, బోయినపల్లి రాధ, రాకేష్‌ఖన్నా, సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

సీపీఐ ఆధ్వర్యంలో..



క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న సీపీఐ నేతలు

న్యూశాయంపేట: బాలసముద్రంలోని సీపీఐ పార్టీ కార్యాలయంలో బుధవారం జిల్లా కార్యదర్శి సిరబోయిన కరుణాకర్ నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఏఐఎస్ఎఫ్ జాతీయ అధ్యక్షుడు వలీఉల్లాఖాద్రీ, బాషుమియా, వేణు, అనిల్, శ్రీనివాస్, అశోక్‌స్టాలిన్, రోహిత్, బద్రీ ఉన్నారు.

భక్తిశ్రద్ధలతో పడిపూజ

హాజరైన డిప్యూటీ మేయర్ ఖాజాసిరాజుద్దీన్



పూజల్లో పాల్గొన్న సిరాజుద్దీన్, విద్యాసాగర్ తదితరులు

హన్మకొండ చౌరస్తా: హన్మకొండ ఇందిరానగర్‌లోని 41వ డివిజన్ టీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో బుధవారం అయ్యప్ప మహాపడి పూజ జరిగింది. డిప్యూటీ మేయర్ ఖాజాసిరాజుద్దీన్ ఆధ్వర్యంలో జరిగిన ఈ పూజలు జరగగా గోపిరెడ్డి రాజు నేతృత్వంలో అయ్యప్ప మాలధారులు భక్తిశ్రద్ధలతో భజనలు చేశారు. అనంతరం మహాన్నదానం నిర్వహించారు. కార్పొరేటర్ తాడిశెట్టి విద్యాసాగర్ దేవులపల్లి ప్రదీప్, కోమాకుల ప్రశాంత్, రణధీర్ పాల్గొన్నారు.

పంచముఖ ఆంజనేయస్వామి ఆలయంలో

కాజీపేట: కాజీపేటలోని శ్రీపంచముఖ ఆంజనేయస్వామి దేవాలయంలో అయ్యప్పస్వామి పడిపూజను ఘనంగా నిర్వహించారు. గురుస్వాముల పర్యవేక్షణలో ఇరుముడులు కట్టుకుని శబరిమలకు వెళ్తున్న నేపథ్యంలో ఈ పడిపూజను జరిపించారు. వెంకటస్వామి, అచ్చిబాబు, సాగర్, రమేష్, శ్రీధర్, మూర్తి పాల్గొన్నారు.

విశ్వనాథరావుకు బ్రాహ్మణుల నివాళి

మడికొండ: ప్రముఖ వైద్యుడు విశ్వనాథరావుకు బుధవారం మడికొండలో స్థానిక బ్రాహ్మణుల సంఘం నేతలు ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా బ్రాహ్మణ సంఘం అధ్యక్షుడు మంత్రవాది ప్రసాద్ మాట్లాడుతూ బ్రాహ్మణ సమాజం ఒక గొప్ప బంధువుడిని కోల్పోయిందన్నారు. కార్యక్రమంలో అనుముల నవీన్, పింగిళి రఘునాథరావు, పరశరం విష్ణువర్ధనాచారి, కేసరి, పులిపాటి దామోదర్, స్థానికులు పాల్గొన్నారు.

న్యూస్ బాక్స్

స్వాతంత్ర్య సమరయోధుడి మృతి



మెట్టయ్య(ఫైల్)

కాజీపేట: సోమిడిలో బుధవారం స్వాతంత్ర్య సమర యోధుడు కాయిత మెట్ట య్య (92) అనారోగ్యంతో మృతి చెందారు. ఆయన మరణంతో గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. నిజాం ప్రభుత్వ పాలనకు నిరసనగా కమ్యూనిస్టులతో కలిసి పోరాడినవారిలో మెట్టయ్య ముందున్నారు. ఆ తర్వాత అప్పటి కాంగ్రెస్ నాయకుడు దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ రాజశేఖరరెడ్డికి వీరాభిమానిగా ఉండేవారు. వైఎస్సార్ సీపీలోనూ కీలకపాత్ర పోషించారు. ఇటీవల అస్వస్థతకు గురైన మెట్టయ్య సోమిడిలోని స్వగ్రహంలో మృతి చెందారు. మెట్టయ్యకు ఇద్దరు కుమారులు, ఆరుగురు కుమార్తెలు ఉన్నారు.

ఎస్సీ వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టాలి

హసన్‌పర్తి: పార్లమెంట్‌లో ఎస్సీ వర్గీకరణ బిల్లును ప్రవేశపెట్టాలని ఎమ్మార్పీఎస్ నాయకుడు ఆరెపల్లి పవన్ డిమాండ్ చేశారు. ఈ మేరకు స్థానిక తహసీల్దార్ కార్యాలయం ఎదుట బుధవారం రిలే నిరాహార దీక్షలు ప్రారంభమయ్యాయి. ముఖ్యఅతిథిగా పవన్ పాల్గొని మాట్లాడుతూ అఖిల పక్ష కమిటీని ఢిల్లీకి తీసుకెళ్లి, పార్లమెంట్ సమావేశంలో బిల్లు ఆమోదించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. రాజారపు భిక్షపతి, రేనుకుంట్ల దుర్గాప్రసాద్, వెంకటేష్, భాస్కర్, ఇమ్మడి ఎల్లస్వామి పాల్గొన్నారు.

కేయూ గేట్ వద్ద టీఆర్ఎస్వీ సంబురాలు

కేయూ క్యాంపస్: రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ చైర్మన్‌గా డాక్టర్ ఎర్రోళ్ల శ్రీనివాస్ నియామకంపై కేయూలో టీఆర్ఎస్వీ నాయకులు బుధవారం సంబురాలు నిర్వహించుకున్నారు. ఈమేరకు కేయూ మొదటి గేట్ వద్ద బాణసంచా కాల్చి స్వీట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో టీఆర్ఎస్వీ నాయకులు డాక్టర్ కె.సైదిరెడ్డి, డాక్టర్ కొమురయ్య, టీఆర్ఎస్వీ కేయూ అధ్యక్షుడు బైరపాక ప్రశాంత్, ఇన్‌చార్జి జెట్టి రాజేందర్, బాధ్యులు ఆరూరి రంజిత్, కలకోట్ల సుమన్, వీరస్వామి, పి.విజయ్ పాల్గొన్నారు.

నిందితులను శిక్షించాలి

కేయూ క్యాంపస్: భీమాకోరేగావ్ యుద్ధ స్మారక విజయోత్సవ ర్యాలీ నిర్వహిస్తున్న దళితులపై దాడి చేసినవారిని శిక్షించాలని కేయూ ఆల్ మాల విద్యార్థి సంఘం అధ్యక్షుడు ఎస్.వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. బుధవారం కాకతీయ యూనివర్సిటీలో నిర్వహించిన సంఘం సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. మాశం శ్రీనివాస్, చందు, బండారి సురేష్, విష్ణు, తిరుపతి, సుధాకర్ పాల్గొన్నారు.

శబరిమలైకి తరలిన భక్తులు

కాజీపేట రూరల్: కాజీపేట డీజిల్‌కాలనీ అయ్యప్పసేవా సమితి ఆధ్వర్యంలో కాజీపేట నుంచి బుధవారం 26 మంది అయ్యప్పస్వామి భక్తులు శబరిమలై యాత్రకు తరలివెళ్లారు. కార్యక్రమంలో గిరిమిట్ల రాజేశ్వర్‌రావు, అనుముల శ్రీనివాస్, భాస్కర్‌రెడ్డితోపాటు భక్తులు పాల్గొన్నారు.

'ఉమ్మెత్త'ను జంతువులు ఎందుకు తినవు?



పి. నీలకంఠయ్య
స్కూల్ అసిస్టెంట్

10th Class Special
బయాలజీ (తె.మీ.)


విసర్జన - వ్యర్థాల తొలగింపు వ్యవస్థ

సజీవుల మనుగడకు, వివిధ జీవక్రియల నిర్వహణకు శక్తి అవసరం. జీవులన్నీ జీవక్రియల నిర్వహణలో వివిధ రకాల పదార్థాలను ఉపయోగిస్తాయి. ఫలితంగా అనేక రకాల పదార్థాలు ఉత్పన్నమవుతాయి. వీటిలో హాని చేసే పదార్థాలను విసర్జించి, కొన్నింటిని వేరే రూపంలోకి మార్చుకుని నిల్వచేసుకుంటాయి. విసర్జన.. సజీవుల్లో జరిగే ఒక జీవక్రియ.

మన శరీరంలో ఉత్పన్నమయ్యే కార్బన్ డై ఆక్సైడ్, నత్రజని సంబంధిత వ్యర్థాలైన అమ్మోనియా, యూరియా, యూరికామ్లం, పైత్యరస వర్ణకాలు, అదనపు లవణాలు ఉంటాయి. కాబట్టి వీటిని శరీరం బయటికి విసర్జించాలి.

మానవ విసర్జక వ్యవస్థ

మానవుడిలో ఒక జత మూత్రపిండాలు, మూత్ర నాళాలు, మూత్రాశయం ఉంటాయి. మూత్రపిండం చిక్కుడుగింజ ఆకారంలో, ముదురు ఎరుపు రంగులో ఉంటుంది. ఉదర కుహరంలో పృష్టశరీర కుడ్యానికి మూత్రపిండాలు అతుక్కుని వెన్నెముకకు ఇరువైపులా అమరి ఉంటాయి.



విసర్జన వ్యవస్థ


మూత్రపిండంలో పుటాకారంగా ఉన్న లోపలితలం మధ్యలోని పల్లాన్ని 'హైలస్' అంటారు. దీనిద్వారా వృక్కధమని మూత్రపిండంలోకి, వృక్కసిర మూత్రనాళం వెలుపలికి వస్తాయి. అంతర్నిర్మాణంలో ముదురు గోధుమ వర్ణంలో ఉన్న వెలుపలి భాగాన్ని 'వల్కలం'అని, లేత గోధుమ వర్ణంలో ఉన్న లోపలి భాగాన్ని 'దవ్వ' అని అంటారు. ప్రతీ మూత్రపిండంలో 1మిలియన్ కంటే ఎక్కువ నెఫ్రాన్‌లు ఉంటాయి.

ప్రతి నెఫ్రాన్‌లోనూ మాల్ఫీజియన్ దేహం, వృక్కనాళిక ఉంటాయి. మాల్ఫీజియన్ దేహంలో రక్తకేశనాళికలు గుచ్ఛంలా ఏర్పడి ఉంటాయి. దీన్ని 'గ్లామెరూలస్' అంటారు. గ్లామెరూలస్‌లో అభివాహి ధమనిక వ్యాసం.. అపవాహిధమనిక వ్యాసం కంటే ఎక్కువగా ఉంటాయి. దీంతో గుచ్ఛంలో పీడనం పెరిగి దానిలోని పదార్థాలు వడపోతకు గురవుతాయి. వృక్కనాళికలో సమీపస్థ సంవళితనాళం, హెన్లీశిక్యం, దూరస్థ సంవళిత నాళాలు ఉంటాయి. వృక్కనాళిక సంగ్రహణ నాళం ద్వారా చివరికి ద్రోణిలోకి తెరుచుకుంటుంది.

మూత్రం ఏర్పడే విధానం

మూత్రాశయంలో 700-800 మి.లీ. మూత్రం నిల్వ ఉంటుంది. మానవుడు రోజుకు సుమారు 1.6-1.8 లీటర్ల మూత్రాన్ని విసర్జిస్తాడు.

మూత్రం లేత పసుపురంగు ద్రవం. రక్తంలోని



మూత్రం తయారీ విధానం

హిమోగ్లోబిన్ విచ్ఛిన్నమైనప్పుడు ఏర్పడే యూరోక్రోమ్ అనే పదార్థం ఈ రంగుకు కారణం. అదే విధంగా మూత్రంలో 96శాతం నీరు, 2.5శాతం కర్బన పదార్థాలు (యూరియా, యూరిక్ ఆమ్లం, క్రియాటిన్ మొదలైనవి) ఉంటాయి.

మూత్రపిండాలు పనిచేయకపోవడం

వివిధ కారణాల వల్ల మూత్రపిండాలు పనిచేయడం ఆగిపోతే శరీరంలో నీరు, వ్యర్థ పదార్థాలు నిండిపోతాయి. ఈ దశను 'యురేమియ' అంటారు. ఫలితంగా కాళ్లు, చేతులు ఉబ్బుతాయి. దీనికి పరిష్కారంగా డయాలసిస్ యంత్రంతో రక్తాన్ని వడకడతారు. దీన్నే 'హిమోడయాలసిస్' అని అంటారు. ఈ సమస్య దీర్ఘకాలిక పరిష్కారం కోసం మూత్రపిండ మార్పిడి చేస్తారు. దాతల నుంచి అవయవాలను సేకరించి అమరుస్తారు. మానవుడిలో ఊపిరితిత్తులు, చర్మం, కాలేయం అనుబంధ విసర్జకాంగాలు.

మొక్కలు కూడా విసర్జనను జరుపుకొంటాయి. వీటిలో ప్రత్యేకమైన అవయవాలు లేవు. వ్యర్థాలు ఏర్పడే ప్రక్రియ మొక్కల్లో చాలా నెమ్మదిగా జరుగుతుంది. బాష్పోత్సేకం, బిందుస్రావం వ్యర్థాలను పండ్లల్లో రాఫైడ్‌లుగా నిల్వ చేసి మొక్కలు బయటికి పంపుతాయి. పిండిపదార్థాలు, ప్రొటీన్‌లు, కొవ్వులు అనేవి ప్రాథమిక జీవక్రియోత్పన్నాలు. ఆల్కలాయిడ్‌లు, టానిన్‌లు, రెసిన్‌లు, జిగురులు, లేటెక్స్ మొదలైనవి ద్వితీయ జీవక్రియోత్పన్నాలు. ఇవి ఆర్థిక ప్రాధాన్యం కలవి.

గుర్తుంచుకోవాల్సిన అంశాలు

1. మూత్రపిండ అంతర్నిర్మాణం
2. నెఫ్రాన్ నిర్మాణం
3. మూత్రం ఏర్పడే విధానం
4. హిమోడయాలసిస్
5. వివిధ జీవుల్లో విసర్జక వ్యవస్థ
6. ఆల్కలాయిడ్‌లు
7. మూత్రపిండం అధ్యయనం-ప్రయోగశాల కృత్యం

ముఖ్య ప్రశ్నలు-జవాబులు

1. మొక్కల్లో తయారయ్యే పదార్థాలను ప్రాథమిక జీవక్రియోత్పన్నాలు, ద్వితీయ జీవక్రియోత్పన్నాలుగా వర్గీకరిస్తారు. ఈ రెండింటికీ ఒక్కో ఉదాహరణ రాయండి.

జ. **ప్రాథమిక జీవక్రియోత్పన్నాలు.**
ఉదా: పిండిపదార్థాలు, మాంసకృత్తులు, కొవ్వులు.
ద్వితీయ జీవక్రియోత్పన్నాలు:
ఉదా: ఆల్కలాయిడ్‌లు, రెసిన్‌లు, టానిన్‌లు, జిగుర్లు, లేటెక్స్.

2. జంతువుల నుంచి రక్షించుకోవడానికి మొక్కలు అనుసరించే విధానాలను మీ గ్రామంలో ఉన్న రెండు మొక్కలను ఉదాహరణగా తీసుకుని వివరించండి.

జ. **ఉమ్మెత్త:** ఈ మొక్కలో 'స్కోపాలమైన్' అనే ఆల్కలాయిడ్ విషపూరితంగా ఉండటం వల్ల వీటిని జంతువులు తినవు.
అత్తిపత్తి: తాకిన వెంటనే ఇవి ముడుచుకుంటాయి. తమనుతాము రక్షించుకుంటాయి.

3. మానవ శరీరంలో మూత్రపిండం ఒక ముఖ్యమైన విసర్జకావయవం. మానవుడిలో విసర్జన క్రియను అదనపు విధిగా నిర్వహించే అవయవాలు, అవి విసర్జించే పదార్థాల పేర్లు రాయండి.

జ. ***అనుబంధ విసర్జకావయవాలు***
i) ***ఊపిరితిత్తులు:*** CO_2, నీటి ఆవిరి
ii) ***చర్మం:*** లవణాలు అధికంగా ఉన్న నీటిని చెమట రూపంలో విసర్జిస్తుంది
iii) ***కాలేయం:*** యూరోక్రోమ్, పైత్యరస వ్యర్థాలు
iv) ***పెద్దపేగు:*** కాల్షియం, మెగ్నీషియం, ఐరన్‌ల లవణాలు

4. మూత్రపిండాన్ని విచ్ఛిన్నం చేసి, అందులోని భాగాలను మీరు పరిశీలించారు కదా, అయితే ఈ ప్రయోగం ఎలా నిర్వహించాలో వివరించండి.

జ. మూత్రపిండం బాహ్య, అంతర లక్షణాలను తెలుసుకోవడానికి మూత్రపిండాన్ని విచ్ఛిన్నం చేసి కింది విధంగా పరిశీలించాను.


కావాల్సిన పదార్థాలు: మాంసం కొట్టులో సేకరించిన మేక లేదా గొర్రె మూత్రపిండం లేదా మూత్రపిండ త్రీడీ నమూనా, పదునైన బ్లేడ్, ట్రే, నీరు.


మూత్రపిండం నిలువుకోత

పరిశీలనా విధానం:
i) మేక లేదా గొర్రె మూత్రపిండాన్ని సేకరించి, రక్తమంతా పోయేలా నీటితో శుభ్రంగా కడిగాను.
ii) పూర్తిగా ఆరిన తర్వాత దాన్ని ఒక ట్రేలో ఉంచి జాగ్రత్తగా పరిశీలించి, నోట్‌బుక్‌లో పరిశీలనలు నమోదు చేశాను.
iii) ఒక పదునైన బ్లేడు లేదా స్కాల్‌పెల్ సాయంతో మూత్రపిండాన్ని నిలువుగా కట్ చేసి, అంతర్గత నిర్మాణాన్ని పరిశీలించాను.

ఫలితాలు:
i) మూత్రపిండాలు చిక్కుడుగింజ ఆకారంలో ఉన్నాయి.
ii) ముదురు ఎరుపు రంగులో ఉన్నాయి.
iii) మూత్రపిండంపై గ్రంథుల్లాంటి నిర్మాణాలు అతుక్కుని ఉన్నాయి.
iv) హైలస్ ద్వారా వృక్కధమని లోనికి ప్రవేశిస్తుంది. వృక్కసిర, మూత్రనాళం వెలుపలికి వస్తాయి.


5. విసర్జక వ్యవస్థలో నిర్మాణాత్మక, క్రియాత్మక ప్రమాణమని దేన్ని పేర్కొంటారు. దాని బొమ్మ గీసి భాగాలు గుర్తించండి. అభివాహి ధమనిక వ్యాసం, అపవాహి ధమనిక వ్యాసం కంటే ఎక్కువ ఉండటానికి కారణం ఏమిటి?



నెఫ్రాన్ నిర్మాణం

జ. విసర్జక వ్యవస్థలో నెఫ్రాన్‌ను నిర్మాణాత్మక, క్రియాత్మక ప్రమాణం అంటారు. అభివాహి ధమనిక వ్యాసం, అపవాహి ధమనిక వ్యాసం కంటే ఎక్కువ ఉండటానికి కారణం గ్లామెరూలస్‌లో పీడనం పెరిగి, దానిలోని పదార్థాలు వడపోతకు గురవుతాయి.

6. కింది చిత్రాల్లో ఉన్న జీవుల్లోని విసర్జక వ్యవస్థలను పట్టిక రూపంలో రాయండి


A B C D

జ.

జీవిపేరు / వర్గం	విసర్జక వ్యవస్థ
ప్రోటోజోవా	కణం ఉపరితలం నుంచి వ్యాపనం ద్వారా
అనెలిడా	నెఫ్రీడియా
ఆర్త్రోపొడ	హరిత గ్రంథులు, మాల్ఫీజియన్ నాళికలు
మానవుడు	మూత్రపిండాలు

'పరభాష ద్వారా బోధన అంటే సోపానాలు లేని సౌధం'


డాక్టర్ పి.వి.సుబ్బారావు
సబ్జెక్టు నిపుణులు

తెలుగు మెథడాలజీ

తెలుగు స్కూల్ అసిస్టెంట్స్ (ఎస్ఏ), లాంగ్వేజ్ పండిట్స్ (ఎల్‌పీ)కి మెథడాలజీ (బోధనాశాస్త్రం) కీలకమైంది. పరీక్షల్లో ఎక్కువ మార్కులు సాధించాలంటే ప్రణాళికాబద్ధంగా చదవాలి. తెలుగు కంటెంట్ కంటే మెథడాలజీ కష్టమైన అంశం. ఈ సిలబస్‌లో ఆరు అధ్యాయాలు ఉన్నాయి. వాటిని ఏ విధంగా చదవాలి అనే అంశాన్ని విశ్లేషణాత్మకంగా పరిశీలిద్దాం.

1. భాష–వివిధ భావనలు

ఇది సుదీర్ఘమైన అధ్యాయం. దీనిలో అతి ముఖ్యమైన అంశం ప్రథమ భాషగా తెలుగు బోధనోద్దేశాలు, లక్ష్యాలు, స్పష్టీకరణలతోపాటు కనీస అభ్యసన స్థాయికి సంబంధించిన అంశాలు చదవాలి. ద్వితీయ భాషగా తెలుగును ఎలా బోధించాలో శ్రద్ధగా చదవాలి. ఈ అధ్యాయం నుంచి ఎక్కువ ప్రశ్నలు వచ్చే అవకాశం ఉంటుంది.

ఉదా: స్వతస్సిద్ధ వాదాన్ని ప్రతిపాదించిన భాషావేత్త ఎవరు?
1) యాస్కాచార్యుడు
2) మాక్స్ ముల్లర్
3) నోమ్ చామ్‌స్కీ 4) బి.ఎఫ్. స్కిన్నర్

సమాధానం: (3) నోమ్ చామ్‌స్కీ

ఉదా: తెలుగును ద్వితీయ భాషగా బోధిస్తున్నప్పుడు మొదట సాధించాల్సిన విలువలు ఏవి?
1) అగణిత విలువలు
2) హృదయ గత విలువలు
3) పరిమిత విలువలు
4) పరోక్ష విలువలు

సమాధానం: (3) పరిమిత విలువులు

2. భాషా నైపుణ్యాలు

ఈ అధ్యాయంలో వ్యక్తిత్వ వికాస సోపానాలైన శ్రవణం, భాషణం, పఠనం, లేఖనం అనే నాలుగు నైపుణ్యాలను శ్రద్ధగా చదవాలి. వీటి అంతర్గత సంబంధాలను ప్రత్యేకంగా పరిశీలించాలి. దీనిలో 'భాషణం'లో భాగంగా వాగుత్పత్తి, వాగింద్రియ నిర్మాణం, వర్ణోచ్చారణ స్థానాలు (స్థాన–కరణ, ప్రయత్నాలు), వాటి నివారణోపాయాలను చదవాలి.

3. ప్రణాళిక రచన–పాఠ్యగ్రంథాలు

ఈ అధ్యాయాన్ని రెండు భాగాలుగా వర్గీకరించి చదవాలి. మొదటి భాగంలో 'విద్యా ప్రణాళిక, మౌలిక విద్యా ప్రణాళిక, పాఠ్య విషయ ప్రణాళిక, వార్షిక ప్రణాళిక, యూనిట్ ప్రణాళికతో పాటు పాఠ్యభాగ పథకాన్ని చదవాలి. రెండో భాగంలో పాఠ్య పుస్తకాలైన ప్రధాన వాచకం, నిర్మాణ సూత్రాలు, పాఠ్య పుస్తకాల జాతీయీకరణ, ఉపవాచకం, కృషి పుస్తకం, (Workbook), ఆధ్యాత్మిక దర్శిని

టీఎస్‌పీఎస్సీ
టీఆర్‌టీ
ఎస్‌జీటీ - తెలుగు
ప్రత్యేకం

లాంటి అంశాలను శ్రద్ధతో అధ్యయనం చేయాలి. ఈ అధ్యాయం నుంచి పాఠ్యాంశాల అన్వయ ప్రశ్నలు అడిగే అవకాశం తక్కువగా ఉంటుంది.

4. విద్యా సాంకేతిక శాస్త్రం–సహ పాఠ్య కార్యక్రమాలు

ఈ అధ్యాయాన్ని రెండు భాగాలుగా విభజించి చదవాలి. మొదటి భాగంలో బోధనోపకరణాల్లో రకాలైన శ్రవ్య, దృశ్యం, దృశ్య–శ్రవ్య బోధనోపకరణాలను పరిశీలనా దృష్టితో చదవాలి. కొన్నిసార్లు ఈ విభాగం నుంచి అత్యంత కఠినమైన ప్రశ్నలు అడుగుతుంటారు.

రెండో భాగమైన సహ పాఠ్య కార్యక్రమాల్లో భాగంగా భాషా క్రీడలు, వక్తృత్వం, ఉక్త రచన, వ్యాస రచన, పత్రిక నిర్వహణ, భాషా విహార యాత్రలు, సారస్వత సంఘాలు, గ్రంథాలు, పఠనాలయాలు, పరామర్శ గ్రంథాలు, మూల గ్రంథాలకు సంబంధించిన అంశాల గురించి స్థూలమైన అవగాహనతో చదవాలి.

5. సాహిత్య ప్రక్రియలు–బోధనా పద్ధతులు

ఇది మెథడాలజీ సిలబస్‌లో కీలకమైన అధ్యాయం. విస్తృతమైంది. ఎక్కువగా అన్వయ ప్రశ్నలకు అవకాశం ఉన్న అధ్యాయమిది. ఇందులో పద్య బోధన, గద్యబోధన, వ్యాకరణ బోధన, ఉపవాచక బోధన, కథా బోధన, నాటక బోధనలకు సంబంధించి క్షుణ్నంగా అధ్యయనం చేయాలి.

ఆధునిక ధోరణులైన క్రీడా, కిండర్ గార్టెన్, మాంటిస్సోరి, ప్రాజెక్టు, డాల్టన్, కృత్యాధార, నాటకీకరణ పద్ధతులను సూక్ష్మదృష్టితో చదవాలి. ఇందులో భాగంగా కార్యక్రమయుత బోధన, బృంద బోధన, సూక్ష్మ బోధనల గురించి అధ్యయనం చేయాలి. వీటిపై అన్వయాత్మక ప్రశ్నలు అడిగే అవకాశం ఉంది. ఈ అధ్యాయం నుంచి ఎక్కువ ప్రశ్నలు రావడానికి వీలుంది.

6. మూల్యాంకనం

ఒక పనిని పూర్తి చేసిన తర్వాత అది ఎంతమేరకు ఫలప్రదమైందో తెలుసుకునేందుకు దోహదపడే అంశం మూల్యాంకనం (Evaluation). ఇందులో నికష, పరీక్ష, పరిగణన, మదింపు, మూల్యాంకనం అనే భావనలు, వాటి తారతమ్యాల గురించి సూక్ష్మ దృష్టితో చదవాలి.

నిరంతర సమగ్ర మూల్యాంకనం (సీసీఈ)లో భాగంగా నిర్మాణాత్మక, సంగ్రహణాత్మక మూల్యాంకనాలను అధ్యయనం చేయాలి. వ్యాసరూప, లఘూత్తర, అతి లఘూత్తర, లక్ష్యాత్మక ప్రశ్నలపై దృష్టి సారించాలి.

పాటించాల్సిన సూచనలు

- ఆరు అధ్యాయాల సిలబస్‌లో 1, 5 అధ్యాయాలు కీలకమైనవి. వీటి నుంచి ఎక్కువ ప్రశ్నలు వచ్చే అవకాశం ఉంది.
- గత డీఎస్సీ, టెట్ ప్రశ్నాపత్రాల్లోని మెథడాలజీ ప్రశ్నలను చదవాలి.
- మెథడాలజీ నుంచి డీఎస్సీకి 32 ప్రశ్నలు వస్తాయి. వాటికి 16 మార్కులు. టెట్‌కు 6 ప్రశ్నలుంటాయి. వాటికి 6 మార్కులు. సిలబస్ దృష్టిలో పెట్టుకుని ప్రత్యేకించి నోట్స్ తయారు చేసుకోవాలి.
- తెలుగు అకాడమీ డీఎడ్, బీఎడ్ మెథడాలజీ గ్రంథాలు చదవాలి.
- కంటెంట్‌తో అనుసంధానం చేసుకుంటూ మెథడాలజీని చదవాలి.
- పాఠ్య పుస్తక నిర్మాణ సూత్రాలను చదివేటప్పుడు పాఠ్య పుస్తక ఇతివృత్తాలతో అనుసంధానం చేసుకోవాలి.
- ప్రస్తుతం అమల్లో ఉన్న విద్యా ప్రమాణాలు, సామర్థ్యాలపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి.
- మూల్యాంకనంలో వస్తున్న నిత్యనూతన మార్పులను అవగాహన చేసుకుని చదవాలి.

గతంలో అడిగిన ప్రశ్నలు

1. వక్తృత్వ శిక్షణ ద్వారా విద్యార్థుల్లో పెంపొందే నైపుణ్యం ఏది? (టెట్–2014)
1) శ్రవణం 2) భాషణం
3) పఠనం 4) లేఖనం

2. భాషా ఉద్దేశాలు ఆరంభాలైతే, అంత్య ఫలితాలు ఏవి? (టెట్–2012)
1) ప్రయోజనాలు 2) పఠన పాటవాలు
3) అభ్యసనం 4) అనువర్తనాలు

3. వాచిక చర్యకు ముఖ్య ఆధారం? (టెట్–2012)
1) అభిప్రాయావళి 2) వైఖరీ నిక్ష
3) పరిపృచ్ఛ 4) ప్రశ్నావళి

4. సాధారణంగా ఉక్త లేఖనాంశాన్ని మూడు సార్లు చెప్పాలి. అలా మొదటిసారి చెప్పినప్పుడు విద్యార్థి చేయవలసింది ఏది? (టెట్–2011)
1) తప్పులు సరిచూసుకోవాలి
2) ఏకాగ్రతతో వినాలి
3) వినాలి – రాయాలి 4) రాయాలి

5. పఠన లేఖనాంశాల్లో పఠనాన్ని 'స్తబ్దాంశం' అంటారు. మరి లేఖనాన్ని ఏమంటారు? (టెట్–2011)
1) ప్రేరణాంశం 2) శబ్దాంశం
3) కారకాంశం 4) లక్షణాంశం

6. తరగతి గదిలో విద్యార్థుల శ్రవణ నైపుణ్యాన్ని పెంపొందించుకోవడానికి ఉపాధ్యాయుడు దృషిసారించాల్సిన ఒక అంశం ఏది? (టెట్–2012)
1) క్షుణ్నంగా పఠనం చేయాలి
2) కఠిన పదాలను పరిచయం చేయడం
3) పాఠాలను బాహ్యంగా చదివించడం
4) పాఠాలను మౌనంగా చదివించడం

7. 'ధ్వని, భావం మధ్య అనురూపమైన సంబంధం ఉంటుందని, ప్రకృతి అంతా లయాత్మకమని, ప్రతి పదార్థం ప్రకంపనలను కలిగి ఉంటుందని, ఆ ప్రకంపనలకు అనుగుణంగానే వక్త నోట శబ్దాలు వెలువడుతాయి' అని చెప్పే వాదం ఏది? (టెట్–2012)
1) బౌ–వౌ వాదం
2) డింగ్‌డాంగ్ వాదం
3) ధాతు వాదం 4) స్వతస్సిద్ధ వాదం

8. శిక్షణ బదలాయింపు సూత్రాన్ని అనుసరించి ప్రధాన వాచక అధ్యయనం దేనికి తోడ్పడుతుంది? (టెట్–2012)
1) భాషా లక్ష్యాల సాధన ద్వారా విద్యార్థుల్లో పఠనాసక్తిని పెంపొందించడం
2) మాతృభాష ద్వారా సాధించిన భాషా నైపుణ్యాలను ఇతర భాషల అధ్యయనానికి వినియోగించడం
3) భాషా నైపుణ్యాల అభివృద్ధి ద్వారా భాషా లక్ష్యాలను సాధించడం
4) భాషాభిరుచిని పెంపొందించడం ద్వారా విరామ కాలాన్ని సద్వినియోగం చేయడం

9. 'భాషకు మూలం కొన్ని ధాతువులే' అని ప్రతిపాదించినవారు?
1) గార్గి 2) ఎలెన్ గార్డినర్
3) యాస్కాచార్యుడు 4) కాత్యాయనుడు

సమాధానాలు

1) 2 2) 1 3) 4 4) 2 5) 3
6) 1 7) 2 8) 2 9) 3

మాదిరి ప్రశ్నలు

1. భాషను 'మేథస్సు ప్రసరించే కాంతి'గా వర్ణించిన భాషావేత్త ఎవరు?
1) బెంజిమెన్ వార్ఫ్
2) ఎడ్వర్డ్ సఫైర్ 3) జాన్ స్టువర్ట్‌మిల్
4) ప్రొఫెసర్ విట్నీ

2. భాషను 'బహుముఖ వ్యవస్థ'గా వర్ణించిన వారెవరు?
1) ఎడ్వర్డ్ సఫైర్ 2) ఫిర్త్
3) విలియం జేమ్స్ 4) హాకెట్

3. 'ఉన్నత సంక్లిష్ట సూత్రజాలావలయం భాష' అని ఏ గ్రంథంలో పేర్కొన్నారు?
1) లింగ్విస్టిక్ చేంజ్
2) మోడరన్ లింగ్విస్టిక్స్
3) లాంగ్వేజ్ ఈజ్ ది మోడరన్ వరల్డ్
4) ది సైన్స్ ఆఫ్ లాంగ్వేజ్

4. 'ఏ గూటి చిలుక ఆ గూటి పలుకులు పలుకుతుంది' అని తెలిపే భాషావాదం ఏది?
1) యోహెహో వాదం
2) డింగ్‌డాంగ్ వాదం
3) స్వతస్సిద్ధ వాదం 4) అనుభవ వాదం

5. ఆధునిక భాషా శాస్త్రవేత్తలు సైతం అంగీకరిస్తున్న భాషోత్పత్తివాదం ఏది?
1) భగవద్దత్త వాదం
2) ధాతు వాదం 3) ప్రకంపనా వాదం
4) టట్‌టట్ వాదం

6. 'డింగ్‌డాంగ్ వాదానికి' మరో పేరు?
1) పూహు వాదం 2) స్వతస్సిద్ధ వాదం
3) ప్రకంపనా వాదం
4) సంపాదనా వాదం

7. కింది వాటిలో సరికానిది ఏది?
1) డింగ్‌డాంగ్ వాదం – మాక్స్ ముల్లర్
2) ధాతు వాదం – యాస్కాచార్యుడు
3) స్వతస్సిద్ధ వాదం – లిబ్నిజ్
4) పూహు వాదం – కొండెకల్

8. 'మాతృభాష తల్లి పాలలాంటింది. పరభాష దాది పాలలాంటిది' అని పేర్కొన్న వారెవరు?
1) మహాత్మాగాంధీ
2) కొమర్రాజు లక్ష్మణరావు
3) రవీంద్రనాథ్ ఠాగూర్
4) గొడవర్తి సూర్యనారాయణ

9. 'పరభాష ద్వారా బోధన అంటే సోపానాలు లేని సౌధంలాంటింది' అని తెలిపిన వారెవరు?
1) రైబర్న్
2) వావిలాల గోపాలకృష్ణయ్య
3) రవీంద్రనాథ్ ఠాగూర్
4) గొడవర్తి సూర్యనారాయణ

10. మాతృభాషకు ఉన్న పేర్లు?
1) ప్రాంతీయ భాష
2) దేశీయ భాష – స్థానిక భాష
3) ప్రథమ భాష – అధికార భాష
4) పైవన్నీ

11. 'శిశువు సౌందర్య దృష్టినీ, ఆనందానుభూతినీ వ్యక్తం చేయడానికి ఉపయోగపడేది మాతృభాష' అని నిర్వచించినవారు?
1) మహాత్మా గాంధీ
2) వావిలాల గోపాలకృష్ణయ్య
3) గొడవర్తి సూర్యనారాయణ
4) రైబర్న్

12. ప్రాంతీయ భాషలను అధికార భాషలుగా స్వీకరించడానికి ఆయా రాష్ట్రాలకు అధికారం కల్పించిన రాజ్యాంగ అధికరణ ఏది?
1) 342 2) 345
3) 343 4) 346

13. అధికార భాషా సంఘం ఏ తేదీన ఏర్పడింది?
1) 1968 మార్చి 19
2) 1966 మార్చి 19
3) 1964 ఏప్రిల్ 10
4) 1966 ఏప్రిల్ 1

14. అధికార భాషా సంఘం తొలి అధ్యక్షుడు ఎవరు?
1) అయ్యదేవర కాళేశ్వరరావు
2) వావిలాల గోపాల కృష్ణయ్య
3) వందేమాతరం రామచంద్రరావు
4) నండూరి రామకృష్ణమాచార్యులు

15. కింది వారిలో అధికార భాషా సంఘం అధ్యక్షుడు కాని వారెవరు?
1) ఆచార్య పి. యశోదారెడ్డి
2) ఆచార్య సి. నారాయణరెడ్డి
3) ఆచార్య నాయని కృష్ణకుమారి
4) గజ్జెల మల్లారెడ్డి

16. తెలంగాణ రాష్ట్ర అధికార భాషా సంఘం అధ్యక్షుడు ఎవరు?
1) డాక్టర్ ఎన్. గోపి
2) బి.ఎస్. రాములు
3) కాలువ మల్లయ్య
4) దేవులపల్లి ప్రభాకరరావు

17. కింది వాటిలో త్రిభాషా సూత్రంలో ద్వితీయ భాషగా హిందీని వ్యతిరేకించిన రాష్ట్రం ఏది?
1) ఆంధ్రప్రదేశ్ 2) కర్ణాటక
3) తమిళనాడు 4) కేరళ

18. తెలంగాణ రాష్ట్రంలో ద్వితీయ అధికార భాష ఏది?
1) హిందీ 2) ఉర్దూ
3) మరాఠీ 4) కన్నడ

19. ప్రథమ భాషగా తెలుగు బోధనలో ప్రధాన ఉద్దేశం?
1) అర్థ గ్రహణం 2) అభివ్యక్తి
3) గుణ వివేచన 4) పైవన్నీ

20. తెలుగును ద్వితీయ భాషగా ఏయే మాతృభాషల వారు అభ్యసిస్తున్నారు?
1) హిందీ, ఉర్దూ
2) తమిళం, కన్నడం
3) గుజరాతీ, ఒరియా, మరాఠీ
4) పైవన్నీ


21. ద్వితీయ భాషగా తెలుగు బోధన ఉద్దేశం?
1) తెలుగు భాష సంస్కృతిని తెలియజేయడం
2) దైనందిన కార్యక్రమాల్లో తెలుగును ఉపయోగించే నైపుణ్యాన్ని పెంపొందించడం
3) తమ భాషల్లోని భావాలను తెలుగులోకి, తెలుగులోని భావాలను తమ భాషల్లోకి పరివర్తన చేసే పరిజ్ఞానం పెంపొందించడం
4) పైవన్నీ

సమాధానాలు

1) 3 2) 2 3) 3 4) 4 5) 2
6) 3 7) 3 8) 2 9) 3 10) 4
11) 1 12) 2 13) 1 14) 2 15) 3
16) 4 17) 3 18) 2 19) 4 20) 4
21) 4

నాన్నా చెప్పవా

మనిషి కన్నా జీర్ణ వ్యవస్థ పొడవుగా ఎందుకుంటుంది?



చిన్న చిన్న పురుగులు, వాన పాముల్లాంటి జీవుల జీర్ణవ్యవస్థకు సంబంధించిన నాళాలు నోటి నుంచి పాయువు దాకా, దాదాపుగా ఆ జీవులంత పొడవుంటాయి. కాని పెద్ద పెద్ద జీవుల్లో మాత్రం వాటి జీర్ణవ్యవస్థ వాటి శరీరపు పొదవుకన్నా ఎన్నో రెట్లు పొడవుగా గాని లేదా ఉపరితల వైశాల్యంలో చాలా విశాలంగా గాని ఉంటుంది. ఉదాహరణకు ఒక మనిషి పొడవు కన్నా 'అన్నవాహిక – కడుపు సంచి – చిన్న పేగులు– పెద్ద పేగుల' తో కూడిన అతని జీర్ణవ్యవస్థ 10–12 రెట్లు ఎక్కువ పొడవుగా వుంటుంది. దాని పొడవు సుమారు 10 మీటర్లకు పైగానే వుంటుంది. ఎందుకు ఇలా ఉంటుందో స్పష్టంగా అర్థం కావాలంటే ముందుగా ఒక చిన్న పురుగు మనిషంత పెద్దగా మారినట్లుగా ఊహించుకోవలసి వుంటుంది.


10 సెం.మీ.ల పొడవుండే వాన పాము 20 రెట్లు పెద్దగా మారిందనుకుందాం (మనిషంత పొడవుగా). ఇలా జరిగినప్పుడు దాని పొడవు, వెడల్పు, మందం అన్నీ మారతాయి. అప్పుడు దాని బరువు మునపటి బరువుకన్నా 80,000 రెట్లు (10X20X20X20) పెరుగుతుంది. బరువుతో సమానంగా దానిలోని జీవకణాల సం ఖ్య, వాటి అవసరాలు కూడా పెరుగుతాయి.

10 సెం.మీ.ల వానపామును 20 రెట్లు పెద్దగా చేసినప్పుడు దాని జీర్ణ నాళం 200 సెం.మీ. (10X20) పొడవవుతుంది. ఆ జీర్ణనాళపు మందం కూడా పెరిగి అది 200 రెట్లు పెద్దగా (10X20) అవుతుంది. అయితే పెరిగే ఈ మందం వల్ల ఎలాంటి ప్రత్యేక ప్రయోజనమూ చేకూరదు. మొత్తానికి వానపాములోని జీవకణాల సంఖ్య 80,000 రెట్లు పెరిగితే, దాని జీర్ణనాళం మాత్రం పొడవులో 20 రెట్లు, ఉపరితల వైశాల్యంలో 4000 రెట్లు పెద్దగా మారుతుంది. అయితే శరీరంలోని జీవకణాల సంఖ్యతో పోల్చినప్పుడు జీర్ణనాళపు ఈ ఉపరితల వైశాల్యం ఏ మాత్రం సరిపోదు. అంత కన్నా 10–15 రెట్లకు పైగా వైశాల్యం కావలసి వుంటుంది. సరిగ్గా ఈ కారణం వల్లనే మనిషి జీర్ణాశయం అతని కన్నా చాలా రెట్లు పెద్దగా వుంటుంది.


అంకెలు కలపండి రంగులు వేయండి









పూరించండి





కుడివైపున కొన్ని బ్రాకెట్స్, వాటి కింద కొన్ని బొమ్మలున్నాయి. ప్రతి బొమ్మ ఇంగ్లిష్ పదం మొదటి అక్షరంతో పజిల్‌ను పూర్తిచేయండి. పూర్తయ్యాక వచ్చే పదం మనకు ఎడమవైపున కనిపించే బొమ్మ ఇంగ్లిష్ పదం అవుతుంది. ట్రై చేయండి చూద్దాం!

ఎడమవైపున ఉన్న బొమ్మను చూస్తూ కుడివైపున బొమ్మ గీయండి



F	S	K	A	T	I	N	G	H	O	C	K	E	Y	V
V	U	S	B	J	T	M	P	W	O	L	P	T	D	W
P	T	N	P	B	O	O	T	S	F	Y	S	A	L	T
S	N	O	W	M	A	N	Y	C	C	S	T	O	R	M
E	F	W	T	Z	L	S	E	I	R	R	U	L	F	S
S	F	M	L	E	E	L	Y	E	O	Y	Y	D	N	E
E	O	O	M	E	M	I	A	U	M	A	V	O	I	R
K	G	B	S	W	O	P	S	B	L	F	W	G	H	U
A	N	I	H	V	B	P	A	P	W	B	M	N	S	T
L	I	L	O	B	B	E	N	N	L	O	L	I	K	P
F	D	E	V	D	U	R	D	O	Q	U	N	H	I	L
X	I	N	E	D	B	Y	W	W	X	J	P	S	I	U
Z	L	K	L	N	I	E	L	D	T	L	D	I	N	C
F	S	V	V	L	R	K	T	F	I	R	D	F	G	S
T	S	C	R	A	P	E	R	J	W	W	H	I	T	E

BOOTS
DRIFT
FISHING
FLAKES
FLURRIES
FUN
HOCKEY
ICY
PLAY
PLOW
SALT
SAND
SCRAPER
SCULPTURE
SHOVEL
SKATING
SKIING
SLIDING
SLIPPERY
SNOWBALL
SNOWBLOWER
SNOWMAN
SNOWMOBILE
STORM
WHITE


పైన కొన్ని పదాలు ఉన్నాయి. పక్కన ఉన్న పజిల్‌లో ఆ పదాలు ఎక్కడున్నాయో కనిపెట్టండి చూద్దాం!






ఈ రెండు బొమ్మల మధ్య 8 తేడాలు ఉన్నాయి. గుర్తించండి.

దారి కనుక్కోండి





ఈ బాతుపిల్ల అసలు నీడ ఏదో కనిపెట్టండి చూద్దాం!

ఏటీఎం నుంచి పైసల వర్షం

- శివనగర్ ఏటీఎంలో రూ.వెయ్యి డ్రా చేస్తే రూ.5 వేలు రాక
- పోటెత్తిన ఖాతాదారులు
- యంత్రాన్ని పరిశీలించిన బ్యాంకు అధికారులు
- సీసీ కెమెరా పుటేజీలు, ఖాతాల తనిఖీల్లో నిమగ్నం



ఖిలా వరంగల్: వరంగల్ ఫోర్ట్‌రోడ్డు శివనగర్‌లోని ఎస్‌బీఐ ఏటీఎం నుంచి డబ్బుల వర్షం కురిసింది. బుధవారం రాత్రి 7 గంటల సమయంలో ఖాతాదారులు తమ అకౌంట్ల నుంచి డబ్బులు డ్రా చేసేందుకు ఎస్‌బీఐ ఏటీఎంకు వెళ్లారు. ఓ ఖాతాదారుడు రూ.వెయ్యి డ్రా చేస్తే ఐదు వేలు, రూ.5 వేలు డ్రా చేస్తే రూ.25 వేలు బయటకు వచ్చాయి. ఈ విషయం వెంటనే దావానంలా వ్యాపించడంతో పెద్ద సంఖ్యలో ఖాతాదారులు ఎగపడ్డారు. అకౌంట్లలో బ్యాలెన్స్ లేకున్నా డబ్బులు రావడంతో ఖాతాదారుల్లో ఆనందానికి అవధులు లేకుండా పోయాయి. ఇలా పది మందిపైగా డబ్బులు డ్రా చేయగా.. విషయం తెలుసుకున్న బ్యాంకు అధికారులు వెంటనే ఎంటీఎం వద్దకు చేరుకుని పరిశీలించారు. ఏటీఎం నుంచి నాలుగు రేట్లకుపైగా అధికంగా డబ్బులు రావడంతో అధికారులు సైతం ఆశ్చర్యానికి లోనయ్యారు. వెంటనే ఏటీఎం మిషన్‌ను సీజ్ చేసి.. డబ్బులు డ్రా చేసిన ఖాతాదారుల కోసం సీసీ కెమెరాల పుటేజీలను పరిశీలించారు. అకౌంట్ నంబర్ల సాయంతో ఖాతాదారుల వివరాలను సేకరించే పనిలో నిమగ్నమయ్యారు. సాఫ్ట్‌వేర్‌లో తలెత్తిన సమస్యతోనే ఇలా ఎక్కువ మొత్తంలో డబ్బులు వచ్చాయని బ్యాంకు అధికారులు పేర్కొన్నారు. ఖాతాదారులు స్వచ్ఛందంగా బ్యాంకుకు వచ్చి డ్రా చేసిన డబ్బులు తిరిగి జమ చేయాలని సూచించారు. చెల్లించని వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని వారు హెచ్చరించారు.



ఆకలి ప్రయాణం

కాజీపేట రూరల్: ప్రతినిత్యం ఆకలితో పోరాడే యోధులు వారు.. సొంత ఊరిలో ఉపాధి కరువై బతుకు బండిని లాగేందుకు వందల కిలోమీటర్లు దాటివచ్చారు. పిల్లాపాపలతో సహా తట్టాబుట్టా చేతబట్టి తీవ్రమైన చలిలోనూ బయలుదేరారు. బుధవారం ఉదయం ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం గడ్చిరోలీ జిల్లాలోని వివిధ గ్రామాల నుంచి సుమారు 300 మంది వలస కూలీలు కాజీపేట రైల్వేస్టేషన్‌కు చేరుకున్నారు. హైదరాబాద్ మహానగరంలోని పరిశ్రమల్లో మిర్చి తొడిమెలు తీసే పనికి, ఇటుకల తయారీ పనికి తీసుకెళ్తున్నట్లు కాంట్రాక్టర్ తెలిపాడు. మధ్యాహ్నం పుష్‌పుల్ రైలులో వలస కూలీలందరూ హైదరాబాద్‌కు పయనమయ్యారు.

రూ.2వేల పెన్షన్ ఇవ్వాలి



హన్మకొండలో ర్యాలీ నిర్వహిస్తున్న ఎమ్మార్పీఎస్ నాయకులు

హన్మకొండ అర్బన్: రాష్ట్రంలోని డప్పు కార్మికులు, చర్మకారులకు ప్రభుత్వం ప్రతినెలా రూ.2 వేల పెన్షన్ అందించాలని ఎమ్మార్పీఎస్ టీఎస్ నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు బుధవారం ఏకశిల పార్కు నుంచి కలెక్టరేట్‌కు ర్యాలీగా వచ్చి కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. ర్యాలీలో సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు సిలువేరు సాంబయ్య, అర్బన్ అధ్యక్షుడు ఆకులపల్లి బాబు, అర్షం అశోక్, కేతిపాక చిన్ని, ఆరెపల్లి విజయ్ పాల్గొన్నారు.

ఉన్నా.. ఉట్టిగనే..





వరంగల్ రైల్వేస్టేషన్ ప్లాట్‌ఫారాన్ని శుభ్రం చేస్తున్న కార్మికులు, (ఇన్‌సెట్‌లో) పనిచేయని స్క్రబ్బింగ్ మిషన్లు

రైల్వేగేట్: వరంగల్ రైల్వేస్టేషన్‌లోని ప్లాట్‌ఫాంలు, వెయింటింగ్ హాళ్లతో పాటు టికెట్ కౌంటర్ తదితర ప్రాంతాలను శుభ్రంగా ఉంచేందుకు ఏర్పాటు చేసిన వాటర్ స్క్రబ్బింగ్ మిషన్లు పనిచేయడం లేదు. గత నవంబర్ 27 నుంచి నేటి వరకు నిరుపయోగంగానే ఉన్నాయి. దీంతో శానిటేషన్ కార్మికులు పాత పద్ధతిలో శ్రమకు ఓర్చి శుభ్రం చేస్తున్నా ఆశించినమేర ఫలితం ఉండడం లేదు. మిషన్లకు మరమ్మతులు చేయించకపోవడంతో పారిశుద్ధ్య కార్మికులకు భారంగా మారింది. ఇప్పటికైనా స్క్రబ్బింగ్ మిషన్ల బాగు చేయించాలని ప్రయాణికులు, సిబ్బంది కోరుతున్నారు.

అలంకారప్రాయమే..

కాజీపేట అర్బన్: భూక్రయ విక్రయాల్లో ముఖ్య భూమిక పోషిస్తూ సర్కారుకు మూడో ఖజానాగా నిలుస్తున్న రిజిస్ట్రేషన్ కార్యాలయాల్లో డిసెంబర్ మొదటివారంలో ప్రభుత్వం సీసీ కెమెరాలు ఏర్పాటు చేసింది. నెల గడుస్తున్నా సీసీ కెమెరాలు పనిచేయక అలంకార ప్రాయంగా మారా యి. మూడో కన్ను తెరుచుకోవడం లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి.

12 కార్యాలయాల్లో..

ఉమ్మడి వరంగల్‌లో 12 సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయాలు భూ రిజిస్ట్రేషన్‌లతో పాటు వివిధ సేవలనందిస్తున్నాయి. వరంగల్ ఆర్వో, వరంగల్ రూరల్, వరంగల్ ఫోర్ట్, భీమదేవరపల్లి, స్టేషన్‌ఘన్‌పూర్, జనగామ, కొడకండ్ల, ములు గు, పరకాల, వర్ధన్నపేట, నర్సంపేట, మహబూ బాబాద్‌లోని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో సైతం సీసీ కెమెరాలు పనిచేయడం లేదు. వెంటనే అధికారులు చొరవతీసుకుని సీపీ కెమెరాలు పనిచేసే విధంగా చూడాలని ప్రజలు కోరుతున్నారు.



పనిచేయని సీసీ కెమెరా..

షూటింగ్ సందడి..



సంగెం(పరకాల): వరంగల్ రూరల్ జిల్లా సంగెం మండల కేంద్రంలో మొదటి సారిగా సినిమా షూటింగ్ జరుగుతుండడంతో ప్రజలు చూడడానికి తరలివచ్చారు. ఇక్కడి సంఘమేశ్వరాలయంలో రుద్ర ప్రొడక్షన్ బ్యానర్‌పై కాదల్(నా మనస్సులో నీవే) సినిమా చిత్రికరణ బుధవారం జరిగింది. చిత్ర దర్శకుడు అన్వేష్ మాట్లాడుతూ సినిమాలో హీరోలుగా జలెందర్‌రెడ్డి, విక్రమ్, రాజు, మహేష్, హీరోహిన్లు మనీషా, అంకిత, సహ నటినటులు నర్సమ్మ, సుమన్, భరత్ కన్నా, జగదీశ్ కన్నా, సుబాష్ ఉన్నారని పేర్కొన్నారు. నిర్మాత జలెందర్‌రెడ్డిగా తెరకెక్కిస్తున్న ఈ సినిమాను త్వరలో పూర్తి చేస్తామని తెలిపారు.

రాష్ట్ర మైనారిటీ కమిషన్ వైస్ చైర్మన్‌గా రాజారపు ప్రతాప్

- సభ్యుడిగా బొమ్మల్ల కట్టయ్య



న్యూశాయంపేట: రాష్ట్ర మైనారిటీ కమిషన్ వైస్‌చైర్మన్‌గా స్టేషన్‌ఘన్‌పూర్ మండలం పెద్దపెండ్యాలకు చెందిన రాజారపు ప్రతాప్‌ను నియమిస్తూ ప్రభుత్వం మంగళవారం ఉత్తర్వులు జారీ చేసింది. అలాగే మైనారిటీ కమిషన్‌లో సభ్యుడిగా బొమ్మల్ల కట్టయ్యను నియమించింది. వీరి పదవి కాలం మూడు సంవత్సరాలు ఉంటుందని జీఓలో పేర్కొంది. గతంలో ఆయన ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఎస్సీ, ఎస్టీ కమిషన్ సభ్యుడిగా పనిచేశారు. 2012లో జరిగిన స్టేషన్‌ఘన్‌పూర్ ఉపఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తరపున పోటీ చేసి ఓడిపోయారు. అనంతరం టీఆర్‌ఎస్‌లో చేరారు.

చెత్తను శాస్త్రీయంగా ఖననం చేయాలి



సమావేశంలో పాల్గొన్న మేయర్ నరేందర్, కలెక్టర్ అమ్రపాలి

వరంగల్ అర్బన్: మడికొండ డంపింగ్ యార్డులో గుట్టలుగా పేరుకుపోయిన చెత్తను శాస్త్రీయ పద్ధతిలో ఖననం చేయాలని గ్రేటర్ అధికారులు నిర్ణయించారు. కలెక్టరేట్‌లో మేయర్ నన్నపునేని నరేందర్, కలెక్టర్ అమ్రపాలి, అడ్మినిస్ట్రేటివ్ స్టాఫ్ కాలేజీ ఆఫ్ ఇండియా (ఆస్కీ) ప్రొఫెసర్ శ్రీనివాసాచారి, ఎంహెచ్‌ఓ రాజారెడ్డి సమావేశమయ్యారు. మడికొండ డంపింగ్ యార్డు నిర్వహణపై సమీప ప్రాంతాల ప్రజలు ఆందోళన చేస్తున్న నేపథ్యంలో సమావేశం జరిగింది. కొత్త టెక్నాలజీ సాయంతో చెత్తను ప్రస్తుతం ఉన్న డంపింగ్ యార్డులో పాతి పెట్టాలని నిర్ణయించారు. కొత్తగా ఉత్పత్తి అవుతున్న చెత్తను సాలిడ్ వేస్ట్ మేనేజ్‌మెంట్ ట్రీట్‌మెంట్ ప్లాంట్ ద్వారా శుద్ధి చేయాలని పేర్కొన్నారు. డంపింగ్ యార్డును మరోచోట ఏర్పాటు చేసేందుకు స్థలాన్ని ఎంపిక చేయాలని కలెక్టర్‌ను మేయర్ కోరారు.

GREATER WARANGAL

సాక్షి గ్రేటర్ వరంగల్ I


గురువారం 4-1-2018 www.sakshi.com

వరంగల్ రైల్వే గేట్ వద్ద ఫెన్సింగ్ లేని ట్రాన్స్‌ఫార్మర్



ప్రమాదకరంగా ట్రాన్స్‌ఫార్మర్లు

నగరంలోని పలు ప్రాంతాల్లో ట్రాన్స్‌ఫార్మర్లు ప్రమాదకరంగా ఉన్నాయి. కాజీపేట, హన్మకొండ, వరంగల్‌లోని అనేక కాలనీల్లో రోడ్ల పక్కన ఉన్న ట్రాన్స్‌ఫార్మర్లకు ఫెన్సింగ్ లేదు. తరచుగా విద్యుత్ ప్రమాదాలు జరిగి మూగజీవాలు మృత్యువాత పడుతున్నాయి. సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని ప్రజలు విమర్శిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ప్రమాదకరంగా ఉన్న ట్రాన్స్‌ఫార్మర్లకు ఫెన్సింగ్ ఏర్పాటు చేయాలని నగర ప్రజలు కోరుతున్నారు.



హన్మకొండ అడ్వకేట్స్ కాలనీలో..

హంటర్‌రోడ్డులో ప్రమాదకరంగా ఉన్న ట్రాన్స్‌ఫార్మర్





హంటర్‌రోడ్డు సంతోషిమాత గుడి సమీపంలో..



వరంగల్ శాంతినగర్‌లో ఫెన్సింగ్ లేకుండా..



వరంగల్ స్వర్ణ ప్యాలెస్ వద్ద రోడ్డు పక్కన..

లేబర్ లైసెన్స్‌లు తీసుకోవాలి

- స్పందించకుంటే చట్ట ప్రకారం చర్యలు
- డిప్యూటీ కమిషనర్ ఆఫ్ లేబర్ రమేష్‌బాబు

హన్మకొండ చౌరస్తా: రాష్ట్ర రవాణా శాఖలో నమోదు చేసుకుని పర్మిట్ పొందిన రవాణా మోటారు వాహన యజమానులు కార్మిక శాఖ నుంచి లేబర్ లైసెన్స్‌లను తప్పనిసరిగా తీసుకోవాలని వరంగల్ ఉమ్మడి జిల్లా ఇన్‌చార్జి డిప్యూటీ కమిషనర్ ఆఫ్ లేబర్ (డీసీఎల్) సిరువోలు రమేష్‌బాబు సూచించారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఇటీవల రవాణా శాఖ, కార్మిక శాఖ అధికారుల సమీక్ష నిర్వహించి జిల్లా వ్యాప్తంగా పర్మిట్లు గల వాహనాలను గుర్తించారు. వారందరు లేబర్ లైసెన్స్‌లు తీసుకోవాల్సిందిగా సూచించారు. ఈ నేపథ్యంలో డీసీఎల్ రమేష్‌బాబు బుధవారం 'సాక్షి'తో మాట్లాడారు. ఆ వివరాలు ఆయన మాటల్లోనే..



మోటారు వాహన చట్టం 1961 ప్రకారం పర్మిట్ వాహనాలు కలిగిన యాజమాన్యం, సదరు వాహన డ్రైవర్, క్లీనర్ల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు లేబర్ లైసెన్సు నిబంధనలను తీసుకొచ్చాయి. ఈ లైసెన్స్ పొందిన యజమానుల వద్ద పనిచేసే డ్రైవర్లకు, క్లీనర్లకు కార్మిక శాఖ ద్వారా సంక్షేమ ఫలాలు అందుతాయి. మోటారు వాహన చట్ట ప్రకారం లేబర్ లైసెన్స్‌ను పొందకపోతే సదరు వాహనాల పర్మిట్ రెన్యూవల్‌ను రవాణా శాఖ అధికారులు తిరస్కరిస్తారు.

20 వేల వాహనాలకు పర్మిట్..

ఇటీవల రవాణా శాఖ, కార్మిక శాఖల సమావేశంలో ఉమ్మడి వరంగల్ జిల్లా వ్యాప్తంగా సుమారు 20 వేల వాహనాలు పర్మిట్ కలిగి ఉన్నట్లు రవాణా శాఖ వెల్లడించింది. ఆయా వాహనాల లిస్టును ఇటీవల మాకు అందజేసింది.

ఆ ప్రకారంగా లేబర్ లైసెన్స్‌లు లేని వాహనాల యాజమాన్యాలకు షోకాజ్ నోటీసులు అందించే ప్రక్రియను మొదలుపెట్టాం. నిర్ణీత సమయంలో కార్మిక శాఖ షోకాజ్ నోటీసులకు స్పందించి లేబర్ లైసెన్స్‌లు తీసుకోవాలి. లేదంటే న్యాయస్థానం ద్వారా ఆయా యాజమాన్యాలపై చట్టరీత్యా చర్యలు తప్పవు.

జరిమానాతోపాటు జైలు శిక్ష..

లేబర్ లైసెన్సులు తీసుకోకుండా, తమ నోటీసులకు స్పందించకుండా వాహనాలను నడిపి రవాణా శాఖ తనిఖీల్లో పట్టుబడితే వారికి న్యాయస్థానం ద్వారా 1000 రూపాయల జరిమానాతోపాటు సుమారు మూడు నెలలపాటు జైలు శిక్ష పడే అవకాశం ఉంటుంది. లేబర్ లైసెన్స్ తీసుకోవడానికి కార్మిక శాఖ కార్యాలయానికి రావాల్సిన అవసరం లేదు. www. labour.tealangana.gov.i n ద్వారా లైసెన్స్‌ను పొందొచ్చు.

డ్రైవర్లు, క్లీనర్లకు సంక్షేమ పథకాలు..

లేబర్ లైసెన్స్ పొందిన వాహన యాజమాన్యాల వద్ద పనిచేసే డ్రైవర్లకు, క్లీనర్లకు కార్మిక శాఖ అందిస్తున్న సంక్షేమ పథకాలు వర్తిస్తాయి. విధి నిర్వహణలో ప్రమాదవశాత్తు మరణిస్తే 5 లక్షల రూపాయల నష్ట పరిహారం, సాధారణ మరణం పొందితే 15 వేల రూపాయలు అందిస్తారు. వారి పిల్లల చదువులకు స్కాలర్‌షిప్‌లు, కార్మికుడి కూతురు లేదా కొడుకు వివాహానికి 10 వేల రూపాయలు, కూతురు ప్రసవిస్తే 5 వేల రూపాయలు అందిస్తారు. గుండెపోటు, క్యాన్సర్, ఎయిడ్స్ లాంటి క్రానికల్ వ్యాధుల చికిత్సకు 20 వేల రూపాయల చొప్పున చెల్లిస్తారు.

రాముకు డాక్టరేట్



కేయూ క్యాంపస్: కెమిస్ట్రీ విభాగం పరిశోధకుడు జి.రాముకు కాకతీయ యూనివర్సిటీ డాక్టరేట్ ప్రకటించింది. సింథసిస్ బయోలాజికల్ ఎవాల్యుయేషన్ అండ్ మాలిక్యులర్ డాకింగ్ స్టడీస్ ఆఫ్ సమ్ న్యూ హెటిరో సైక్లిక్ స్కాఫోల్డ్స్ అనే అంశంపై సమర్పించిన పరిశోధనాత్మక సిద్ధాంత గ్రంథానికి రాముకు డాక్టరేట్‌ను ప్రదానం చేసినట్లు కేయూ పరీక్షల నియంత్రణాధికారి ప్రొఫెసర్ ఎస్. మహేందర్‌రెడ్డి తెలిపారు. అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ కె.మమత పర్యవేక్షణలో రాము పీహెచ్‌డీ పూర్తిచేశారు.

కోటేశ్వర్‌రావుకు..



కేయూ క్యాంపస్: కెమిస్ట్రీ విభాగం పరిశోధకుడు పి.కోటేశ్వర్‌రావుకు కాకతీయ యూనివర్సిటీ డాక్టరేట్‌ను ప్రకటించింది. గ్రీన్ సింథసిస్ ఆఫ్ సమ్ 1,8 నాఫ్థిరిడినీ హెటరో సైక్ల్స్ అండర్ నాన్ ట్రెడిషనల్ కండిషన్స్ అనే అంశంపై సమర్పించిన పరిశోధనాత్మక సిద్ధాంత గ్రంథానికి కోటేశ్వర్‌రావుకు డాక్టరేట్ ప్రదానం చేసినట్లు కేయూ పరీక్షల నియంత్రణాధికారి ప్రొఫెసర్ ఎస్.మహేందర్‌రెడ్డి తెలిపారు. కె. మొగిలయ్య పర్యవేక్షణలో కోటేశ్వర్‌రావు పీహెచ్‌డీ పూర్తిచేశారు.

మనూజాదేవికి సావిత్రి పూలే పురస్కారం

కేయూ క్యాంపస్: సుబేదారి పీజీ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె.మనూజాదేవి సావిత్రిబాయి పూలే జాతీయ పురస్కారానికి ఎంపికయ్యారు. హైదరాబాద్‌లోని శ్రీనివాస రామానుజన్ ఫౌండేషన్ వారు ఏటా వివిధ రంగాల్లో ప్రతిభ కనబరిచిన వారిని ఈ అవార్డుతో సన్మానిస్తారు. ఇందులో భాగంగా ప్రొఫెసర్ మనూజాదేవి ఈ అవార్డుకు ఎంపికైనట్లు ఫౌండేషన్ బాధ్యుడు తుమ్మ అమరేష్ బుధవారం తెలిపారు. ఈమేరకు ఎంపిక పత్రాలను అందజేశారు.

వెలుగు సాహిత్య సంపుటి పుస్తకావిష్కరణ



కేయూలో పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న వీసీ సాయన్న

కేయూ క్యాంపస్: కాకతీయ యూనివర్సిటీ తెలుగు విభాగం పోస్టు డాక్టరల్ పరిశోధకుడు డాక్టర్ చింతనూరి కృష్ణమూర్తి రచించిన వెలుగు సాహిత్య వ్యాస సంపుటిని బుధవారం క్యాంపస్‌లో వీసీ ఆర్.సాయన్న ఆవిష్కరించారు. జాతీయ, అంతర్జాతీయ సదస్సులో సమర్పించిన పలు వ్యాసాలను వెలుగు పుస్తక రూపంలో రచయిత తీసుకొచ్చారు. ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ బన్న అయిలయ్య, తెలుగు విభాగం అధిపతి వేలూరి శ్రీదేవి, అధ్యాపకులు పంతంగి వెంకటేశ్వర్లు, డి.గంగు కిషన్‌ప్రసాద్, మంథిని శంకర్, పెద్ది వెంకటయ్య, కర్రె సదాశివ్, రాజ్‌కుమార్, సుమన్, శ్యాంప్రసాద్ పాల్గొన్నారు.

పింగిళి కళాశాలలో వైద్య శిబిరం

న్యూశాయంపేట: పింగిళి ప్రభుత్వ మహిళా కళాశాలలో కళాశాల హెల్త్ క్లబ్, కాల్‌హెల్త్ ఆధ్వర్యంలో బుధవారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ జి.ఇందిర మాట్లాడారు. డాక్టర్లు సుమలత, శ్రీశ్రీ పల్కొకేర్, విద్యారెడ్డి తదితరులు కళాశాల సిబ్బంది, విద్యార్థినులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. కాల్ హెల్త్‌క్లబ్ ప్రతినిధులు శ్రీలత, వైస్ ప్రిన్సిపాల్ డి.వేణుగోపాలం, సభ్యులు సమత, అరుణ, రాణా, ప్రేమలత, అనిల్, నాగేశ్వర్‌రావు పాల్గొన్నారు

ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలి

ఖిలా వరంగల్: ప్రభుత్వ నిధులతో సర్కారు బడులను అభివృద్ధి చేసుకోవాలని ఎంఈఓ భద్రునాయక్ సూచించారు. బుధవారం వరంగల్ స్టేషన్‌రోడ్డులోని కృష్ణాకాలనీ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో రిసోర్స్ పర్సన్లు శ్రీనివాస్‌రావు, ఎల్.వెంకట్రాంరెడ్డి అధ్యక్షతన వివిధ పాఠశాలల స్కూల్ డెవలప్‌మెంట్ కమిటీ సమావేశం జరిగింది. హెచ్‌ఎంలు అస్గర్, గంప అశోక్ కుమార్, శ్రీధర్, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

వ్యక్తిగత పరిశుభ్రతతోనే ఆరోగ్యం

ఎన్‌ఎస్‌ఎస్ శిబిరంలో కార్పొరేటర్ దామోదర్

ఖిలా వరంగల్:

విద్యార్థులు చదువుతోపాటుసేవా కార్యక్రమాల్లో ముందుండాలని కార్పొరేటర్ బైరబోయిన దామోదర్ సూచించారు. విద్యార్థులందరు వ్యక్తిగత పరిశుభ్రతతోపాటు ఇంటి పరిసరాలు, పాఠశాలను శుభ్రంగా ఉంచుకున్నప్పుడే ఆరోగ్యంగా ఉంటారని తెలిపారు. ఖిలా వరంగల్ మధ్యకోటలోని ఆరెల్లి బుచ్చయ్య ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో హన్మకొండలోని ఎస్ఆర్ డిగ్రీ, పీజీ కళాశాల విద్యార్థినులు ఎన్‌ఎస్‌ఎస్ శీతాకాల శిబిరం నిర్వహిస్తున్నారు. రెండో రోజు బుధవారం స్వచ్ఛ భారత్, స్వచ్ఛ సర్వేక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎన్‌ఎస్‌ఎస్ వలంటీర్లు శిల్పాల ప్రాంగణం నుంచి ఖుష్‌మహల్ వరకు పిచ్చిమొక్కలు తెలిగించారు. చీపుర్లు పట్టి రోడ్లను శుభ్రం చేశారు. ఈ సందర్భంగా వలంటీర్లను ఉద్దేశించి కార్పొరేటర్ దామోదర్ మాట్లాడారు. జాతిపిత మహాత్మాగాంధీ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ ముందుకు సాగాలని సూచించారు. చెత్త రహిత నగరంగా తీర్చిదిద్దుకునేందుకు ముందుకు రావాలని ఆయన కోరారు. అనంతరం కొప్పుల రవీందర్ ఎన్‌ఎస్‌ఎస్ ఆశయాల గురించి వివరించారు. అధ్యాపకులు, విద్యార్థినులు పాల్గొన్నారు.



పిచ్చి మొక్కలను తొలగిస్తున్న ఎన్‌ఎస్‌ఎస్ వలంటీర్లు, కార్పొరేటర్ దామోదర్

ముగిసిన ఎన్ఎస్‌స్ శిబిరం

హసన్‌పర్తి: 54వ డివిజన్‌లోని దేవన్నపేట, కోమటిపల్లి పాఠశాలల్లో వారం రోజులపాటు నిర్వహించిన ఎన్‌ఎస్‌ఎస్ శీతాకాల శిబిరం బుధవారం ముగిసింది. పింగిళి జూనియర్ కళాశాల ఆధ్వర్యంలో ఈశిబిరం కొనసాగింది. ముగింపు కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ శాంత ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ సామాజిక కార్యక్రమాల్లో ఎన్‌ఎస్‌ఎస్ వలంటీర్లు భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ప్రోగ్రాం ఆఫీసర్లు జూపల్లి గీత, గంగారపు రమేష్, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ప్రేమానందరెడ్డి పాల్గొన్నారు.

విద్యార్థులను ఉత్తములుగా తీర్చిదిద్దాలి

- ఎస్‌వీఎస్ విద్యా సంస్థల చైర్మన్ డాక్టర్ తిరుమల్‌రావు
- టాస్క్ ఆధ్వర్యంలో అధ్యాపకులకు అవగాహన సదస్సు



సదస్సులో మాట్లాడుతున్న డాక్టర్ తిరుమల్‌రావు

భీమారం: విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దాల్సిన బాధ్యత అధ్యాపకులదేనని ఎస్‌వీఎస్ విద్యా సంస్థల చైర్మన్ డాక్టర్ ఎర్రబెల్లి తిరుమల్‌రావు అన్నారు. భీమారంలోని ఎస్‌వీఎస్ ఇంజనీరింగ్ కళాశాలలో ఇన్ఫోసిస్, టాస్క్ సంయుక్త ఆధ్వర్యంలో 'ఫెసిలిటేషన్' అంశంపై అధ్యాపకులకు మూడు రోజులపాటు నిర్వహిస్తున్న ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్ అవగాహన సదస్సు బుధవారం ప్రారంభమైంది. తిరుమల్‌రావు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ ఎస్‌వీఎస్ కళాశాలలో టాస్క్ ఆధ్వర్యంలో విద్యార్థులకు శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రస్తుతం 400 మంది విద్యార్థులకు శిక్షణ పొందుతున్నారని వివరించారు. టాస్క్ ద్వారా శిక్షణ పొందిన విద్యార్థికి ఉపాధి కల్పించనున్నట్లు తెలిపారు. ఇన్ఫోసిస్, టాస్క్ సంయుక్త ఆధ్వర్యంలో అధ్యాపకులకు సదస్సులు నిర్వహించడం అభినందనీయమన్నారు. ఇక్కడ నేర్చుకున్న అంశాలు అధ్యాపకులకు ఎంతోగానో ఉపయోగపడుతాయన్నారు. టాస్క్ అసిస్టెంట్ మేనేజర్ రామకృష్ణ మాట్లాడుతూ చివరి రోజు అధ్యాపకులు తమ నేర్చుకున్న అంశాలపై ప్రజంటేషన్ చేయాల్సి ఉంటుందన్నారు. జిల్లాలోని వివిధ కళాశాలలకు చెందిన సుమారు వంద మంది అధ్యాపకులు రిజిస్ట్రేషన్ చేసుకున్నారు. ఇన్ఫోసిస్ ట్రైనర్ నివాస్, కళాశాల ప్రిన్సిపాల్ రఘు, వైస్ ప్రిన్సిపాల్ రాథోడ్, అజేంద్రకుమార్, గోపాల్‌రావు పాల్గొన్నారు.

సీఎం కేసీఆర్‌ను కలిసిన వాసుదేవరెడ్డి



సీఎం కేసీఆర్‌కు శుభాకాంక్షలు చెబుతున్న వాసుదేవరెడ్డి

హన్మకొండ: ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్ రావును రాష్ట్ర వికలాంగుల సహకార సంస్థ చైర్మన్ కేతిరెడ్డి వాసుదేవరెడ్డి కలిశారు. బుధవారం హైదరాబాద్‌లోని క్యాంపు కార్యాలయంలో కేతిరెడ్డి వాసుదేవరెడ్డి మర్యాద పూర్వకంగా సీఎం కేసీఆర్‌ను కలిసి పుష్పగుచ్ఛం అందించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

అవకాశాలను అందిపుచ్చుకోవాలి

కాజీపేట: విద్యార్థులు ఉపాధి అవకాశాలను అంది పుచ్చుకోవాలని తాళ్ల పద్మావతి విద్యా సంస్థల చైర్మెన్ తాళ్ల మల్లేశం పిలుపునిచ్చారు. సోమిడి శివారులోని తాళ్ల పద్మావతి ఇంజనీరింగ్ కళాశాల ఆవరణలో బుధవారం టోటల్ స్టేషన్ ఫినిషింగ్ స్కూల్స్ అవగాహన సదస్సును ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మల్లేశం మాట్లాడుతూ వారం రోజులపాటు జరిగే సదస్సులో నూతన అంశాలను నిపుణుల బృందం బోధించనుందని తెలిపారు. డైరెక్టర్లు చైతన్య, వంశీ, ప్రిన్సిపాల్ డాక్టర్ కిరణ్మయి, డీన్ వెంకటనారాయణ పాల్గొన్నారు.

ఫుట్‌ఓవర్ రెయిలింగ్ పరిశీలన

ఐనవోలు: ఐనవోలు శ్రీ మల్లికార్జునస్వామి జాతర బ్రహ్మోత్సవాల సందర్భంగా క్యూ లైన్లలో అదనంగా ఫుట్‌ఓవర్ రెయిలింగ్‌ను బుధవారం ఏర్పాటు చేశారు. అంతకు ముందు తూర్పు ద్వారం వద్ద ఫుట్‌ఓవర్ రెయిలింగ్ ఉంది. భక్తులకు ఇబ్బందులు కలుగకుండా ఉండడానికి ఉత్తర, దక్షిణ ద్వారాల వద్ద ఫుట్ ఓవర్ రెయిలింగ్‌ను ఏర్పాటు చేశారు. రెయిలింగ్‌ను ఆలయ చైర్మన్ గజ్జెల్లి శ్రీరాములు, ఎంపీపీ మార్నేని రవీందర్‌రావు పరిశీలించారు.



కరీమాబాద్ : క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న జేసీ గీత

క్యాలెండర్ల ఆవిష్కరణ

విద్యారణ్యపురి/హన్మకొండ/కరీమాబాద్: పలు సంఘాల ఆధ్వర్యంలో రూపొందించిన క్యాలెండర్లను బుధవారం ఆవిష్కరించారు. తెలంగాణ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (టీయూటీఎఫ్) రూపొందించిన క్యాలెండర్‌ను వరంగల్ అర్బన్ డీఈఓ కె. నారాయణరెడ్డి ఆవిష్కరించారు. అదేవిధంగా పంచాయతీరాజ్ మినిస్టీరియల్ ఎంప్లాయీస్ అసోసియేషన్ టేబుల్ క్యాలెండర్‌ను జెడ్పీ చెర్‌పర్సన్ గద్దల పద్మ జెడ్పీ సమావేశం మందిరంలో ఆవిష్కరించారు. వరంగల్ హంటర్‌రోడ్డులో టీసీటీఎన్‌జీఓ అసోసియేషన్ ఆధ్వర్యంలో రూపొందించిన క్యాలెండర్‌ను జాయింట్ కమిషనర్ గీత ఆవిష్కరించారు.



విద్యారణ్యపురి : క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న డీఈఓ నారాయణరెడ్డి



హన్మకొండ : క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న జెడ్పీ చైర్‌పర్సన్ పద్మ

విద్యాభివృద్ధికి పూలే దంపతుల కృషి

- పశ్చిమ ఎమ్మెల్యే దాస్యం వినయ్‌భాస్కర్
- అంబేద్కర్ భవన్‌లో సావిత్రిపూలే జయంతి వేడుకలు
- 187 మందిని సన్మానించిన పూలే ప్రజా సంక్షేమ సంఘం బాధ్యులు

హన్మకొండ: సావిత్రిబాయిపూలే ఆశయాలను ముందుకు తీసుకుపోదామని ఎమ్మెల్యే దాస్యం వినయ్‌భాస్కర్ పిలుపునిచ్చారు. హన్మకొండలోని అంబేద్కర్ భవన్‌లో సావిత్రి బాయి పూలే ప్రజా సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే జయంతిని జరుపుకున్నారు. ఈ సందర్భంగా వివిధ రంగాలలో విశిష్ట సేవలందిస్తున్న 187 మందిని సన్మానించి, అవార్డులు అందించారు. సమావేశంలో ఎమ్మెల్యే వినయ్‌భాస్కర్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ బడుగు, బలహీనవర్గాల్లో విద్యాభివృద్ధికి పూలే దంపతులు విశేష కృషి చేశారన్నారు. సావిత్రిబాయి పూలే ప్రజా సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు జంపాల కృష్ణమూర్తి మాట్లాడుతూ జ్యోతిరావు, సావిత్రిబాయి పూలే దంపతులు అణగారిన వర్గాల్లో సామాజిక చైతన్యం తీసుకువచ్చారన్నారు. సమావేశంలో ఖమ్మం వ్యవసాయ మార్కెట్ మాజీ చైర్మన్ గూండాల కృష్ణ, సావిత్రిబాయి పూలే ప్రజా సంక్షేమ సంఘం జాతీయ కార్యదర్శి తురికెపల్లి ప్రసాద్, ఆయా సంఘాల నాయకులు మరికంటి వాసుదాస్, తుర్కేపల్లి వరప్రసాద్, తాళ్ల రవికుమార్, బొంధిలి సత్యనారాయణ సింగ్, బచ్చుకూర ఉషారాణి, వెంపటి రమాదేవి, ఎండీ.అసద్, బొందిలి కార్తికేయ భరత్‌సింగ్ పాల్గొన్నారు.


సన్మానిస్తున్న ఎమ్మెల్యే వినయ్‌భాస్కర్

ఎన్పీడీసీఎల్ ప్రధాన కార్యాలయంలో..

హన్మకొండ: నిమ్న వర్గాల అభివృద్ధికి సామాజికవేత్తలు జ్యోతిబాపూలే, సావిత్రిబాయిపూలే కృషి చేశారని ఎన్పీడీసీఎల్ డైరెక్టర్లు బి.వెంకటేశ్వర్‌రావు, బి.నర్సింగరావు అన్నారు. హన్మకొండ నక్కలగుట్టలోని ఎన్పీడీసీఎల్ ప్రధాన కార్యాలయంలో బుధవారం సావిత్రిబాయి పూలే జయంతిని జరుపుకున్నారు. ముందుగా సావిత్రి బాయిపూలే చిత్రపటానికి డైరెక్టర్లు బి.వెంకటేశ్వర్‌రావు, బి.నర్సింగరావు పూల మాల వేసి నివాళులర్పించారు. అనంతరం జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ సమాజంలో విద్యా వ్యాప్తికి పాటుపడ్డారన్నారు. సత్యశోధక్ సమాజ్‌ను ఏర్పాటు చేసి బాల్య వివాహాలు, మూఢ నమ్మకాలు, సతీసహగమనానికి వ్యతిరేకంగా ఉద్యమం నడిపారని గుర్తు చేశారు. సమావేశంలో సీజీఎంలు వి.సంధ్యారాణి, సదర్‌లాల్, తిరుపతిరెడ్డి, మధుసూదన్, అశోక్‌కుమార్, మోహన్‌రావు, జీఎంలు రవీందర్, అన్నపూర్ణ, సుదర్శన్, గిరిధర్, దేవేందర్, వెంకటరమణ, డీఈలు అమర్‌నాథ్, హుస్సేన్, నవీన్‌చందర్, మహిళా ఉద్యోగులు జయశ్రీ, ప్రభావతి, లీల, జమున పాల్గొన్నారు.


సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న ఎన్పీడీసీఎల్ డైరెక్టర్లు

ఆదర్శంగా తీసుకోవాలి

కేయూ క్యాంపస్/న్యూశాయంపేట: మహిళా విద్యా వ్యాప్తి కోసం అవిరళ కృషిచేసిన సావిత్రిబాయి పూలేను ఆదర్శంగా తీసుకోవాలని కేయూ వీసీ ప్రొఫెసర్ ఆర్.సాయన్న కోరారు. కేయూలో సావిత్రిబాయిపూలే జయంతి వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహిం చారు. క్యాంపస్‌లోని బీసీ సెల్ విభాగం ఆధ్వర్యంలో దూర విద్య కేంద్రం ఆవరణలో జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. అదేవిధంగా కేయూ దూరవిద్య కేంద్రంలో పూలే ఆశయసాధన సమితి ఆధ్వర్యంలో, హన్మకొండ నక్కలగుట్టలోని కాళోజీ జంక్షన్‌లో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు బైరి రవికృష్ణ, బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు వడ్లకొండ వేణుగోపాల్ ఆధ్వర్యంలో, బాలసముద్రంలోని సాంఘిక సంక్షేమ బాలికల కళాశాల వసతి గృహంలో ఏఐఎస్‌ఎఫ్ జాతీయ అధ్యక్షుడు సయ్యద్ వలీఉల్లాఖాద్రీ ఆధ్వర్యంలో సావిత్రిపూలే జయంతిని నిర్వహించారు.


నివాళులర్పిస్తున్న వీసీ సాయన్న

డిప్యూటీ సీఎం కడియంను కలిసిన జెడ్పీ చైర్‌పర్సన్ పద్మ


కడియం శ్రీహరికి పుష్పగుచ్ఛం అందజేస్తున్న పద్మ

హన్మకొండ: ఉప ముఖ్యమంత్రి కడియం శ్రీహరిని జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ గద్దల పద్మ, జెడ్పీటీసీ సభ్యులు కలిశారు. హన్మకొండ టీచర్స్‌కాలనీలోని స్వగృహంలో ఉప ముఖ్యమంత్రి కడియం శ్రీహరిని బుధవారం మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించారు. జెడ్పీ చైర్‌పర్సన్ గద్దల పద్మ, జెడ్పీ టీఆర్‌ఎస్ ఫ్లోర్ లీడర్ సకినాల శోభన్, జెడ్పీటీసీలు వీరమ్మ, కల్పన నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

ఉప ఎన్నికకు సహకరించండి

వరంగల్ అర్బన్: 44వ డివిజన్ ఉప ఎన్నిక ప్రశాంతంగా నిర్వహించేందుకు సహకరించాలని గ్రేటర్ ఇన్‌చార్జి కమిషనర్ నాగేశ్వర్ విజ్ఞప్తి చేశారు. వరంగల్ మహా నగర పాలక సంస్థ ప్రధాన కార్యాలయంలో టీఆర్‌ఎస్, బీజేపీ అభ్యర్థులు, నాయకులతో బుధవారం మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ (ఎన్నికల ప్రవర్తన నియమావళి)పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఇన్‌చార్జి కమిషనర్ నాగేశ్వర్ మాట్లాడుతూ ఈనెల 9న జరిగే ఉప ఎన్నికకు సంబంధించి నియామవళిని పాటించాలన్నారు. సదస్సులో టీఆర్‌ఎస్ అభ్యర్థి అనిశెట్టి సరిత, బీజేపీ అభ్యర్థి కొలను సంతోష్‌రెడ్డి, బీజేపీ అర్బన్ జిల్లా అధ్యక్షురాలు రావు పద్మ, ఏఆర్వో పారిజాతం, నాయకులు సంగని జగదీశ్వర్, నిశాంత్ పాల్గొన్నారు.

ఆర్థికాభివృద్ధిలో ప్రపంచీకరణ కీలకం

కేయూ క్యాంపస్: భారతదేశం ఆర్థికాభివృద్ధి సాధించాలంటే అంతర్జాతీయ వ్యాపారంలో భాగస్వామ్యం కావాలని, ఇందుకు ప్రపంచీకరణ కీలకమని శాతవాహన యూనివర్సిటీ మాజీ వీసీ ప్రొఫెసర్ ఇక్బాల్‌అలీ అన్నారు. బుధవారం హన్మకొండలోని యూనివర్సిటీ మహిళా పీజీ కళాశాలలో ఎకనామిక్స్ విభాగంలో జరిగిన సమావేశంలో ఆర్థికాభివృద్ధిలో ప్రపంచీకరణ ప్రభావం అనే అంశంపై మాజీ వీసీ ఇక్బాల్‌అలీ మాట్లాడారు. 1995లో అంతర్జాతీయ వ్యాపార సంస్థ (డబ్ల్యూటీఓ) ఏర్పడినప్పటి నుంచి దాదావు అన్ని దేశాలు దీనిలో సభ్యత్వం తీసుకున్నాయని తెలిపారు. ప్రపంచీకరణ ఫలితంగా ప్రతి దేశం ఎగుమతులు, దిగుమతుల కోసం అంతర్జాతీయ వ్యాపారంలో భాగస్వామ్యం కావాల్సిన అవసరం ఏర్పడిందని అభిప్రాయపడ్డారు. విదేశీ మారక నిల్వలు పెంచుకోవాలంటే ఎగుమతులు పెంచుకోవాల్సిందేనన్నారు. ఎగుమతులతో విదేశీమారక నిల్వలు పెరిగి భవిష్యత్తులో మరింతగా పురోభివృద్ధి చెందే అవకాశముంటుందని చెప్పారు. ప్రొఫెసర్ రేణుక, డాక్టర్ తిరునహరి శేషు, ఎర్రబొజ్జు రమేష్, డాక్టర్ సీహెచ్.వినోద, విద్యార్థినులు పాల్గొన్నారు.


ఇక్బాల్ అలీని సన్మానిస్తున్న విద్యార్థినులు

కలెక్టర్ అమ్రపాలిని కలిసిన విద్యుత్ అధికారులు

వరంగల్: వరంగల్ అర్బన్ జిల్లా కలెక్టర్ అమ్రపాలిని ములుగురోడ్డులోని ఎన్పీడీసీఎల్ కన్‌స్ట్రక్షన్ చీఫ్ ఇంజనీర్ సంపత్‌కుమార్, ఎస్ఈ బి.శ్రీనివాసులు, ఏఈ ఎల్.సంపత్‌రావు బుధవారం కలెక్టరేట్ కార్యాలయంలో కలిశారు. పుష్పగుచ్ఛం అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా 24 గంటల వ్యవసాయ విద్యుత్‌పై చర్చించారు. వరంగల్ జోన్‌లో వ్యవసాయానికి 24 గంటల విద్యుత్ సరఫరా చేసేందుకు సిద్ధంగా ఉన్నట్లు వారు తెలిపారు. 250 మెగావాట్లకు సరిపడా ట్రాన్స్‌ఫార్మర్ల కెపాసిటీలను అదనంగా జిల్లాలో ఏర్పాటు చేసినట్లు వివరించారు. ప్రజల అవసరాలు, పరిశ్రమలకు విద్యుత్ అందించేందుకు 220 కేవీ, 132 కేవీ సబ్‌స్టేషన్ల నిర్మాణం కోసం అమ్మవారిపేటలో 10 ఎకరాల స్థలం ట్రాన్స్‌కోకు కేటాయించినందుకు వారు కృతజ్ఞతలు తెలిపారు.


పుష్పగుచ్ఛం అందజేస్తున్న విద్యుత్ అధికారులు

సమాచారం

నేడు విద్యుత్ కోతలు

హన్మకొండ: విద్యుత్ లైన్లు మరమ్మతు చేస్తున్నందున గురువారం హన్మకొండలోని కుడా కాలనీలో ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్న ఎన్పీడీసీఎల్ డీఈఈ సామ్యానాయక్ ఒక ప్రకటనలో తెలిపారు.

లూయిస్ బ్రెయిలీ జయంతి వేడుకలు

కాజీపేట అర్బన్: లూయిస్ బ్రెయిలీ జయంతి వేడుకలను గురువారం జిల్లా పరిషత్ కార్యాలయంలో నిర్వహించనున్నట్లు వరంగల్ అర్బన్ జిల్లా స్త్రీ, శిశు సంక్షేమాధికారి ఇ.శైలజ ఒక ప్రకటనలో తెలిపారు. జయంతి వేడుకలకు అర్బన్, రూరల్ జిల్లాలోని అంధ వికలాంగులు హాజరుకావాలని ఆమె కోరారు.

6న జాబ్ మేళా

న్యూశాయంపేట: హన్మకొండ కేయూ క్రాస్‌రోడ్డులోని కందగట్ల కాంప్లెక్స్‌లో గల రమేష్ ఐఏఎస్ అకాడమీలో ఈనెల 6న జాబ్ మేళా నిర్వహించనున్నట్లు మెర్లిన్ సాఫ్ట్ టెక్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ ప్రతినిధులు మహ్మద్ అఖిల్ అహ్మద్, అనిల్ ఒక ప్రకటనలో తెలిపారు. హైదరాబాద్, వరంగల్‌లో బీపీఓ, మార్కెటింగ్, బ్యాంకింగ్ సెక్టార్‌లో ఉద్యోగాల కోసం డిగ్రీ, ఎంబీఏ, బీటెక్ తదితర విద్యార్హతలు కలిగిన అభ్యర్థులు ఇంటర్వ్యూలకు హాజరుకావాలని వారు కోరారు. వివరాలకు 7396246143, 8297269951 నంబర్లను సంప్రదించి తమ పేర్లను నమోదు చేసుకోవాలని సూచించారు.

‘నెట్’లో విద్యార్థుల ప్రతిభ

కేయూ క్యాంపస్: యూజీసీ నెట్ పరీక్షల ఫలితాల్లో కేయూ లైబ్రరీ సైన్స్ విభాగానికి చెందిన ముగ్గురు విద్యార్థులు అర్హత సాధించారు. ఈనెల 2న యూజీసీ నెట్ ఫలితాలను ప్రకటించగా ఇ.భరత్, కె.సునీత, ఆర్.సంపత్ నెట్‌కు అర్హత సాధించారు. ఈ సందర్భంగా కేయూ వీసీ సాయన్న వారిని అభినందించారు. ఒకే విభాగం నుంచి జాతీయ స్థాయి పరీక్షల్లో అర్హత సాధించడంపై ఆయన హర్షం వ్యక్తం చేశారు. లైబ్రరీ సైన్స్ రంగంలో విస్తృత అవకాశాలను అందిపుచ్చుకోవాలని సూచించారు. ఇప్పటి వరకు కేయూ నుంచి లైబ్రరీ సైన్సెస్ నుంచి 27 మంది యూజీసీ నెట్ సాధించారని ఆ విభాగం అధిపతి బి.రాధికారాణి తెలిపారు. కార్యక్రమంలో అధ్యాపకులు వేదాంతం కృష్ణమాచార్య, అలుమ్నీ అధ్యక్షుడు పి.కిషోర్, ఉపాధ్యక్షుడు జి.రాజు, కె.వివేక్ పాల్గొన్నారు.

దేశ అభివృద్ధిలో భాగస్వాములు కావాలి

భీమారం: యువత దేశ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని నేషనల్ యూత్ ప్రాజెక్టు ప్రతినిధి డాక్టర్ సుబ్బారావు అన్నారు. 57వ డివిజన్ హనుమాన్‌నగర్‌కాలనీలో ఏకశిల జూనియర్ కళాశాలలో ‘నేషనల్ యూత్ ప్రాజెక్టు, సంకల్ప సంస్థల ఆధ్వర్యంలో యువ సంస్కార్ పేరుతో కార్యక్రమం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా సుబ్బారావు పాల్గొని మాట్లాడుతూ సమాజంలో మానవీయ విలువలు పడిపోతున్నాయని అన్నారు. తల్లిదండ్రులు, గురువులపై గౌరవం ఉండాలని అన్నారు. ప్రాథమిక దశ నుంచే విద్యార్థులు మంచి అలవాట్లను కలిగి ఉండాలని సూచించారు. కార్యక్రమంలో కళాశాల ఇన్‌చార్జి జితేందర్‌రెడ్డి, స్వప్నారెడ్డి, రాజు, నరేందర్, చల్లా ప్రవీణ్, రాజేందర్‌రెడ్డి, రాజిరెడ్డి, శ్రవణ్ పాల్గొన్నారు.

భక్తి, ధ్యానానికి ధనుర్మాసం అనుకూలం

హన్మకొండ కల్చరల్: ధ్యానం చేయడానికి ధనుర్మాసం అనుకూలమైనదని గన్నమరాజు గిరిజామనోహర్‌బాబు అన్నారు. హన్మకొండ విద్యానగర్‌కాలనీలోని విజయగణపతి దేవాలయంలో ధనుర్మాసాన్ని పురస్కరించుకుని టీటీడీ హిందూ ధర్మప్రచార పరిషత్ ఏర్పాటు చేసిన కార్యక్రమంలో గిరిజామనోహర్‌బాబు గోదామహాత్యం, భాగవతంపై ప్రసంగించారు. లక్ష్మణాచారి భజన సంకీర్తనలు ఆలపించారు. కార్యక్రమంలో విజయగణపతి దేవాలయ కమిటీ అధ్యక్షుడు డాక్టర్ ఎన్‌వీఎన్.చారి, టీటీడీ ప్రోగ్రాం ఇన్‌చార్జి రామిరెడ్డి కృష్ణమూర్తి, నర్సయ్య, మాధవరెడ్డి, రఘుపతిరావు, మనోహరి, నిర్మల, పద్మ పాల్గొన్నారు.

గ్రేటర్ ఇన్‌చార్జి కమిషనర్‌గా నాగేశ్వర్

వరంగల్ అర్బన్: వరంగల్ మహా నగర పాలక సంస్థ అడిషనల్ కమిషనర్ నాగేశ్వర్‌ను ఇన్‌చార్జి కమిషనర్‌గా నియమిస్తూ రాష్ట్ర పుర పాలక శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ నవీన్‌మిట్టల్ బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. గత నెల 22 నుంచి జనవరి 7వ వరకు కమిషనర్ శ్రుతిఓజా వ్యక్తిగత సెలవుల్లో ఉన్నారు. దీంతో ఇన్‌చార్జి కమిషనర్‌గా నాగేశ్వర్‌కు బాధ్యతలు అప్పగించారు. ఈనెల 8న గ్రేటర్ కమిషనర్ శ్రుతిఓజా విధుల్లో చేరనున్నారు.

నియామకం

వాసవీ వనితా క్లబ్ అధ్యక్షురాలిగా హైమావతి


హైమావతి

వరంగల్ చౌరస్తా: వరంగల్ వాసవీ వనితా క్లబ్ అధ్యక్షురాలిగా గుండా హైమావతి నియమితులయ్యారు. ఈ మేరకు ఆమె ఒకటిరెండు రోజుల్లో బాధ్యతలు స్వీకరించనున్నారు. వనితా క్లబ్‌లో వివిధ హోదాల్లో సేవలందించిన హైమావతి అధ్యక్షురాలిగా నియమితులయ్యారు.

కుమారుడికి తండ్రి అప్పగింత


వృద్ధుడిని కుమారుడికి అప్పగిస్తున్న శ్రీదేవి

మడికొండ: కుమారుడికి తన తండ్రిని అప్పగించిన సంఘటన కాజీపేటలోని బాలాజీనగర్‌లో బుధవారం జరిగింది. అమ్మ అనాథ వృద్ధాశ్రమ నిర్వాహకురాలు శ్రీదేవి తెలిపిన ప్రకారం.. గతేడాది ఫిబ్రవరిలో తేలూరి గోపయ్య(65) వృద్ధుడు తనకు ఎవరూ లేరని, అనాథను అని చెబితే ఆశ్రమంలో అశ్రయం కల్పించామన్నారు. కొన్ని నెలలు గడిచాక అతడిని వివరాలు అడిగితే తమది మహబుబాబాద్ జిల్లా అని, తనకు ముగ్గురు కుమారులు, భార్య ఉన్నారని తెలియజేశారని పేర్కొన్నారు. అతడు చెప్పిన వివరాల ఆధారంగా వారి కుటుంబ సభ్యులకు సమాచారం ఇవ్వడంతో బుధవారం కాజీపేట పోలీస్ స్టేషన్‌లో ఇన్‌స్పెక్టర్ అజయ్, ఎస్సై సాంబమూర్తి ఎదుట అతడిని తన కుమారుడికి అప్పగించామని నిర్వహకురాలు శ్రీదేవి తెలిపారు. ఆశ్రమ సభ్యులు పెసర రవికిషోర్, కాసు వాణి, జయశ్రీ, పాల్గొన్నారు.

లైసెన్స్‌డ్ తుపాకుల అప్పగింత..!

కాజీపేట అర్బన్: నగరంలోని 44వ డివిజన్ కార్పొరేటర్ ఎన్నికల దృష్ట్యా వ్యక్తిగత భద్రత నిమిత్తం ప్రజాప్రతినిధులు, విశ్రాంత రక్షక భటులు, ఉద్యోగులు తమ వద్ద గల లైసెన్స్‌డ్ తుపాకులను సుబేదారి పోలీస్‌స్టేషన్‌లో అప్పగించినట్లు తెలిసింది. సుబేదారి పరిధిలో నివాసముంటున్న మాజీ ఎంపీ, మాజీ మేయర్లు, ప్రజాప్రతినిధులు సుమారు 20 మంది 20 లైసెన్స్‌డ్ గన్‌లను పోలీసులకు అప్పగించినట్లు విశ్వసనీయ సమాచారం.

ముగ్గురు రౌడీషీటర్ల బైండోవర్..

కాశిబుగ్గ: వరంగల్ మహానగరంలో త్వరలో జరగనున్న కార్పొరేటర్ ఉప ఎన్నిక దృష్ట్యా ముందు జాగ్రత్త చర్యగా బుధవారం ఇంతేజార్‌గంజ్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని బైరిపాటి రాజ్‌కుమార్, కడెం నర్సింహ, వానరధి లక్ష్మీనారాయణ అనే ముగ్గురు రౌడీ షీటర్లను వరంగల్ తహసీల్దార్ ఎదుట బైండోవర్ చేసినట్లు సీఐ రవికుమార్ తెలిపారు. మంగళవారం నలుగురు రౌడీషీటర్లను బైండోవర్ చేసిన విషయం తెలిసిందే.

ఇసుకను అక్రమంగా తరలిస్తే చర్యలు

మైనింగ్ రాయల్టీ ఇన్‌స్పెక్టర్ సురేఖ

ఐనవోలు: ఆకేరు వాగు నుంచి ఇసుకను అక్రమంగా తరలిస్తే చర్యలు తీసుకుంటామని మైనింగ్ శాఖ రాయల్టీ ఇన్‌స్పెక్టర్ సురేఖ హెచ్చరించారు. ఆకేరు వాగు నుంచి ఇసుక అక్రమ రవాణా చేస్తున్న వ్యక్తులపై రెవెన్యూ అధికారులు కేసులు నమోదు చేస్తున్నారు. బుధవారం మైనింగ్ శాఖ రాయల్టీ ఇన్‌స్పెక్టర్ సురేఖ నందనంలోని ఆకేరు వాగు పరిసర ప్రాంతాలను సందర్శించారు. ఆకేరు వాగు నుంచి ఇసుకను తరలిస్తుండడంతో కోతకు గురైన పంట భూములను రైతులు చూపించారు. ప్రైవేట్ భూముల నుంచి కూడా ఇసుకను తీసి రవాణా చేస్తున్న విధానాన్ని ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా ఆర్‌ఐ సురేఖ మాట్లాడుతూ వాగు, ప్రైవేట్ భూముల నుంచి ఇసుకను అక్రమంగా తరలిచండం చట్ట విరుద్ధమన్నారు. ఎలాంటి అనుమతులు లేకుండా ఇలాంటి పనులు చేయవద్దన్నారు. ఇసుక అక్రమ రవాణా చేస్తే కేసులు నమోదు చేసి కఠినంగా శిక్షిస్తామని ఆమె హెచ్చరించారు.


ఆకేరు వాగును పరిశీలిస్తున్న ఆర్‌ఐ సురేఖ

11 ట్రాక్టర్లు, 7 టిప్పర్లు పట్టివేత

బుధవారం తెల్లవారు జామున ఆకేరు వాగు నుంచి నగరానికి ఇసుక అక్రమంగా రవాణా చేస్తున్న 11 ట్రాక్టర్లు, 7 టిప్పర్లు రెవెన్యూ అధికారులు స్వాధీనం చేసుకుని కేసులు నమోదు చేశారు. అదేవిధంగా మట్టి నుంచి ఇసుకను వేరు చేసే యంత్రాలను స్వాధీనం చేసుకుని, సంబంధిత వ్యక్తులపై కేసులు నమోదు చేసినట్లు రెవెన్యూ అధికారులు తెలిపారు.

టీఆర్‌ఎస్ అభ్యర్థిని ఆదరించండి

- మేయర్ నన్నపునేని నరేందర్

హన్మకొండ: నగరంలోని 44వ డివిజన్‌కు జరుగుతున్న ఉప ఎన్నికల్లో టీఆర్‌ఎస్ అభ్యర్థి అనిశెట్టి సరితను గెలిపించాలని వరంగల్ మహానగర పాలక సంస్థ మేయర్ నన్నపునేని నరేందర్ అన్నారు. బుధవారం మేయర్ నరేందర్, ఎమ్మెల్యే వినయ్‌భాస్కర్, రాష్ట్ర వికలాంగుల సహకార సంస్థ చైర్మన్ కేతిరెడ్డి వాసుదేవరెడ్డి, కుడా చైర్మన్ మర్రి యాదవరెడ్డి, అభ్యర్థి అనిశెట్టి సరిత కలిసి డివిజన్ కేంద్రంలో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. టీఆర్‌ఎస్ అభ్యర్థికి ఓటు వేసి గెలిపించాలని వారు కోరారు. ఈ సందర్భంగా మేయర్ నరేందర్ మాట్లాడుతూ నగరాభివృద్ధికి కృషి చేస్తున్న టీఆర్‌ఎస్ ప్రభుత్వానికి ప్రజలు అండగా నిలవాలన్నారు. ప్రచార కార్యక్రమంలో కార్పొరేటర్లు దాస్యం విజయ్‌భాస్కర్, వీరగంటి రవీందర్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.


ప్రచారం చేస్తున్న మేయర్ నరేందర్

గెలిపిస్తే అభివృద్ధి చేస్తాం..

హన్మకొండ: డివిజన్‌ను అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామని, తమ పార్టీ అభ్యర్థిని ఆదరించి గెలిపించాలని బీజేపీ వరంగల్ అర్బన్ జిల్లా అధ్యక్షురాలు రావు పద్మ, రూరల్ జిల్లా అధ్యక్షుడు ఎడ్ల అశోక్‌రెడ్డి అన్నారు. బుధవారం 44వ డివిజన్‌లో అభ్యర్థి కొలను సంతోష్‌రెడ్డితో కలిసి ఇంటింట ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ నిత్యం ప్రజల మధ్య ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేసే వ్యక్తి సంతోష్‌రెడ్డి అని అన్నారు. సంతోష్‌రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని వారు కోరారు. నాయకులు దిలీప్‌నాయక్, కుమార్, చాంద్‌పాషా, పుల్యాల రవీందర్‌రెడ్డి, గుండమీది శ్రీనివాస్, రాంచంద్రారెడ్డి పాల్గొన్నారు.


ప్రచారం నిర్వహిస్తున్న బీజేపీ నాయకులు

విశ్వనాథరావు కుటుంబ సభ్యులకు పరామర్శ

కాజీపేట: అమెరికాలో మృతిచెందిన డాక్టర్ విశ్వనాథరావు కుటుంబసభ్యులను బుధవారం పశ్చిమ ఎమ్మెల్యే దాస్యం వినయ్‌భాస్కర్ పరామర్శించారు. విశ్వనాథరావు కుమారుడు డాక్టర్ పవన్‌కుమార్‌ను కలిసి అన్ని విషయాల్లో అండగా ఉంటామంటూ ఆయన ధైర్యం చెప్పారు. రాజ్యసభ సభ్యుడు కెప్టెన్ లక్ష్మీకాంతరావు, హుస్నాబాద్ ఎమ్మెల్యే సతీష్‌తో కలిసి ఎమ్మెల్యే వినయ్‌భాస్కర్ సోమిడి, కాజీపేటల్లోని శ్మశాన వాటికను పరిశీలించారు. ఆర్టీఏ కమిటీ సభ్యుడు కాటపురం రాజు, రావుల సదానందం, క్యాప్ రాజు, భిక్షపతి పలు శ్మశాన వాటికల్లో ఉన్న సౌకర్యాలను వివరించారు. శుక్రవారం తెల్లవారుజామున కాజీపేటకు మృతదేహం చేరుకోవచ్చని, ఇమిగ్రేషన్ అనుమతుల వద్ద ఆలస్యం అవుతున్నట్లుగా బంధువులు చెబుతున్నారు. ఇదిలాఉండగా ఒక దశలో డాక్టర్‌కు జన్మనిచ్చిన కరీంనగర్ జిల్లా హుజురాబాద్ మండలం సింగపూర్‌లో అంత్యక్రియలు చేయాలనే ఒత్తిళ్లు వచ్చినప్పటికీ ఐదు దశాబ్దాల కాలంగా కాజీపేటతో ఆయనకు ఉన్న అనుబంధం విడదీయలేనిది కావడంతో ఇక్కడే చేయాలని సమీప బంధువులు నిర్ణయించుకున్నట్లు సమాచారం.

బ్రాహ్మణులకు స్ఫూర్తి విశ్వనాథరావు

హన్మకొండ కల్చరల్: డాక్టర్ విశ్వనాథరావు బ్రాహ్మణ సంఘాలకు స్ఫూర్తిదాతగా నిలిచారని బ్రాహ్మణసేవా సమితి రాష్ట్ర గౌరవాధ్యక్షుడు గంగు ఉపేంద్రశర్మ అన్నారు. బుధవారం రంగంపేటలోని శివాలయంలో విశ్వనాథరావు సంతాప సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపేంద్రశర్మ మాట్లాడుతూ శుక్రవారం అమెరికా నుంచి డాక్టర్ విశ్వనాథరావు పార్థీవ దేహం రానుందని తెలిపారు. విశ్వనాథరావు అంత్యక్రియల్లో బ్రాహ్మణులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు. బ్రాహ్మణ సేవా సమితి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ అయినవోలు వెంకటసత్యమోహన్ మాట్లాడుతూ బ్రాహ్మణులకు ఉచిత వైద్యం అందించారని, అనేక సాహితీ సంస్థలను ప్రోత్సహించారని గుర్తుచేశారు. ప్రధాన కార్యదర్శి జీవీఎస్.శ్రీనివాసాచారి, పురుషోత్తం, ప్రభాకర్‌రావు, రాజ్‌కుమార్, పింగళి కార్తీక్, యువజన విభాగం అధ్యక్షుడు సంతోష్‌కుమార్‌శర్మ, శ్రీనివాసాచార్యులు, మోహన్‌శర్మ , పవన్‌కుమార్ పాల్గొన్నారు.


పరామర్శిస్తున్న ఎమ్మెల్యేలు వినయ్‌భాస్కర్, సతీష్‌బాబు

వెండితెర తెలుగు /హిందీ/ఇంగ్లిష్



తెలుగు :

ఎంసీఏ:వెంకట్రామ(వరంగల్–8702444344) 12.00, 3.00, 7.00, 10.00; రాధిక (వరంగల్–0870 6664566) 11.45, 3.00, 7.00, 10.00; అశోక (హన్మకొండ) 11.00, 2.00, 6.00, 9.00; శాంభవి (కాజీపేట 087025761 34),11.00, 2.00, 6.00, 9.00

(హిందీ) టైగర్ జిందాహై: జెమిని (వరంగల్–346218806), 12.00, 3.00, 7.00, 10.00,

ఒక్క క్షణం: అమృత (హన్మకొండ); 11.00, 2.00, 6.00, 9.00; దేవి (వరంగల్ – 0870 2420822), 12.00, 3.00, 7.00, 10.00

హలో: ఏషియన్ విజయ (హన్మకొండ); 11.00, 2.00, 6.00, 9.00; భవాని (కాజీపేట –08702576134) ,11.00, 2.00, 6.00, 9.00; జెమినీ మయూరి (వరంగల్– 93462 18806), 12.00, 3.00, 7.00, 10.00;

జవాన్: రామ్(వరంగల్ 9989415388), 11.45, 2.45, 6.45, 10.00;

2 కంట్రీస్: లక్ష్మణ్ (వరంగల్ – 989415388) 12.00, 3.00, 6.45, 9.45

మెడాక్స్ ఎస్–2: ప్రాజెక్ట్, 2 కంట్రీస్, ఒక్క క్షణం, హలో, టైగర్ జిందాహై, ఎంసీఏ

ఏషియన్ సినిమాస్: జ్యూమాంజి, ప్రాజెక్ట్, 2 కంట్రీస్, ఒక్క క్షణం, హలో, టైగర్ జిందాహై, ఎంసీఏ

ఎంజీఎంలో వైద్య సేవలు



గురువారం అందుబాటులో ఉండే వైద్యులు...

మెడిసిన్: ఎ.భిక్షపతిరావు, కె.రజీనికుమార్, బి.బాలాజీ

సర్జికల్: మోహన్‌దాస్, జి.అనిల్‌కుమార్, జి.శాంతకుమార్

ఆర్థో: వెంకటేశ్వర్లు, డి.ప్రసాద్‌రెడ్డి, వెంకటస్వామి

పిల్లల విభాగం: మధుసూదన్‌రెడ్డి, ఐ.ప్రకాష్

ఈఎన్‌టీ : సత్యనారాయణ, మదుసూదన్‌రెడ్డి, విజయ్‌కుమార్

డెంటల్ : మల్లేశ్వర్, సుజిత్, వనిత

డెర్మటాలజీ : భాగ్యరేఖ, వసంతకుమారి

సైకియాట్రిస్టు : గౌతమ్

ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటలకు వరకు రోగులకు అందుబాటులో ఉండి ఉచితంగా ఓపీ వైద్య సేవలు అందిస్తారు. – ఎంజీఎం

రైల్వే స్టేషన్‌లో ఏసీఎం అర్చన తనిఖీలు


తనిఖీలు చేస్తున్న ఏసీఎం అర్చన

రైల్వేగేట్: నగరంలోని వరంగల్ రైల్వేస్టేషన్‌లో బుధవారం సికింద్రాబాద్ డివిజనల్ అసిస్టెంట్ కమర్షియల్ మేనేజర్(ఏసీఎం) అర్చన తనిఖీలు చేశారు. ఈస్ట్‌కోస్ట్ ఎక్స్‌ప్రెస్‌కు వచ్చిన ఏసీఎం నేరుగా టికెట్ బుకింగ్ కౌంటర్‌కు వెళ్లి రికార్డులు పరిశీలించారు. అలాగే ప్లాట్‌ఫామ్–1లోని సాధారణ వెయిటింగ్ హాల్‌కు వెళ్లారు. అక్కడ టాయిలెట్స్‌ను పరిశీలించారు. ప్రయాణికులకు ఎలాంటి అసౌకర్యాలు, ఇబ్బందులు కలగకుండా తగిన సేవలు అందించాలని సిబ్బందికి సూచించారు. ఏసీఎం వెంట స్టేషన్ మేనేజర్ వెంకటేశ్వర్లు, సీటీఐ శ్రీనివాస్‌రావు, సీసీఐ రాజగోపాల్, పలువురు టీటీఈలున్నారు.